RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 11 | సంచిక : 166 | ఆదిలాబాద్ | మంగళవారం, ఏప్రిల్ 09, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

### సమస్యల పరిష్కారంపై దృష్టి

నిర్మల్, ఏప్రిల్ 8(ఎ.ఎం.ఎస్): గ్రామ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామని జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామ ప్రత్యేక అధికారి సింగిడి రమేష్, ఈవో రాహుల్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం పోన్కల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వేసవి తీవ్రత దృష్ట్యా నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజలు ఉన్నారు.

### ఈ నెల 10 నుంచి కోట మైసమ్మ అమ్మవారి పవిత్ర బ్రహ్మోత్సవాలు

పాలేరు, ఏప్రిల్ 8(ఎ.ఎం.ఎస్): ఈనెల 10వ తేదీ బుధవారం నుండి 12వ తేదీ శుక్రవారం వరకు మూడు రోజులపాటు శ్రీ కోటమైసమ్మ అమ్మవారి ఆలయములో పవిత్ర బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు సోమవారం తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కైలాష్ శర్మ, ఈవో వేణుగోపాల చారి, సిబ్బంది మోహన్, సాయి పాల్గొన్నారు.





## కవితకు దక్కని ఊరట

### మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ

న్యూ డిల్లీ ఏప్రిల్ 8 : ఢిల్లీ మద్యం కేసులో ఎంఎల్సి కవితకు ఊరట దక్కలేదు. కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. కవితకు మధ్యంతర బెయిల్‌ను ఇడి వ్యతిరేకించింది. కవితకు బెయిల్ ఇస్తే దర్యాప్తుపై ప్రభావం చూపుతుందని కోర్టుకు ఇడి తెలిపింది. కవిత బెయిల్ పిటిషన్‌ను రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. తన కుమారుడి పరీక్షల దృష్టా బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు కవితను ప్రశ్నించేందుకు కోర్టు అనుమతి సిబిఐ పొందింది.

సిబిఐకి అనుమతి ఇవ్వడాన్ని ఆమె వ్యతిరేకించారు. ఎంఎల్సి కవిత జ్యుడీషియల్ కస్టడీ మంగళవారంతో ముగియనుంది. కవిత పిటిషన్‌పై మార్చి 10న రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేయనుంది. కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 20న కోర్టు విచారణ చేయనుంది. ఢిల్లీ మద్యం కేసలో మార్చి 26 నుంచి కవిత తిహార్ జైలులో ఉన్నారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు

### ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్ 08 : రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రేపటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, రైతుల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం పిలుపునిచ్చారు.

## ఉగాది శుభాకాంక్షలు



ఉగాది సందర్భంగా
"వుదయం"
పాఠకులకు,
శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలు

## యూట్యూబర్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

### బెయిల్ పునరుద్ధరణ




న్యూఢిల్లీ ఏప్రిల్ 8 : లోక్ సభ ఎన్నికలకు ముందు యూట్యూబ్ లో ఆరోపణలు చేసే ప్రతి వ్యక్తిని కటకటాల వెనక్కి నెడుతూ పోతే ఎంత మందిని జైళ్లో పెట్టాల్సి వస్తుందో ఊహించండి అంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్య చేసింది. తమిళనాడులో సత్తాయ్ అనే యూట్యూబ్ ఛానెల్ హోస్ట్ దురై మురుగన్ బెయిల్ పిటిషన్ పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్య చేసింది. దురైమురుగన్ బెయిల్ పిటిషన్ పై న్యాయమూర్తులు అభయ్ ఎస్. ఓకా, ఉజ్జల్ భుయాన్ లతో కూడిని ధర్మాసనం విచారణ చేపట్టింది.

ధర్మాసనం యూట్యూబర్ కు మంజూరయిన బెయిల్ ను పునరుద్ధరించింది. అదే సందర్భంలో రాష్ట్రం తరపున వాదించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఉద్దేశించి న్యాయమూర్తి ఓకా కీలక సవాలును లేవనెత్తారు. ఎన్నికలకు ముందు, మేము యూట్యూబ్ లో ఆరోపణలు చేసే ప్రతి ఒక్కరినీ కటకటాల వెనక్కి నెట్టడం ప్రారంభిస్తే, ఎంత మందికి జైలు శిక్ష పడుతుందో ఊహించండి అన్నారు. గతంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పై దురైమురుగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు అరెస్టు చేశారు. తర్వాత అతడు బెయిల్ పై బయటికొచ్చారు. కానీ మద్రాస్ హైకోర్టు అతడి బెయిల్ ను రద్దు చేసింది. దాంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నేడు జరిగిన విచారణలో కోర్టు ఆయనకు బెయిల్ ను పునరుద్ధరించింది.

## ప్రజల దృష్టిని మళ్లించి విచ్ఛిన్నకర అజెండాను తీసుకువచ్చే ప్రయత్నంలో బిజెపి

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



న్యూఢిల్లీ ఏప్రిల్ 8 : కాంగ్రెస్ మేనిఫెస్టలో ముస్లిం లీగ్ ముద్రలు ఉన్నాయంటూ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోమవారం తిప్పికొట్టారు. రోజురోజుకూ తన ఎన్నికల విజయావకాశాలు పడిపోతున్న నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ తన మంచి మిత్రుడిని గుర్తు చేసుకోవడం మొదలు పెట్టిందని ఖర్గే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ గత శుక్రవారం విడుదల చేసిన మేనిఫెస్టోపై ముస్లిం లీగ్ ప్రభావం ఉందని ప్రధాని మోడీ ఆరోపించిన నేపథంలో దీనికి ఖర్గే సోమవారం కౌంటర్ ఇచ్చారు. స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలోని కొన్ని ప్రావిన్సులలో ఉన్న కూటమి ప్రభుత్వాలలో జనంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ భాగస్వామిగా ఉన్నారని ఖర్గే గుర్తు చేశారు. కాగా..ప్రజల దృష్టిని మళ్లించి మళ్లీ విచ్ఛిన్నకర అజెండాను తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా బిజెపి ఈ దాడి మొదలుపెట్టిందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. బిజెపి కుతంత్రాన్ని బయటపెటేందుకు దూకుడుగా వెళ్లాలని పార్టీ నిర్ణయించుకున్నట్లు వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ మేనిఫెస్టోపై తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాపై ఎక్స్ వేదికగా ఖర్గే మండిపడ్డారు. దేశంలోని సగటు పౌరుల ఆశయాలు, అవసరాలు, డిమాండ్ల ప్రాతిపదికగా కాంగ్రెస్ మేనిఫెస్టో రూపకల్పన జరిగిందని ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో భారతీయులకు వ్యతిరేకంగా బ్రిటిష్, ముస్లిం లీగ్‌కు మోడీ-షా రాజకీయ, సిద్ధాంతపర పూర్వీకులు మద్దతుపలికారని ఖర్గే విమర్శించారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అధ్యక్షతన 1942లో జరిగిన సమావేశంలో మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునివ్వగా దీన్ని కూడా మోడీ-షా రాజకీయం, సిద్ధాంతపర పూర్వీకులువ్యతిరేకించారని ఆయన గుర్తు చేశారు. ముస్లిం టీగ్ మద్దతుతో 1940వ దశకలో బెంగాల్, సింధ్, ఎన్‌డబ్లుఎఫ్‌పిలో వ్యామ ప్రసాద ముఖర్జీ ఎలా ప్రభుత్వాలను ఏర్పాటు చేశారో అందిరికీ తెలుసునని ఖర్గే వ్యాఖ్యానించారు. క్విట్ ఇండియా ఉద్యమాన్ని ఎలా అలా ఎదుర్కోవాలో, కాంగ్రెస్‌ను ఎలా అణచివేయాలో వివరిస్తూ అప్పటి బ్రిటిష్ గవర్నర్‌కు శ్యామ ప్రసాద్ ముఖర్జీ లేఖ రాయలేదా అని ప్రధాని మోడీని ఖర్గే ప్రశ్నించారు. ఈ కారణంగానే బ్రిటిష్ పాలకులను భారతీయులు నమ్మవలసి వచ్చిందా లేదా అంటూ ఆయన ప్రశ్నించారు. మోడీ-షా, బిఝెపి నామినేటెడ్ అధ్యక్షుడు ఇప్పుడు కాంగ్రెస్ మేనిఫెస్టోపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మోడీ ఉపన్యాసాలలో ఆర్ఎస్ఎస్ ఆక్రోశం కనిపిస్తోందని, బిజెపి ఎన్నికల విజయావకాశాలు రోజురోజుకూ పడిపోతున్నాయని, ఈ కారణంగానే ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తన మంచి బిత్రుడు ముస్లిం లీగ్‌ను గుర్తు చేసుకుంటోందని ఖర్గే ఆరోపించారు.

## ఒకే దేశం, ఒకే ఎన్నిక తప్పనిసరి

### : రాజ్‌నాథ్ సింగ్



కోలాయత్ ( రాజస్థాన్ ): దేశ వనరులు, సమయం ఆదా కావాలంటే " ఒకేదేశంఒకే ఎన్నిక " విధానం తప్పనిసరి అని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. దేశ ప్రజలంతా దీనికి మద్దతు చెబుతారని తాను నమ్ముతున్నానని చెప్పారు. ఈ ఆలోచనను కాంగ్రెస్ పార్టీ మాత్రమే వ్యతిరేకిస్తోందని, ప్రతి విషయాన్ని వ్యతిరేకించడమే ఆ పార్టీకి అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. రాజస్థాన్ లోని బికనెర్ జిల్లా కోలాయత్‌లో జరిగిన విజయ్ సంకల్ప్ సభలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. రాజస్థాన్ లోని గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై విమర్శలు గుప్పిస్తూ వారి హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉండేవి కావని, బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాకే శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడిందని కితాబు ఇచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాతనే భారతదేశ ప్రతిష్ట ప్రపంచ దేశాల్లో పెరిగిందని, గతంలో అంతర్జాతీయ వేదికలపై దేశ వాణిని పట్టించుకునే వారే కాదని వ్యాఖ్యానించారు.

ప్రపంచం లోనే 11 వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం ఇప్పుడు ఎదిగిందని, ప్రస్తుతం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక సంస్థగా ఎదుగుతుందని సర్వేలు, సమీక్షలు చెబుతున్నాయని వివరించారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ ఉండరాదు

### ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ ఏప్రిల్ 8 : కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదేశాలు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాలు తమ వద్దకు ఇటీవలి కాలంలో తరచు వస్తున్న ఉదంతాలపై సుప్రీంకోర్టు సోమవారం ఆందోళన వ్యక్తం చేసింది. ఒకరిపై ఒకరు ఘర్షణ పడడం కన్నా పరస్పర సహాకారంతో సమస్యను పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు పిలుపునిచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ ఉండరాదని కరవు సహాయ నిధుల విడుదల కోరుతూ కర్నాటక ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణ సంర్భంగా సుప్రీంకోర్టు సూచించింది. అనేక జిల్లాలలో కరవు నెలకొన్న దృష్టా కర్నాటక ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందచేయలేదని పిటిషన్ పేర్కొంది. కేంద్రం నిధులను విడుదల చేయకపోవడం తమ రాష్ట్ర ప్రజల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని పిటిషన్‌లో కర్నాటక తెలిపింది. కరవు పరిస్థితిపై ఆరు నెలల క్రితం(గత ఏడాది అక్టోబర్) అంతర్ మంత్రివర్గ బృందం సమర్పించిన నివేదికపై కేంద్రం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కూడా కర్నాటక ప్రభుత్వం తెలిపింది. ఎన్‌డిఆర్ఎఫ్ నిధులను ఆపడం వల్ల పరిస్థితి మరింత తీవ్రరూపం దాల్చిందని తెలిపింది. నివేదికను సమర్పించిన తర్వాత నెలరోజుల్లో దానిపై చర్యలు తీసుకోవలసి ఉంటుందని కర్నాటక ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. కాగా..లోక్‌సభ ఎన్నికలు మరో 11 రోజుల్లో జరగనున్న తరుణంలో ఈ పిటిషన్ దాఖలు చేయడాన్ని కేంద్రం తప్పుపట్టింది. సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సంప్రదించి ఉండవలసిందని కేంద్రం వాదించింది. వాద ప్రతివాదనలు విన్న జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం దీనిపై ఆదేశాలు తీసుకోవడానికి కేంద్రం తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు రెండు వారాల వ్యవధిని ఇచ్చింది.

## మహిళల ఖాతాల్లోకి రూ. లక్ష

### కొత్త ప్రభుత్వం రాగానే ఏటా ఆ నగదు బదలీ-వచ్చేది మా ప్రభుత్వమే-రాహుల్ గాంధీ ధీమా

శివని (మధ్య ప్రదేశ్) : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తామని సోమవారం ధీమా వ్యక్తం చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళల ఖాతాల్లోకి ఏటా లక్ష రూపాయలను కొత్త ప్రభుత్వం బదలీ చేస్తుందని రాహుల్ ప్రకటించారు. మాండ్లా లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని శివని జిల్లా ధనోరాలో ఒక ర్యాలీలో ప్రసంగించిన రాహుల్ నిరుద్యోగ యువజనులకు గ్యారంటీగా అప్రెంటిస్‌షిప్‌లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎస్‌సి, ఎస్‌టి కేటగరీలు, వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలు, నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళల బ్యాంక్ ఖాతాల్లోకి లక్ష రూపాయల బదలీ వంటి మూడు నాలుగు విప్లవాత్మక చర్యల గురించి మా మేనిఫెస్టో ప్రస్తావించింది. ఈ విధంగా ప్రతి నెల వారి ఖాతాల్లోకి వేలాది రూపాయలను మేము బదలీ చేయనున్నాం' అని ఆయన తెలియజేశారు. మాండ్లా నియోజకవర్గంలో ప్రస్తుత ఎంపి, కేంద్ర మంత్రి ఫగ్గన్ కులస్థేకు పోటీగా మాజీ మంత్రి, ఎంఎల్ఎ ఓంకార్ సింగ్ మార్కమ్‌ను కాంగ్రెస్ నిలబెట్టింది. ఆశా, అంగన్‌వాడీ కార్మికులకు చెల్లిస్తున్న మొత్తాన్ని రెట్టింపు చేస్తామని కూడా కాంగ్రెస్ వాగ్దానం చేసినట్లు రాహుల్ తెలిపారు. దేశంలోని నిరుద్యోగ యువజనులు'ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఒక ఏడాది పాటు అప్రెంటిస్‌షిప్ పొందేలా చూసేందుకు మేము కొత్త చట్టం కూడా తీసుకువస్తాం. ఆ కాలంల వారు భత్యంగా లక్ష రూపాయలు కూడా పొందగలరు' అనికాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చెప్పారు. అప్రెంటిస్‌షిప్ పూర్తి చేసిన తరువాత వారి ప్రదర్శన బాగున్నట్లయితే అదే ప్రదేశంలో ఉద్యోగం పొందగలరని ఆయన సూచించారు. 'కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత మేము ఉద్యోగాల్లో కాంట్రాక్ట్ పద్ధతిని అంతం చేస్తాం. ప్రభుత్వ రంగంలో 30 లక్షల ఖాళీలు భర్తీ చేస్తాం' అని రాహుల్ తెలిపారు. రైతులు తమ పంటలకు తగినంత ఎంఎస్‌పి పొందేలా చూసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చట్టం చేస్తుందని ఆయన చెప్పారు.

## ఎన్నికల వేల సోదాలలో రూ.7.6 కోట్ల నగదు, బంగారు, ఆభరణాలను స్వాధీనం



బెంగళూరు ఏప్రిల్ 8 : పార్లమెంట్ ఎన్నికల సమయంలో కర్నాటక రాష్ట్రంలో భారీగా నగదు, బంగారాన్ని పట్టుకోవడం కలకలం సృష్టించింది. బళ్లారిలోని ఓ వ్యాపారి ఇంట్లో పోలీసులు తనిఖీలు చేశారు. ఈ సోదాలలో రూ.7.6 కోట్ల నగదు, బంగారు, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఇది లెక్కలోనికి రాని నగదు, ఆభరణాలుగా గుర్తించారు. రూ.5.6 కోట్ల నగదు, 103 కిలోల వెండి ఆభరణాలు, 68 వెండి కడ్డీలు, మూడు కిలోల బంగారు నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హవాలా మార్గంలోనే నగదును తీసుకొచ్చారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఆదాయపు పన్ను విభాగానికి తెలియజేస్తామని వ్యాపారి నరేష్ పేర్కొన్నారు. తరువాత ఐటి అధికారులు చర్యలు తీసుకోవచ్చుని వివరించారు. కర్నాటకలో మొత్తం 28 లోక్ సభ స్థానాలకు రెండు దశల్లో పోలింగ్ జరుగుతోంది.

# సంపాదకీయం

## ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

లోక్‌సభ ఎన్నికలకు సిపిఎం విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక.. భారత ప్రజాస్వామ్యం, పౌరుల ప్రాథమిక హక్కులపై కీలకమైన ప్రభావాన్ని చూపించగల ముఖ్యమైన అంశాన్ని లేవనెత్తింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి)-మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పి.ఎం.ఎల్.ఎ) పరిధి కింద ఆ సంస్థ పని చేసే తీరుకు సంబంధించిన అంశమే అది."చట్ట దుర్వినియోగం జరగకుండా నివారించేందుకుగానూ పిఎంఎల్‌ఎ స్థానంలో అనువైన మరో చట్టాన్ని తీసుకురావాలి. ఇ.డి తన చట్టాన్ని అమలు చేసే అధికారాలను తొలగించాలి." అని సిపిఎం ఎన్నికల ప్రణాళిక పేర్కొంటోంది. ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్షాల హక్కులను పరిరక్షించాలంటే సకాలంలో తీసుకోవాల్సిన అత్యంత అవసరమైన ప్రిస్క్రిప్షన్ ఇది. డజన్ల సంఖ్యలో ప్రతిపక్షాల నేతలను లక్ష్యంగా చేసుకోవడానికి పిఎంఎల్‌ఎను ఇ.డి ఎలా ఆయుధంగా మలుచుకుందో మనం చూశాం. ఎన్నికల నేపథ్యంలో, ముఖ్యమంత్రులు హేమంత్ సోరెన్, అరవింద్ కేజ్రీవాల్‌లను పిఎంఎల్‌ఎ నిబంధనలు ఉపయోగించే ఇ.డి అరెస్టు చేసింది. పిఎంఎల్‌ఎ చట్టం పూర్తిగా తన పూర్వపు ప్రయోజనం నుండి మారి కొత్త రూపాన్ని సంతరించుకుంది. 2005లో మొదటగా దీన్ని ఆమోదించారు. మాదకద్రవ్యాల ద్వారా ఆర్జించిన ధన దుర్వినియోగాన్ని సమర్ధవంతంగా నివారించేందుకు అన్ని సభ్య దేశాలు అనువైన చట్టాలను రూపొందించుకోవాలని కోరుతూ 1998లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానానికి ప్రతిస్పందనగా ఈ చట్టాన్ని రూపొందించారు. అయితే, ఇన్నేళ్ళ కాలంలో అనేక సవరణల ద్వారా పిఎంఎల్‌ఎ పరిధిని విస్తరిస్తూ వచ్చారు. 2013లో యుపిఎ ప్రభుత్వం కొన్ని సవరణలను చేసింది. కానీ అత్యంత నిరంకుశమైన నిబంధనలన్నీ 2018లో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మాదకద్రవ్యాల ద్వారా, ఇతర సంబంధిత నేరాల ద్వారా ఆర్జించిన ధనాన్ని దుర్వినియోగం చేయకుండా తీసుకువచ్చిన ఈ చట్టానికి వరుస సవరణల ద్వారా షెడ్యూల్‌లో చేర్చుకుంటూ వచ్చిన వివిధ రకాలైన ఇతర నేరాలను కలుపుకుంటూ ఈ చట్టాన్ని విస్తరించారు. ఇండియన్ పీనల్ కోడ్, ఇతర చట్టాల కింద పేర్కొన్న నేరాలన్నీ పిఎంఎల్‌ఎ కింద పేర్కొన్న నేరాల షెడ్యూల్‌లో భాగంగా మారాయి. దీంతో, మాదకద్రవ్యాల ఆర్జనతో లేదా మనీ లాండరింగ్‌తో ఏ విధంగానూ సంబంధం లేని పలు నేరాల దర్యాప్తుకు అవసరమైన అపారమైన అధికారాలను ఇ.డి సమకూర్చుకుంది.

పిఎంఎల్‌ఎ లోని అత్యంత అభ్యంతకరకమైన అంశమేమంటే బెయిల్ నిబంధన. ఒక వ్యక్తి దోషి అని రుజువయ్యేంతవరకు ఆ వ్యక్తిని నిర్దోషిగానే భావించాల్సి వుంటుందన్నది క్రిమినల్ లా లోని ప్రాథమిక సూత్రం. కానీ, చట్టంలోని 45వ సెక్షన్ ప్రకారం నిందితుడు నిర్దోషి అని న్యాయమూర్తి సంతృప్తి చెందితేనే బెయిల్ ఇవ్వాలి. అందువల్ల, తాను నిర్దోషినని రుజువు చేసుకునే భారం నిందితుడిపైనే వుంటుంది. దురదృష్టవశాత్తూ, జస్టిస్ ఖాన్‌విల్కర్ నేతృత్వంలోని సుప్రీం త్రిసభ్య ధర్మాసనం ఈ చట్టం కింద చేసిన సవరణలన్నింటినీ సమర్ధించింది. దాంతో చట్టం మరింత నిరంకుశంగా మారింది. ప్రభుత్వ ఉద్యోగుల ముడుపులు లేదా ఇతర అవకతవకలకు సంబంధించిన నేరాలకు అవినీతి నిరోధక చట్టం వుంది. ఈ చట్టం కింద నేరాలను కూడా పిఎంఎల్‌ఎ షెడ్యూల్‌లోకి తీసుకువచ్చారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన రాజకీయ నేతలు, మంత్రులను ఈ నిరంకుశ చట్ట నిబంధనలను ఉపయోగించి అరెస్టు చేయడానికి ఇడికి ఇది అవకాశమిచ్చింది. సాధారణంగా అవినీతి నిరోధక చట్టం కింద కేసుల దర్యాప్తును సిబిఐ చేపట్టాలి, కానీ ఇప్పుడు వాటిని ఇ.డి చేపడుతోంది. క్రిమినల్ కుట్ర, హత్యా యత్నం, బలవంతపు వసూళ్ళు, కిడ్నాపింగ్ ఇలా ఇండియన్ పీనల్ కోడ్ కిందకు వచ్చే పలు నేరాల దర్యాప్తులో ఇడి జోక్యం చేసుకోగలుగుతోంది. సమాచార సాంకేతిక చట్టం, ఇతర చట్టాల పరిధిలోకి వచ్చే నేరాలపై కూడా ఇదే చర్యలు తీసుకోగలుగుతోంది.ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవిన్యూ విభాగం కింద ఒక సంస్థగా పని చేసే ఇ.డి, ఇప్పుడు ప్రభుత్వానికి చట్టం లేని ఒక ఆయుధంగా మారిపోయింది. పైగా సిబిఐకి ఢిల్లీ పోలీసు చట్టం వర్తించే మాదిరిగా దీనికి ఎలాంటి నిబంధనావళి కూడా లేదు. ఇందుకు పిఎంఎల్‌ఎకు కృతజ్ఞతలు చెప్పుకోవాలి. సిబిఐలో పోలీసు అధికారులు వుంటారు, కానీ ఇడిలో అధికారులందరూ కూడా ఇండియన్ రెవిన్యూ సర్వీస్‌లో లేదా ఇతర సివిల్ సర్వీసెస్‌లో పనిచేసేవారే కావడం గమనార్హం. అందువల్ల పోలీసు అధికారులు తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను ఇ.డి అధికారులు ఎదుర్కొనరు. ఉదాహరణ చెప్పాలంటే, ఇ.డి అధికారి రికార్డు చేసిన నిందితుడి స్టేట్‌మెంట్‌ను కోర్టులో ప్రవేశపెట్టవచ్చు, కానీ ఐపిసి నిబంధనల మేరకు పనిచేసే పోలీసు అధికారి ఆలా చేయలేరు. వాస్తవానికి, సుప్రీం కోర్టు కూడా తన తీర్పులో దీన్ని సమర్ధించింది. వారు పోలీసు అధికారులు కారంటూ ఇ.డి అధికారులకు గల ఈ అధికారాన్ని సమర్ధించింది.పాలక పార్టీ రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడం, వారిని వెంటాడడానికి మాత్రమే ఇ.డి పాత్ర పరిమితం కాలేదు. ఇటీవల ఎన్నికల బాండ్ల పథకానికి సంబంధించి వెల్లడైన కొన్ని విషయాలను పరిశీలిస్తే దీంట్లోని చీకటి కోణం బట్టబయలైంది. ఎన్నికల బాండ్ల ద్వారా బిజెపికి నిధులను సమకూర్చేందుకు వ్యాపారవేత్తలను, కంపెనీలను బెదిరించడానికి, వారిని వేధించడానికి ఇ.డిని ఉపయోగించుకున్నారు. ఒక ప్రభుత్వ సంస్థను ఇలా బ్లాక్‌మెయిల్‌కు, బలవంతపు వసూళ్ళకు, దోపిడీకి దారుణంగా ఉపయోగించినందున ఇందుకు పాల్పడిన వారిని క్రిమినల్ నేరాల కింద ప్రాసిక్యూట్ చేయాలి.అందువల్ల, ఎన్నికల ప్రణాళికలో సిపిఎం చేసిన ప్రతిపాదన చాలా సహేతుకంగా, అనుగుణంగా వుంది. మొదటగా, పిఎంఎల్‌ఎను రద్దు చేయాల్సి వుంది. తర్వాత కొత్త చట్టాన్ని రూపొందించాలి. మాదకద్రవ్యాల ద్వారా ఆర్జించిన ధనం దుర్వినియోగం కాకుండా, అంతర్జాతీయ పర్యవసానాలు కలిగిన మనీ లాండరింగ్‌ను ఆ కొత్త చట్టం కఠినంగా ఎదుర్కొనాలి.ఇక రెండోది, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోరలు పీకివేయాలి. దర్యాప్తు చేసే, చట్టాన్ని అమలు చేసే అధికారాలు కలిగిన సంస్థగానే దీన్ని వుంచాలి. రెవిన్యూ శాఖకు సంబంధించిన ఒక విభాగంగా మాత్రమే ఇది పనిచేయాలి. మాదకద్రవ్యాల అక్రమార్జన, అంతర్జాతీయ మనీ లాండరింగ్‌ను ట్రాక్ చేయడమనేది రెవిన్యూ శాఖ కర్తవ్యంగా వుండాలి. తాను సేకరించిన ఇంటెలిజెన్స్, సమాచారాన్ని సిబిఐ వంటి సంబంధిత లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలకు చర్యలు తీసుకునే నిమిత్తం అందచేయాలి. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధరించాలంటే ఈ రెండు కర్తవ్యాలు చేపట్టడం తప్పనిసరి.

# భారత్‌లో అత్యంత ప్రజాధరణ పొందిన హెూమియోపతి వైద్యం



ప్రపంచవ్యాప్తంగా అలోపతి, ఆయుర్వేద, యునానీ, యోగా, న్యాచురోపతి, సిద్ధి, హెూమియోపతి లాంటి పలు రకాలైన వైద్యవిధానాలు ప్రజారోగ్య పరిరక్షణలో బహుళ ప్రచారంలో ఉన్నాయి. ప్రస్తుతం అలోపతి వైద్య విధానానికి అధిక శాతం ప్రజలు మొగ్గు చూపుతున్నప్పటికీ అనాదిగా ఆచరణలో ఉన్న ఇతర వైద్య విధానాలను కూడా ప్రజలు నమ్మడం చూస్తున్నాం.

గ్రీక్ భాషలో 'హెూమియోపత్' అనగా 'వ్యాధులు లేదా బాధలు' అని అర్థం. "లైక్ క్యూర్స్ లైక్" అనబడే సూత్రాన్ని పునాదిగా చేసుకొని హెూమియో చికిత్స పద్ధతులను రూపొందించిన వ్యవస్థాపకుడిగా "డా: క్రిస్టియన్ సామ్యుయేల్ హన్నెమన్"కు విశ్వ ఖ్యాతిని అర్జించారు. హెూమియోపతి వ్యవస్థాపకులు, పితామహుడిగా "డా: క్రిస్టియన్ సామ్యుయేల్ హన్నెమన్" పుట్టిన రోజు (10 ఏప్రిల్ 1755) సందర్భంగా 2005 నుంచి ప్రతి ఏట ఏప్రిల్ 10న ప్రపంచ దేశాలు "ప్రపంచ హెూమియోపతి దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ హెూమియోపతి దినం వేదికగా హెూమియోపతి వైద్య విధాన ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడం, భవిష్యత్తు హెూమియోపతి సవాళ్లను ఎదుర్కోవడం, యువతను హెూమియోపతి వైద్యశాస్త్రం వైపు ఆకర్షించడం, హెూమియోపతి పరిశోధనలను ప్రోత్సహించడం, హెూమియోపతి వైద్య విధానాలను మెరుగు పరచడం, హెూమియో వైద్యుల సేవలను గుర్తించడం, హెూమియో వైద్యంతో నయం అయిన రోగులను పరావర్శించడం లాంటి అంశాలను విస్తృతంగా వివరించడం/చర్చించడం జరుగుతుంది.

ప్రపంచ హెూమియోపతి దినం-2024 నినాదం:

'ప్రపంచ హెూమియోపతి దినోత్సవం - 2024' నినాదంగా "హెూమియో పరివార్ : వన్ హెల్త్, వన్ ఫ్యామిలీ (హెూమియో బంధువులు : ఒకే ఆరోగ్యం : ఒకే కుటుంబం)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలిసారి "ఆయుష్ (ఆయుర్వేద, యోగా, యునానీ, సిద్ధి, హెూమియోపతి)" వైద్య మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి దాని ద్వారా హెూమియోపతి విధానానికి అధిక ప్రాధాన్యాన్ని ఇవ్వడం హర్షదాయకం. హెూమియో వైద్యంలో వృక్ష, జంతు, ఖనిజ సంబంధ పదార్థాలను ఎంపిక చేసుకొని అతి తక్కువ గాఢతలో (హై పొటెన్సీ) నీరు లేదా ఆల్కహాల్ లాంటి ద్రావణిలో కరిగించి హెూమియో మందులుగా ఇవ్వడం జరుగుంది. ఏ పదార్థం ఎక్కువ గాఢతలో తీసుకున్నపుడు రోగ లక్షణాలు కనిపిస్తాయే అదే రకమైన పదార్థాలను అతి విలీన గాఢతల్లో ఔషధాలుగా ప్రయోగించి రోగాన్ని నయం చేయడమనే సూత్రం ఆధారంగా ఆయుర్వేద వైద్య విధానం ఆచరణలోకి వచ్చింది. "విషానికి విషమే విరుగుడు", "వేడిని తగ్గించడానికి వేడి పదార్థాలే విరుగుడు", "ఏ రోగ కారక పదార్థానికి అలాంటి పదార్థమే ఔషధం", "ముళ్లును ముళ్లుతోనే తీయాలి" అనబడే విధానాన్ని 'లైక్ క్యూర్స్ లైక్' అనే నినాదంతో హెూమియో చికిత్సకు ఉపయోగిస్తారు. ఉల్లి గడ్డలను కోసినపుడు కళ్ళ నుండి నీరు కారుతుందని మనకు అనుభవమే. ఇదే పదార్థాన్ని ఔషధంగా తీసుకొని ఎలర్జీలను తగ్గించడానికి ప్రయోగిస్తారు.

హెూమియోపతి బహుళ ప్రయోజనాలు:

రెండు శతాబ్దాలకు పైగా బహుళ ప్రచారం, ప్రజాధరణ పొందిన హెూమియో చికిత్సలో ఔషధాల వాడకం ద్వారా ఎలాంటి "దుష్ప్రభావాలు లేదా సైడ్ ఎఫెక్ట్స్" ఉండవు. శరీర సహజ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా వైద్యం చేయబడుతుంది. రోగాన్ని నయం చేయడానికి అతి విలీన లేదా హైలీ డైల్యూటెడ్ స్థితుల్లో మందులు వాడతారు. హెూమియో మందులు ద్రవ బిందువులు, క్రీమ్స్, చక్కెర పూత మాత్రలు, జిగురు, సాధారణ మాత్రలు వాడతారు. దీర్ఘ కాలిక రోగాల నుంచి తీవ్ర అంటువ్యాధుల వరకు నయం చేయగల హెూమియోపతి వైద్య విధానం అనాదిగా సామాన్య ప్రజల ఆదరణను పొందుతూ వస్తున్నది. అనాదిగా కొనసాగుతున్న హెూమియోపతితో ఆధునిక పరిశోధన ఫలితాలను అనుసంధానం చేసి నూతన హెూమియో వైద్య విధానాన్ని కనుగొన్న డా: వీరేంద్ర సింగ్ కృషి కూడా మరువలేనిది. హెూమియో విధానం ద్వారా కీళ్ళనొప్పులు, ఎలర్జీ, మైగ్రేయిన్, నిరాశ, రుతుస్రావ లోపాలు, దీర్ఘకాలిక రోగాలు, మందబుద్ధి, ఆందోళన, తీవ్ర అంటువ్యాధులు లాంటి పలు వ్యాధుల చికిత్సలు సునాయాసంగా చేస్తారు. ప్రపంచ హెూమియోపతి దినం సందర్భంగా హెూమియో చికిత్సను ప్రోత్సహించడం, హెూమియో సెమినార్లు/కార్యశాలలు నిర్వహించడం, హెూమియోపతిని ప్రచారం చేయడం, హెూమియోపతి ప్రథమ చికిత్స కిట్ ఏర్పాటు చేయడం, స్థానిక హెూమియో ప్రాక్టీషనర్లను ఆదరించడం/చేయూత ఇవ్వడం లాంటి కార్యక్రమాలను నిర్వహించాలి. అలోపతి వైద్యంలో దుష్ప్రభావాలు అధికంగా ఉండడం గమనించి హెూమియో వైద్యాన్ని ఆదరించాలని కోరుకుందాం, హెూమియో వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# ప్రతిష్ఠలకు పాకులాడని నేత

ఎటువంటి కుటుంబపరమైన పూర్వరంగం లేకుండా కేవలం తన నిబద్ధత కారణంగా ఎటువంటి ప్రయత్నం చేయకుండానే అత్యున్నత పదవులు అధిష్టించి దేశాభివృద్ధి దిశనే మార్చివేసిన యోధుడిగా చరిత్రలో నిలిచిపోగల అరుదైన విలక్షణ నేత డా. మన్మోహన్ సింగ్. రాజ్యసభ సభ్యునిగా 33 సంవత్సరాల అనుబంధం గత వారమే ముగించుకున్న ఆయన ఎదగడం ఒక విచిత్రమే అని చెప్పాలి. 'మౌనముని'గా, ఆయన ప్రభుత్వంలో అసలైన అధికార కేంద్రం సోనియా గాంధీ అని విధంగా మీడియా దృష్టిలో అవహేళనకు గురైన ఆయన 'నా పట్ల మీడియా కన్నా చరిత్ర ఎంతో కనికరం చూపింది' అంటూ తన గురించి ఎక్కువగా అపోహలు ప్రచారంలో ఉన్నాయని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. 'ప్రధాన మంత్రిగా నేను సిగ్గుపడే పని ఏదీ చేయలేదు' అని ఎంతో ఆత్మవిశ్వాసంతో గత ఏడాది ఓ ప్రముఖ పాత్రికేయురాలు నీరజ చౌదరితో చెప్పగలడం దృఢమైన ఆయన వైఖరికి నిదర్శనం అని చెప్పవచ్చు. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పశ్చిమ పంజాబ్‌లో బాగా వెనుకబడిన 'గా' అనే ఊరిలో జన్మించారు. ఉర్దూ పాఠశాలలో చదివేందుకు మైళ్ళ దూరం నడిచి వెళ్లేవారు. చదువుకునేందుకు విద్యుత్ లేక చమురు దీపాలతోనే చదువుకున్నారు. పేద విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలతో చదువుకున్నారు. అయితే, మన దేశంలో ప్రధాన మంత్రి పదవి చేపట్టిన వారిలో ఆయనకున్నంత పరిపాలనానుభవం మరెవ్వరికీ లేదని చెప్పాలి. ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారునిగా, రిజర్వు బ్యాంకు బ్యాంకు గవర్నర్‌గా, ఆర్థిక కార్యదర్శిగా, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షునిగా, యుజిసి ఛైర్మన్‌గా.. ఈ విధమైన అనుభవం గల రాజకీయనేతలు ఎవ్వరూ లేరు. పైగా, ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలలో కూడా పని చేశారు. నిటారుగా నిలబడి కూలిపోయే చెట్టులా కాకుండా తుఫాను వచ్చినప్పుడు వంగిపోయే గడ్డితో ఆయనను పోల్చవచ్చు. ఆయన ప్రధానిగా పదేళ్ల పాటు నిలదొక్కుకోవడానికి అది కూడా ఒక కారణం అని చెప్పవచ్చు. ప్రధానిగా ఒకవైపు సోనియా గాంధీకి తగు మర్యాద ఇస్తుండటమే కాకుండా, ఇప్పటి వరకు తాను 'సర్' అని పిలుస్తున్న ప్రణబ్ ముఖర్జీ వంటి సీనియర్ నేత మంత్రివర్గంలో కీలకంగా ఉండటం ఆయనకు ఇబ్బందికర అంశమే. అయితే, అలా పిలవద్దని స్వయంగా ప్రణబ్ కోరడంతో విరమించుకున్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అప్పులు పుట్టక, రోజులు గడవడం కూడా కష్టంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల చెంతన నిలబెట్టే విధంగా చేయడానికి ఆయనను ప్రధాన కారకుడిగా చరిత్ర చెబుతుంది. ఈ ప్రయాణం లో పివి నరసింహారావు సైతం ఆయనకు కొండంత అండగా ఉంటూ కీలక భూమిక వహించారు. అయితే విచిత్రం ఏమిటంటే వీరిద్దరూ పదవులలోకి రాకముందు ఎప్పుడూ ఆర్థిక సంస్కరణల పట్ల విశ్వాసం ప్రకటించ లేదు. వాస్తవానికి రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలోనే అటువంటి ఆలోచనలు చేశారు. అయితే అప్పటికే ఎన్నికలు సమీపించడంతో అమలు వాయిదా వేశారు. రాజీవ్ గాంధీ హత్యకారణంగా అనుకోకుండా ప్రధాని పదవి చేపట్టిన పివికి దివాళా స్థితిలో ఉన్న ఆర్థిక వ్యవస్థను దారిలోకి తెచ్చుకోవడం పెద్ద సవాల్‌గా మారింది.అందుకు ఓ ఆర్థిక నిపుణుడిని మంత్రిగా తీసుకోవాలని ప్రయత్నించారు. ఈ సందర్భంగా ముందు రోజు సాయంత్రం యుజిసి ఛైర్మన్‌గా ఉన్న మన్మోహన్ సింగ్ పేరును ఆయనకు సూచించారు. వెంటనే ఫోన్ చేసి మంత్రిగా ఆహ్వానించారు. ఈ లోగానే ఆర్థిక రంగంలో తేవలసిన మార్పులు గురించి ఓ జాబితా సిద్ధం చేసుకున్నారు.ఆర్థిక సంస్కరణలకు కాంగ్రెస్ మంత్రుల నుండే తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. దానితో ఒకటి రెండు సార్లు మంత్రి పదవికి రాజీనామాకు సిద్ధపడ్డారు. అప్పుడు పివి పిలిచి 'నన్ను తిట్టలేక నిన్ను తిడుతున్నారు. మన పని మనం చేసుకుపోదాం' అంటూ నచ్చచెప్పారు. ప్రధాన మంత్రి పదవి కూడా అనూహ్యంగా లభించింది. 'ప్రమాదవశాత్తు ప్రధాని' అంటూ ఆయనవద్ద మీడియా సలహాదారునిగా పని చేసిన వ్యక్తే అవహేళన చేశారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సోనియాగాంధీని తమ నాయకురాలిగా, అంటే ప్రధాని అభ్యర్థిగా ఎన్నుకున్నారు.అయితే అందుకు సాంకేతిక అంశాలు అడ్డురావచ్చనే ప్రచారం జరగడంతో, ఆమె మన్మోహన్‌ను ఆ పదవికి ఎంచుకొని అందరినీ ఆశ్చర్య పరచారు. ప్రధాని అంటేనే రాజకీయ నేత అని అర్థం. కానీ ఇక్కడ ప్రభుత్వరాజకీయ వ్యవహారాలు సోనియా చూసుకొనే విధంగా, పాలనా వ్యవహారాలు మన్మోహన్ చూసుకొనే విధంగా ఓ అనధికార అవగాహనకు వచ్చారు. అప్పచెప్పిన పనిని నిబద్ధతతో చేస్తుడే ఆయన ధోరణి నచ్చే సోనియా ఆయనను ప్రధాని పదవికి ఎంపిక చేసారని చెప్పవచ్చు. 1998లో కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టిన సోనియా గాంధీ ఆయన నిబద్ధత పట్ల ఆకర్షితులై రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఆయనను నియమించారు. ముఖ్యంగా సెప్టెంబర్ 2023లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఓ ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ మీడియా సమావేశంలోకి చొరబడి చించివేయడం ప్రధానిగా ఆయనకు అత్యంత అవమానకరమైన క్షణాలని చెప్పవచ్చు. అందుకనే ఆయనను 'బలహీనుడైన' ప్రధానిగా ఇప్పటికీ చాలా మంది అభివర్ణిస్తున్నారు. అయితే అవసరమైనప్పుడు ఆయన తన రాజకీయ విజ్ఞతను, దృఢమైన పట్టుదలను ప్రదర్శించడం, రాజీనామాకు సైతం వెనుకాడకపోవడం మరచిపోలేము. ఈ సందర్భంగా భారత్ అమెరికా అణు ఒప్పందం సందర్భంగా ఆయన తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. ఈ ఒప్పందంపై యుపిఎ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న వామపక్షాలు వ్యతిరేకత తెలపడంతో సోనియా గాంధీ కూడా మొదట్లో వ్యతిరేకించారు. ప్రభుత్వం పడిపోతుందని ఆమె భయపడ్డారు.ఈ విషయమై వామపక్షాలతో బిజెపి కూడా చేతులు కలిపింది. అయితే, ఈ ఒప్పందం కాదంటే ప్రధాని పదవికి రాజీనామా చేస్తానని మన్మోహన్ చెప్పడంతో సోనియాకు ఒప్పుకొనక తప్పలేదు. అదే సమయంలో వామపక్షాలకు వ్యతిరేకంగా సమాజవాది పార్టీ నేతలను సంప్రదించి, వారి మద్దతును కూడదీసుకోవడంలో మన్మోహన్ చాణక్య నీతి ప్రదర్శించారు. దానితో సోనియా రాజకీయ సలహాదారుడు అహ్మద్ పటేల్ అసహనం వ్యక్తం చేశారు. 'ఎవ్వరీ డాక్టర్ కాంగ్రెస్ మిత్రపక్షాలను ఎంచుకొనే పని కూడా తన భుజాలపై వేసుకుంటున్నాడు' అంటూ ఓ విధమైన ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. ఈ అణు ఒప్పందంతోనే అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి పునాదులు ఏర్పడటం, అంతరిక్ష రంగంలో కూడా నేడు మనం అమెరికాతో భాగస్వామిగా ఉండటం సాధ్యమైనదని గ్రహించాలి. అందుకు నాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో మన్మోహన్ ఏర్పర్చుకున్న వ్యక్తిగత సంబంధం కూడా ఎంతో తోడ్పడింది.ఈ ఒప్పందం పట్ల మన దేశంలోనే కాకుండా అమెరికాలో సైతం తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. భారత్‌కు ఆ విధమైన గౌరవం ఇవ్వడాన్ని ప్రభుత్వంలో అనేక మంది వ్యతిరేకించారు. అందుకు బుష్ ఒకే మాట చెప్పారు. 'మన్మోహన్ చాలా మంచివారు. ఆయన ఏది కావాలంటే మనం అది చేద్దాం' అని స్పష్టం చేశారు. మన్మోహన్ కాకుండా మరెవ్వరు ప్రధానిగా ఉన్నా ఈ ఒప్పందం సాధ్యమయ్యేది కాదు. ఆర్థిక సంస్కరణల తర్వాత మన్మోహన్ సాధించిన మరో ఘనతగా దీనిని చెప్పవచ్చు. ఓ మేధావిగా, నిబద్ధత కలిగిన నేతగా ఆయన అంతర్జాతీయంగా కీర్తి పొందారు. కేవలం ఆయన వ్యక్తిత్వం కారణంగా అమెరికాతో అణు ఒప్పందం చేసుకో గలిగారు. తనపై వచ్చిన విమర్శల పట్ల స్పందించడం గాని, తాను సాధించిన విజయాల గురించి చెప్పుకోవడం గురించి గాని ఎప్పుడూ చేయరు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఓ ప్రధాన మంత్రి తన పనితీరు కారణంగా ఎన్నికల్లో తన పార్టీకి విజయం చేకూర్చడం 2009లో మాత్రమే సాధ్యమైందని గమనించాలి.అయితే ఆయన ఏనాడూ ఆ విజయాన్ని తన ఘనతగా చెప్పుకోలేదు. చివరకు ఆయన ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ కూడా అటువంటి ప్రయత్నం చేయలేదు. ఆయన ఏనాడూ పేరు ప్రతిష్ఠలకు పాకులాడలేదు. తన ప్రభుత్వం విధానాలపై ప్రచారం కోసం ఆరాటపడలేదు. అవమానాలను, అభినందనలను ఒకే విధంగా స్వీకరించగల మహెూన్నతమైన వ్యక్తిత్వం ప్రదర్శించారు. ఆర్థిక సంస్కరణల ద్వారా పారిశ్రామిక రంగం పెరిగేందుకు దోహదపడినా ఏనాడూ వారిని తన ఇంటివరకు రానీయలేదు. రెండోసారి ప్రధానిగా ఆయన ప్రభుత్వంపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చినా ఆ మచ్చలు ఆయనను తాకలేదు. అంతేకాకుకుండా, చరిత్ర సృష్టించిన కొన్ని చట్టాలు ఆయన ప్రభుత్వం తీసుకు రాగలిగింది. భారత ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ఎంతగానో దోహదపడిన సమాచార హక్కు చట్టం ఆయన హయాంలోనే కార్యరూపం దాల్చింది. ఈ చట్టం కారణంగానే 75 ఏళ్లుగా ఏనాడూ పార్లమెంట్ ముందుకు రాని అనేక కీలక అంశాలు నేడు ప్రజల ముందుకు వస్తున్నాయి. అట్టడుగున ఉండే గిరిజన ప్రజల సాధికారికతకు ఎంతగానో తోడ్పడిన అటవీ హక్కుల చట్టం కూడా ఆయన ప్రభుత్వమే తీసుకొచ్చింది. రాజ్యసభలో మన్మోహన్‌కు వీడ్కోలు పలుకుతూ ఆయన భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు.

# పంచాంగం గణన

పంచాంగం కాల విభాగాన్ని చెప్తుంది. సమయాన్ని మన పూర్వీకులు వివిధ విభాగాలుగా విభజించారు. అవి తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు.(1). తిథి: ప్రతి రోజు సూర్యుడు అంశ (1డిగ్రీ) చంద్రుడు 13 అంశలు ముందుకు నడుస్తారు. వారిరువురి భ్రమణములో అంతరము 12 డిగ్రీలు. సూర్యుని భ్రమణమును సాపేక్ష భ్రమణము అంటారు. నిజానికి భూమి తిరగదు. కానీ మనం భూమి నుండి ఖగోళము ను వీక్షిస్తాం, కనుక ఆది సాపేక్ష భ్రమణం ఈ 12 డిగ్రీల అంతరమును "తిథి" అంటారు. మొదటి తిథి పాడ్యమి రోజున సూర్య చంద్రుల మధ్య వ్యత్యాసం 12 డిగ్రీలు అయితే, రెండవ రోజు 24 డిగ్రీలు. ఇలా చంద్రుడు 180 డిగ్రీలు, సూర్యుని నుండి జరిగినప్పుడు పౌర్ణమి, తిరిగి సూర్యుని చేరినప్పుడు అమావాస్య అవుతాయి. ఈమధ్య కాలాలే శుక్ల, కృష్ణ పక్షాలు. ఒక సౌరమానంొ 0.9483 చంద్ర తిథి. ఈ విధంగా చాంద్రమానమునకు 29.53 రోజులు ఉంటాయి. (2). వారం: ఉదయాద్ ఉదయం వారం అని చెప్తారు అంటే ఈరోజు సూర్యోదయంతో ప్రారంభమై తెల్లవారి సూర్యోదయంతో పూర్తయ్యేది వారం. నవగ్రహాలలో ఛాయా గ్రహాలైన రాహుకేతువులు మినహా మిగిలిన ఏడు గ్రహాల ఆధారంగా వారాల పేర్లు పెట్టడం జరిగింది. జ్యోతిష శాస్త్ర రీత్యా గ్రహాలలో మొదటిది అయిన సూర్యుని పేరిట ఆదివారం, చంద్రుని పేరిట సోమవారం, మంగళుని పేరున మంగళవారం, బుధుని పేరున బుధవారం, గురువు పేరున గురువారం, శుక్రుని పేరున శుక్రవారం, శని పేరున శనివారానికి పేర్లు పెట్టబడ్డాయి. వార విభాగంలో పాశ్చాత్యులకు అర్ధరాత్రి 12 గంటలకు ప్రారంభమైతే, మనకు వారం సూర్యోదయంతో ప్రారంభం అవుతుంది. రెండున్నర ఘడియల కాలం హెూరా (అవర్). రోజుకు 24 హెూరలు. 25వ హెూరా చంద్ర హెూర. అంటే మరుసటి దినము. ఈ ప్రకారం ఏడు వారాలు వస్తాయి. మన హెూరనే పాశ్చాత్యులు "అవర్" గా పిలుస్తున్నారు. యధాతథంగా వారి భాషలో పేర్లను తర్జుమా చేసుకొని వాడుకుంటున్నారు.(3). నక్షత్రం: సాపేక్ష సౌర గమనానికి ఒక ఏడాది కాలం పడితే, ఆ మార్గంలో ఆయనకు 12 మజిలీలు గుర్తించబడ్డాయి. అవే రాశులు. సూర్యుని ప్రయాణాన్ని



27 ప్రాంతాలు నక్షత్రాలు చుట్టినట్లు విభజించారు ఒక్కొక్క నక్షత్రానికి 4ం4ం1 పాదాలు కలిస్తే ఒక రాశి. 3వ నక్ష త్రం లోని మిగిలిన మూడు పాదములు, నాలుగవ నక్షత్రంలోని 4 పాదములు, ఐదవ నక్షత్రం లోని రెండు పాదములు కలిస్తే 3వ రాశి. అంటే 3ం4ం2ొ9. ఇలా 9 పాదములతో ప్రతి రాశి ఏర్పడుతుంది. అంటే 27 నక్షత్రాల లోని, నాలుగేసి పాదాలను కలిపితే, 108 పాదాలు అవుతాయి. సూర్యుడు, చంద్రుడు మరియు మిగిలిన అన్ని గ్రహాల రాశి, నక్షత్ర విభజన ఇదే విధంగా ఉంటుంది. మానవుని పేర్లు ఆడా, లేక మగా ఏదో ఒక దానికి చెందడం పరిపాటి. సంస్కృత నామాలు కలిగిన ఈ 27 రాశుల పేర్లు లాటిన్, గ్రీకు, బాబిలోనియా, ఇత్యాది భాషలలో ఇంచుమించు ఇవే సంస్కృత అర్ధము లను కలిగి ఉన్నాయి. (4).యోగము: యోగం అంటే కలయిక దైనిక చంద్ర గతి సాపేక్ష సూర్య గతి కలిపితే యోగం అంటారు ఇవి 27.(5). కరణము: చంద్రుడు రోజుకు 12 డిగ్రీల వంతున సూర్యుని నుండి ఇ దూరమవుతూ వస్తాడు పాడ్యమి కి 12 డిగ్రీలు అయితే విదియకు 24 డిగ్రీలు. ఇలా 360 డిగ్రీలకు అమావాస్య అవుతుంది. అర్ధ తిథిని కరణము అంటారు. ఏ అర్థ తిథి అయినా 6చే భావించబడుతుంది.ఇవి 11. మొదటి 7 కరణములు, చంద్ర మాసంలో 8 సార్లు వస్తాయి. అంటే 28 రోజులు. చివరి కరణాలు స్థిరంగా నిలుస్తాయి. సూర్య, చంద్ర, భూ చలనాలను నిశితంగా, కచ్చితంగా, పరిశీలించి భూమిపై వాటి వాటి ప్రభావాలను స్పష్టం చేసిన దేశం, వేరే కాకుండా భారత దేశమే, కావడం గర్వకారణం.సంవత్సరంలో ప్రతి రెండు నెలలకు ఒక రుతువు మారుతుంది. ఆంగ్లంలో ఋతువులను %ంమ్ఝంశీఅం% అని పిలుస్తారు. చైత్ర , వైశాఖమాసములు కలిపి వసంత రుతువు గా, జ్యేష్ఠ ఆషాఢ మాసములు గ్రీష్మరుతువు గా, శ్రావణ భాద్రపద మాసములు వర్షరుతువు గా, ఆశ్వయుజం కార్తీకమాసములు శరదృతువు గా, మార్గశిర, పుష్యమాసములు హేమంత ఋతువు గా, మాఘ ఫాల్గుణ మాసములు శశిర రుతువు గా పిలువబడతాయి. ఇక చంద్రుడు పౌర్ణమి రోజు ఏ నక్షత్రానికి దగ్గరగా ఉంటాడో ఆ నక్షత్రం పేరుతో మాసం ఏర్పడింది. చిత్త నక్షత్రం అయితే చైత్రం విశాఖ నక్షత్రం అయితే వైశాఖం ఇలా మాసాల పేర్లు ఏర్పడ్డాయి. ముహూర్తానికి తిథి, వార, నక్షత్రాలతో పాటుగా లగ్నాన్ని కూడా చూస్తారు.పంచాంగం యొక్క ప్రధాన ఉపయోగము మన నిత్య నైమిత్తిక కర్మలు, యజ్ఞయాగాదులు వివాహాది శుభకార్యములు జరుపుకోవడానికి సరైన శుభ సమయాన్ని ఎంచుకోవడం. వైదిక సంస్కృతిలో ఒక పూజ చేయాలన్నా, హెూమం చేయాలన్నా లేదా ఒక శుభకార్యం చేయాలన్నా, పంచాంగ శుద్ధి తప్పనిసరిగా ఉండాల్సిందే. పంచాంగ శుద్ధి దినమంటే, ఏ విధమైన దోషాలు అంటే వర్జ్యము, దుర్ముహూర్తం మొదలైన 21 మహా దోషాలు లేని సమయం. ఇటువంటి రోజున చేసే కార్యక్రమాలు, ఎటువంటి విఘ్నం లేకుండా, పరిసమాప్తం అవుతాయని మన పూర్వీకులు విశ్వాసం.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# అటవీ జంతువులను వేటాడుతుండగా పట్టుబడ్డ ఆరుగురు వేటగాళ్లు

వేటగాళ్ల నుండి బలమైన మారణ ఆయుధాలు స్వాధీనం
గన్ను, కత్తి, గొడ్డలి, బుల్లెట్,
కారుతో పాటు ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం
కేసు నమోదు చేసి కోర్టుకు తరలింపు
తల్లాడలో విలేకరుల సమావేశంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్



సత్తుపల్లి ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): అటవీ జంతువులను వేటాడుతుండగా కొంతమంది వేటగాళ్ళను కాపు కాసి పట్టుకున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లా తల్లాడలో డీఎఫ్ వో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తల్లాడ రేంజర్ పరిధిలోని చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు బీటు పరిధిలోని అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి కొంతమంది వేటగాళు జంతువులను వేటాడుతుండగా పట్టుబడ్డారని వివరించారు. ఉన్నతాధికారుల విశ్వసనీయ సమాచారం మేరకు బెండలపాడు అటవీ ప్రాంతంలో వేటగాళ్లు వచ్చారనే సమాచారంతో జిల్లా, తల్లాడ రేంజ్ పరిధిలో అధికారులు ఆ వేటగాళ్ళ కోసం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆంధ్రకు చెందిన హైదరాబాద్ లో ఉంటున్న నలుగురు వేటగాళ్లతోపాటు మరో ఇద్దరు స్థానికులను అరెస్టు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన పుష్పాల సుగ్రీవు, వెంకట శ్రీకాంత్, బొడ్డన నారాయణరావు, తినురం విజయ్ నాగరాజు తో పాటు స్థానికులు దేరంగుల మిధున్ కుమార్, బొర్రా సురేష్ లను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి గన్ను, కత్తి, మల్టిపుల్ గొడ్డలి, బుల్లెట్, కారు, ఆరు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ అటవీ ప్రాంతంలో జింకలు, చిరుత పులి తదితర అటవీ జంతువులు ఉంటాయని, వాటిని వేటాడేందుకు వచ్చినట్లు తెలిపారు. వీరికి మూడు సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆరుగురిని అదుపులోకి తీసుకొని కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు వెల్లడించారు. వేటగాళ్లు వస్తున్నారనే సమాచారంతో శని, ఆదివారాల్లో ప్రత్యేక పెట్రోలింగ్ చేయటం జరుగుతుందని తెలిపారు. లోకల్ గా ఉండే వారు కాకుండా హైదరాబాదు నుండి వేటగాళ్లు వస్తున్నారని వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఎవరైనా అటవీ జంతువులను వేటాడితే కఠిన శిక్షలు పడతాయని హెచ్చరించారు. ఈ అటవీ ప్రాంతంలో నిరంతరం గస్తీ ఏర్పాటు చేస్తున్నామని, ఎవరూ కూడా వన్యప్రాణులను వేటాడవద్దని సూచించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి రేంజర్ లావణ్య, డిఆర్ఓ కెవి రామారావు, తల్లాడ రేంజ్ పరిధిలోని అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలి.

## ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్



ఖమ్మం ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి):ఖమ్మం నగరంలో రోజు రోజుకు కొత్త పాత వాహనాలపై ఫైనాన్స్ చేస్తున్న కంపెనీలా ఆగడాలు మితిమీరిపోతున్నాయి అని లిభారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్ అన్నారు
ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో లోకల్ ఆటోలో ప్రయాణం చేయాలంటే కూలి నాలి చేసుకొని సంపాదించుకున్నటువంటి 100,200 కూడా సరిపోని పరిస్థితిలో ఉన్నటువంటి సాధారణ ప్రజలు ఏదో ఒక చిన్న పాటి మోటార్ సైకిల్ కొనుక్కొని జీవనం కొనసాగించాలని సెకండ్ హ్యాండ్ వాహనాల షోరూంలను ఆశ్రయిస్తూ ఫైనాన్స్ లో వాహనం తీసుకొని జీవనం సాగిస్తున్న తరుణంలో ఇ ఎం ఐ (ఇ ఎమ్ ఐ నెలసరి వాయిదా) లు సరిగ్గా కట్టడం లేదని కస్టమర్లపై ఫైనాన్స్ సంస్థలు దురుసుగా ప్రవర్తించడం, అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ లో తిట్టడం,అవసరమైతే కొట్టడం, పరువు తీస్తూ ఎక్కడబడితే అక్కడ వాహనాన్ని ఆపి నిలదీయడం ఇంకా అనేక రీతిలో దౌర్జనాలు చేస్తున్నా కూడా నిమ్మకు నీరేత్తన్నట్టు వ్యవహరిస్తున్న సంబంధింత అధికారులు. ఒక్క ఖమ్మం నగరంలోని పుట్టగొడుగుల్లా ఫైనాన్స్ సంస్థలు ఉన్నాయి కానీ సరైనటువంటి అనుమతులు లేవు అయినా చోద్యం చూస్తున్న అధికారులు. అనుమతులు లేనటువంటి ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

వాహనాలకు ఫైనాన్స్ చేసే ముందు కస్టమర్ వద్ద నుండి పదుల సంఖ్యలో సంతకాలను తీసుకుంటారు. చెక్కులు ప్రామిసరీ నోట్లు తీసుకుంటారు.కానీ వారు చట్ట ప్రకారం వెళ్లకుండా దౌర్జన్యాలకు దిగుతున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బీ ఐ) గైడ్ లైన్స్ ప్రకారం సాయంత్రం తర్వాత కస్టమర్ ఇళ్లకు ఫైనాన్స్ సంస్థలకు సంబంధించిన ఉద్యోగస్తులు వెళ్ళకూడదు కానీ ఎటువంటి ఆర్ బీ ఐ గైడ్ లైన్స్ పాటించకుండా ఇష్ట రీతిలో ఫైనాన్స్ సంస్థలు వ్యవహరిస్తున్నారలి

లిఅందులో భాగమే నిన్న చనిపోయిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వినయ్‌లి పొట్టకూటి కోసం పొట్టను చేత పట్టుకొని బ్రతుకుతెరువు కోసం ఖమ్మం పట్టణానికి వచ్చిన వినయ్ ఒక కార్మికుడు లిఆ కార్మికుడిని మోహన్ సాయి ఫైనాన్స్ సంస్థనే హత్య చేసిందిలి లిరాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుంట హత్యా నేరం కింద సంబంధిత రికవరీ ఏజెంట్లపై కేసు నమోదు చేయాలి,లి చనిపోయిన వినయ్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ లిభారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్ ఒక ప్రకటన విడుదల చేశారు

# ప్రతి ఒక్కరూ ధర్మాన్ని ఆచరించాలి.

అచల రాజయోగ మందిర కమిటీ అధ్యక్షుడు భూక్య.



ఖానాపురం ,ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): ప్రతి ఒక్కరూ ధర్మాన్ని ఆచరించి భక్తిశ్రద్ధలతో ముందుకు నడవాలని అచల రాజయోగ మందిర కమిటీ అధ్యక్షుడు భూక్య లక్పతినాయక్ భక్తులకు ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శివరామ దీక్ష అచల గురు పీఠం ఆశ్రమం లక్ష్మీనరసయ్యఆర్య రాజయోగి పరిపూర్ణ గురు మందిరంలోని ప్రతిరోజు పూజలు ధూప దీప నైవేద్య%శీ% తదితర మందిరానికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలుపుతూ పుణ్యస్థలంలో పూజా కార్యక్రమాలు తప్ప మిగతా విషయాలను పుణ్యస్థలం మందిరంలో మాట్లాడకుండా ఉండాలని మందిరానికి సంబంధించిన పలు విషయాలను చర్చించుకోవాలని ఆయన తెలిపారు.

# పార్టీలో నియామకాలు



కుకునూర్ పల్లి 08ఏప్రిల్ (వుదయం ప్రతినిధి): ఈరోజు . టీపిసిసి.అదేశానుసారం , హైద్రాబాద్ లోని . ప్రజా భవన్ వద్ద . సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తూంకుంట నర్సారెడ్డి గారి చేతుల మీదుగా . శ్రీ అనంతుల నరేందర్ గారిని . సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ . ప్రదాన కార్యదర్శిగా నియమించి, నియామక పత్రం ఇవ్వడం జరిగినది.
ఇ కార్యక్రమంలో , కొండపాక మరియు కుకునూర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు , లింగారావు ,మరియు శ్రీనివాస్ రెడ్డి . మార్కెట్కమిటి మాజీ వైస్ చెర్మన్ ఎం.శ్రీనివాన్, మండల.యువజన ప్రెసిడెంట్ .బి.పర్శరాములు. ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కె.మల్లికార్జున్,పిఏసి డైరెక్టర్స్. డి.మల్లేశం, కె.సాలయ్య , కోఆర్డినేటర్ పి చిరంజీవి,దుద్దెడప్రెసిడెంట్ అఖిల్, మండల నాయకులు.కోయ్యేడా వెంకటేశం,అరే బాస్కర్, దొమ్మట లక్ష్మారెడ్డి, గజవెల్లి సుదర్శన్ , బి. వెంకటరమణ, గెట్ఐలయ్య, దోమల ఐలయ్య, అరెపల్లిభాస్కర్, పబ్బోజు రాజయ్య, మిద్దెసురి , మిద్దె భాను, మగ్దుం, బి.రాజు. దీనికి మండల కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

# మృతిరాలు కుటుంబాన్ని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్.



నర్సంపేట ,ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): నర్సంపేట మండలం కమ్మపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో తెలంగాణా జె ఏసీ ఉద్యమకారుడు లెక్చరర్ సాంబరాతి మల్లేశం సతీమణి మమత మృతి చెందిన విషయం తెలిసి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో మల్లేశం ను సోమవారం పరామర్శించినారు. కీ.శే. మమత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జెడ్పిటీసీ కోమాండ్ల విజయగోపాల్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ వల్లుబెల్లి రంగారెడ్డి, పంజాల రాందాస్ గౌడ్, ముత్యాల నవీన్ గౌడ్, సాం బరాతి శ్రీనివాస్, సాం బరాతి రాజు, సాంబరాతి రవి, సౌడారపు ఈశ్వరయ్య, పుట్టపాక మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# హంస వాహిని లో ఘనంగా ఉగాది వేడుకలు



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 08( వుదయం ప్రతినిధి)
నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ హంస వాహిని ఉన్నత పాఠశాలలో సోమవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పండగ విశిష్టతను, నూతన తెలుగు సంవత్సర ఆగమనాన్ని వివరించారు. అనంతరం పచ్చడి తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్, యాజమాన్య సభ్యులు సంతోష్ కుమార్, సుజాత, ఉపాధ్యాయులు ఆనంద్, సౌజన్య, సంగీత, ప్రియాంక, విజయ, రేవతి పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో పట్టపగలే వెలుగుతున్న విధి దీపాలు

నిలువెత్తు సాక్ష్యం ప్రత్యేక అధికారి అమీర్ ఖాన్
కానరాని పంచాయతీ సెక్రెటరి



ముధోల్, ఏప్రిల్8 (వుదయం ప్రతినిధి) పగలే వెన్నెల జగమే ఊయల పగలే ఊహలకే కన్నులు ఉంటే అన్న చందంగా మండల పరిధిలోని తరొడ గ్రామపంచాయతీలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యానికి నిలువెత్తు అద్దం పడుతున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అభివృద్ధి చెందడానికి చిన్న చిన్న గ్రామ పంచాయతీ లను ఏర్పాటు చేసి సుపరిపాలన ప్రజలకు అందాలని ప్రభుత్వాలు కృషి చేసాయి. రాష్ట్రంలో సర్పంచ్ల కాలం ముగియడంతో, వారి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. మండల పరిధిలోని తరోడ తండాలో సాక్షాత్తు మండలానికి స్పెషల్ అధికారైన మండల పంచాయతీ అధికారి అమీర్ ఖాన్ గ్రామానికి పలుమార్లు వచ్చినసందర్భాలున్నాయి . అధికారుల పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యం అద్దం పడుతోంది . దీంతో ప్రభుత్వ ఖజానాకు గండికోడుతున్నారన్న ఎటువంటి అనుమానం లేదని అన్న విమర్శలు నిలువెత్తుతున్నాయి . వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పట్టించుకోవడంలేదని విమర్శలకు తావిస్తోంది. గ్రామాల్లో విధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి.
పగలు రాత్రి తేడా లేకుండా వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది పంచాయతీ అధికారులు స్పందించకపోవడం శోచనీయం, ప్రభుత్వం నిరంతరం విద్యుత్తు అందించడం దానికి వేల కోట్లు వెచ్చిస్తున్న విద్యుత్ ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగ వ్యవహరిస్తున్నారు. మండలంలో చాలా గ్రామాల్లో వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి.పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతున్న విద్యుత్తు వృధా అవుతుంది. జనాభా మేరకు ప్రభుత్వం గ్రామాలకు ఆదాయం సమకూర్చి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రిపూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి కానీ గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం తో అలా జరగడం లేదు దీంతో గ్రామపంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వ్యర్థం అవుతున్నాయి. అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లకు ప్రత్యేకమైన ఆన్, ఆఫ్ చేసే సిస్టం ఉన్న వీరి పనితీరుతో గ్రామ పంచాయతీ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడుతోంది.
మరి సంబంధిత శాఖ అధికారులు తెలియక జరుగుతోందని అనలేకుండా ఉంది. ఏది ఏమైనా ప్రత్యేక అధికారుల పాలనలో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా బాధ్యతయుతంగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి బాటలో నడపాలని పలువురు కోరుతున్నారు.

# మైసమ్మ దేవాలయంలో ప్లేట్ల వితరణ



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 08( వుదయం ప్రతినిధి)
నారాయణపేట పట్టణ కేంద్రంలో బీసీ కాలనీ లో వెలసిన మైసమ్మ దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం బోయ మల్లేష్ కాంగ్రెస్ యూత్ లీడర్ సోమవారం ప్లేట్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి పోషల్ మహేష్ కుమార్ కాలనీవాసులు మల్లేష్ ను అభినందించారు. ప్రజాసేవలో మున్ముందుకు వెళ్లాలని అమ్మవారి ఆశీస్సులు కాలనీవాసుల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు.
కాలనీవాసులు అండదండలు ఎప్పుడు ఉంటాయని కాలనీవాసులు మల్లేష్ ను అభినందించారు.

# 30 డివిజన్ లో ‘ఇంటింటికీ వైసీపీ



అనంతపురం, ఏప్రిల్ 8 : ( వుదయం ప్రతినిధి ) అనంతపురం నగరంలోని 30వ డివిజన్ లో సోమవారం కొనసాగిన ‘ఇంటింటికీ వైసీపీ’...నాలుగున్నరేళ్లుగా అనంతపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులు.మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని.. వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరిన నేతలు.

# ఆస్తి పన్ను లో ఐదు శాతం రిబేట్ ను సద్వినియోగం చేసుకోగలరు.

లక్షెట్టిపేట ఏప్రిల్ 8 : (వుదయం విలేఖరి):మున్సిపాలిటీలో 2024- 25 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత సంవత్సర ఆస్తి పన్ను లో ఐదు శాతం మంజూరు చేయడం జరిగిందని స్థానిక మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజశేఖర్ మాట్లాడుతూ....... మున్సిపాలిటీ ప్రజలందరూ ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలి అని అన్నారు. ఈ అవకాశం 30/ఏప్రిల్/ 2024 లోపు చెల్లించిన వారికి ఐదు శాతం రిబేట్ పొందుతారని అన్నారు. కావున పట్టణ ప్రజలు ఇట్టి అవకాశం మీ యొక్క ఇంటి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించగలరని తెలియజేశారు.

# రాజ్యాంగ రక్షణ మనందరి బాధ్యత.

మాల మహానాడు అధ్యక్షులు గరిసె రవీందర్.



లక్షెట్టిపేట ఏప్రిల్ 8: (వుదయం విలేఖరి): రాజ్యాంగ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, రాజ్యాంగ రక్షణకై ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని మాల మహానాడు మండల అధ్యక్ష కార్యదర్శులు గరిసె రవీందర్, బైరం లింగన్న లు పేర్కొన్నారు. సోమవారం రాజ్యాంగ రక్షణ ముగింపు సభకు తరలి వెళ్తున్న లక్సెట్టిపేట, జైపూర్ మాల మహానాడు మండలాల నాయకులు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి రాజరిక వ్యవస్థ తీసుకొస్తారన్నారు. రానున్న రోజుల్లో ఓటు అనే ఆయుధంతో బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఐక్యంగా ఉండి రాజ్యాంగ రక్షణకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సైనిక్ దళ్ నియోజకవర్గ అధ్యక్షుడు శీలం వెంకటేష్ ,జై భీమ్ సైనిక్ దళ్ మండల అధ్యక్షుడు అలుగునూర్ నరేష్, జిల్లా కార్యదర్శి మల్లేష్, జైపూర్ మండల అధ్యక్షుడు పరమేష్ లు వెళ్తున్నారు.

# అంబేద్కర్ జీవిత చరిత్ర కరపత్ర ఆవిష్కరణ

మహేశ్వరం,,ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో స్థానిక దళిత నేత బురాన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర కరపత్రాన్ని ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఉద్దేశంతో కర పత్రాన్ని ముద్రించినట్లు తెలిపారు.

## పబ్లిక్ నోటీసు

ఇది రాజకీయంగా సామాన్య ప్రజల దృష్టికి పార్టీ పేరుతో రిజిస్టర్ చేయాలని ప్రతిపాదించారు. **దక్షిణ భారతీయ సెక్యులర్ పార్టీ** యొక్క కార్యాలయం పార్టీ **H No 1-87, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంది. కరివేముల గ్రామం, దేవనకంద మండలం, కర్నూలు, జిల్లా- కర్నూలు, ఆంధ్రప్రదేశ్- 518465.** ఈ పార్టీ దీనికి దరఖాస్తును సమర్పించింది. భారత ఎన్నికల సంఘం, న్యూఢిల్లీ దాని కోసం సెక్షన్ 29A కింద రాజకీయ పార్టీగా నమోదు ప్రజాప్రాతినిధ్య చట్టం 1951- పేరు/చిరునామా
పార్టీ ఆఫీస్ బేరర్లు ఇలా ఉన్నారు:
**అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు** R/o H.No. 1/15, ఎస్సీ కాలనీ, కరివేముల గ్రామం, దేవనకొండ మండలం, కర్నూలు జిల్లా- 518465, ఆంధ్ర ప్రదేశ్
ఉపాధ్యక్షుడు - **బంగి భరత్ రాజ్ కుమార్** R/o డోర్ నెం 23-196 కార్వన్‌పేట్, ఆదోని, కర్నూలు జిల్లా-518465, ఆంధ్రప్రదేశ్
ప్రధాన కార్యదర్శి- **ఎం. అనిల్ కుమార్ మునగాల**, R/o 51-980-22 ఇందిరాగాంధీ నగర్, కర్నూలు, కర్నూలు జిల్లా- 518004, ఆంధ్రప్రదేశ్
జాయింట్ సెక్రటరీ- **మాల నాగేంద్ర కుమార్** R/o 1/42 SC కాలనీ, ఖైరుప్పల, ఆస్పరి మండలం, కర్నూలు జిల్లా-518004, ఆంధ్రప్రదేశ్
కోశాధికారి - **కె.జాన్హవి విపంచి** R/o 87-950-6 టెలికాం నగర్, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా- 518002, ఆంధ్రప్రదేశ్
**దక్షిణ భారతీయ సెక్యులర్ పార్టీ** రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా అభ్యంతరం ఉంటే, వారు తమ అభ్యంతరాలను 30 రోజులలోపు సెక్రటరీ (రాజకీయ పార్టీ), భారత ఎన్నికల సంఘం, నిర్వాచన్ సదన్, అశోక్ రోడ్, న్యూఢిల్లీ - 110001 అనే చిరునామాకు పంపవచ్చు. ఈ నోటీసు

# వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి..

### -ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



కొండపాక(కుకునూరు పల్లి)/వుదయం:బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కోల ఆంజనేయులు గార్డెన్ లో పిఏసిఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల పాలనలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో తుంగలో తొక్కిందన్నారు.రాష్ట్రంలో గెలిచిన నాలుగు నెలల లోని కాంగ్రెస్ నాయకులు ఒంటెద్దు పోకడకుపోతున్నారని విమర్శించారు. మరోవైపు కేంద్రంలో ప్రధాని మోడీ రూ 1,15 లక్షల అప్పు తెచ్చి ప్రజలందరికీ ముప్పు తయారు చేసి పెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరంలో చిన్న సమస్యను వార్డు పెట్టుకొని రైతుల పొట్ట కొట్టేందుకు లక్షల ఎకరాల పంటను ఎండబెట్టారన్నారు. ఈనెల 11న కుకునూరుపల్లి మండల కేంద్రంలోని కోల ఆంజనేయులు గార్డెన్ లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ఆగడాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పాల్గొంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్, నాయకులు కందూరి ఐలయ్య, భగవాన్,లక్ష్మణ్ రాజు,ఐలయ్య,పలు గ్రామాల తాజా మాజీ సర్పంచులు, బారాస పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉచిత శిక్షణ తరగతులు.!

హనుమకొండ, ఏప్రిల్ 7(వుదయం ప్రతినిధి) : సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం సికెఎం కాలేజీ సమీపంలో గల ప్రభుత్వ పాఠశాలలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందించి, చిత్రకళ పట్ల ఆసక్తి, అభిరుచి గల చిన్నారులను ప్రోత్సహించే దిశగా వారికి వచ్చే విద్యా సంవత్సరం నుండి వారానికి రెండు ఉచిత శిక్షణ తరగతులు తమ సంస్థ తరపున నిర్వహిస్తానని అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల పాఠశాల చిన్నారులకు హామీ ఇచ్చారు. చదువే కాకుండా ఇతర రంగాలలో ఆసక్తి ఉన్న వాటిని అభ్యసించే దిశగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని తెలిపారు. మే 1 నుండి 21 వరకు నిర్వహించే వేసవి డ్రాయింగ్ శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయురాళ్లు, ఉపాద్యాయుడు టీ వి అశోక్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు .

### -మున్సిపల్ కమిషనర్ కే రాజశేఖర్.

లక్షెట్టిపేట ఏప్రిల్ 8: (వుదయం విలేఖరి): త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం మున్సిపాలిటీలో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేయడం జరిగింది అని మున్సిపల్ కమిషనర్ కే రాజశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ మాట్లాడుతూ..... మున్సిపాలిటీలో త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నీటి సమస్యలు తలెత్తినప్పుడు వర్క్ ఇన్స్పెక్టర్ పాదం ప్రమోద్, సెల్ నెంబర్ 9032816075, పెండం రవీందర్ వాటర్ సప్లై సెల్ నెంబర్ 986656 1838, మినుముల వెంకటేష్, వాటర్ సప్లై సెల్ నెంబర్ 9550897208, మ్యాదరి కోటయ్య ఉత్కూర్ వాటర్ సప్లై సెల్ నెంబర్9848860386, చిప్పకుర్తి మోహన్ వాటర్ సప్లై ఊట్కూరు సెల్ నెంబర్,8008485676, కోడి ఏసుదాసు వాటర్ సప్లై మోదుల సెల్ నెంబర్,9381441566, గారి పల్లి సత్తయ్య వాటర్ సప్లై ఇటిక్యాల సెల్ నెంబర్,9704935297పైన తెలిపిన నెంబర్లను సంప్రదించినచో మీ సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# బానోత్ రవి చందర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### మెడికో వ్యవస్థాపక అధ్యక్షులు కొలిపాక వెంకటస్వామి

హనుమకొండ, ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి) :



ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ నేత బానోత్ రవి చందర్ ఆదివారం ములుగు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జగదీశ్ ను మాటల్లో రాయలేని బాషా తో దుర్భాషలాడడం ఆక్షేపణీయమని, ఒక నాయకుడు మాట్లాడాల్సిన వాడాల్సిన భాష ఒక అధికారితో ఇలా ఉండడం బాధాకరమని మెడికో (మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్స్ ఆఫ్ ఇండియన్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్) వ్యవస్థాపక అధ్యక్షులు కొలిపాక వెంకటస్వామి ఒక ప్రకటన లో ఖండించారు. 24 గంటల ఏరియా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో వున్నప్పటికి సూపరింటెండెంట్ ఫోన్ ఎత్తలేదని చిన్న కారణం తో బూతులు తిట్టడం వైద్యులను వైద్య వ్యవస్థను అవమానించినట్లేనని, రవిచందర్ వెంటనే బేషరతు గా క్షమాపణ చెప్పాలని, లేకుంటే వైద్య సేవలు స్థంబింప చేస్తామని ఈ సందర్భంగా కొలిపాక వెంకటస్వామి హెచ్చరించారు.

# రబింద్ర ఉన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు



ముధోల్, ఏప్రిల్8 (వుదయం ప్రతినిధి)ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర ఉన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలను మామిడి తోరణాలు పెట్టి, ముగ్గులు వేసి పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దారు. పాఠశాల ప్రిన్సిపాల్ అసం వార్ సాయినాథ్ మాట్లాడుతూ.. ఉగాది అనేది సనాతన ధర్మం, యొక్క నూతన సంవత్సరమని ఉగాది వేరే వేరే రాష్ట్రాల్లో వేరువేరుగా జరుపుకుంటారని, ఆరు రుచులతో కూడిన పచ్చడిని తాగుతారని ఇది జీవితంలో జరిగే అన్నింటిని సమానంగా స్వీకరించాలని సందేశాన్ని ఇస్తుందని అన్నారు. ఈరోజు ప్రజలంతా మంగళ స్నానాలు ఆచరించి దైవ దర్శనాలు చేస్తారని, సాత్విక ఆహారాన్ని స్వీకరిస్తారని, పంచాంగం చేస్తారని అన్నారు. జనవరి1మన సంస్కృతి కాదని దానిని గౌరవించి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఉగాది పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, చైర్మన్ భీం రావు దేశాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే ప్రశ్నించే అధికారం ప్రజలకు లేదా?

### ఐహెచ్అర్ఏ ఆంధ్రప్రదేశ్ సివిల్ రైట్స్ చేర్మెన్ కరణం తిరుపతి నాయుడు

గుంటూరు ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీఏవరైనా తప్పు చేస్తే ప్రశ్నించే అధికారం ప్రతి ఒక్కరికి ఉందని,ఇదిరాజ్యాంగం కల్పించిన హక్కని ఐహెచ్అర్ఏ ఆంధ్రప్రదేశ్ సివిల్ రైట్స్ చేర్మెన్ కరణం తిరుపతి నాయుడు అన్నారు. తప్పు చేస్తే ఐఏ ఎన్, ఐపీఎన్ అధికారు లను నిలదీయకూడదా? ప్రతిపక్షం. మీడియా ప్రశ్నించకూడదా' అని యన ప్రశ్నించారు. కొద్ది మంది ఐఏ ఎస్,

ఐపీఎస్ అధికారులు తప్పుచేస్తే వారి తప్పులను కప్పి పుచ్చుకోడానికి పోలీసు అధికారుల సంఘం తరఫున ఎన్నికల సంఘానికి ప్రతిపక్షాలు, మీడియాపై ఫిర్యాదు చేయడాన్ని తిరుపతి నాయుడు తప్పు బట్టారు.'ఎన్నికల సంఘమే 9 మంది ఐఏఎస్, ఐపీఎస్ అది కారులను ఎందుకు బదిలీ చేసిందని ప్రశ్నించారు. పల్నాడు, ప్రకాశం. చిత్తూరు ఎస్పీలు ఏం చేశారో ఎవరికీ తెలియదా? గన్నవరంలో తెదేపా కార్యాలయంపై దాడి చేసినాక్ వైనాన్ని పోలిసుల వైఫల్యాన్ని ప్రధాని సభలో దేశమంతా చూసారన్నారు.

ఏం ఆధారాలు లేకుండా పత్రికలూ వార్తలు రాశాయి? ఏవరైనా ఏ ఆధారాలు లేకుండా పిర్యాదులు చేస్తారా అని ప్రశ్నించారు. చిలకలూరిపేటలో ప్రధాని సభలో జనాన్ని నియంత్రించడంలో పోలీను అధికారులు విఫలం కాలేదా? సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మైకు ముందుకొచ్చి జనాన్ని నియంత్రించాలేదా? అక్కడున్న ఐపీఎస్ల ఘనత దేశం అంతా చూడలేదా? ప్రధానమంత్రి



ప్రసంగానికే ఇబ్బందులు కలిగితే మీ అధికారులు ఏం చేస్తున్నారు? సాక్షాత్తూ ఎస్పీజీ, జడ్ ప్లస్ కేట గిరీ భద్రత ఉన్న ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు వేదికపై ఉన్న సభలో ఎలాంటి చర్యలు తెసుకున్నారని ప్రశ్నించారు.

అమరావతి పర్య టనకు వెళ్లిన చంద్రబాబుపై కర్రలు, రాళ్లు విసిరితే మీ డీజీపీ భావప్రకటనా స్వేచ్ఛ అనలేదా? రాజమహేంద్ర వరంలో వరప్రసాద్ పోలీస్ స్టేషన్లోనే శిరోముండనం చేయలేదా? గంజాయి, డ్రగ్స్తో ఆంధ్రప్రదేశ్ నంబర్వన్ అవుతుంటే.. చిత్తూరులో చెక్పోస్టు వద్ద కాపలాగా ఉన్న కానిస్టేబుల్ను ఎర్రచందనం మాఫియా లారీతో ఢీకొట్టి చంపేస్తే మీరేం చేశారు? తీసుకోవాలో మీ డీజీపీకి నిఘా విభాగం అదనపు డైరెక్టర్ జనరల్కు తెలియదా? ప్రధాని సభలో భద్రతా వైఫల్యంపై ఎవరూ ప్రశ్నించకూడదా? మీ కమిషనరేట్ పరిధిలోని నందిగామలో తెలుగుదేశం కార్యకర్తలపై వైకాపా ఎమ్మెల్యే జగన్మోహన్, ఎమ్మెల్సీ అరుదు మార్ వారి అనుచరులు ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేసి చంపబోతే సెక్షన్ 307 కింద కేసులు పెట్టకుండా స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపలేదా? ఇలాంటి ఐఏఎస్, ఐపీఎస్ అధికా రుల ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా జరగవనే బయన్దోలన ప్రజల్లో నలకొందని తిరుపతి నాయుడు పేర్కొన్నారు.

# వెటర్నరీ వైద్యుడు గుండెపోటుతో మృతి

రాయపర్తి ఏప్రిల్ 8(వుదయం ప్రతినిధి):గుండె పోటుతో వెటర్నరీ వైద్యుడు మృతి వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన జినుగు శ్రీధర్ రెడ్డి (35) సోమవారం ఉదయం ములుగు జిల్లా అడవి మల్లంపల్లిలో విధులు నిర్వర్తిస్తున్నఆకస్మాతుగా గుండె పోటుతోమృతిచెందడంతోగ్రామంలోవిషాదఛాయాలుఅలుముకున్నాయి మృతునికి ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు.



# శ్రీ నాగభూషణ విద్యాలయం లో అంగరంగ వైభవంగా ముందస్తు ఉగాది వేడుకలు



బాసర,ఏప్రిల్ 08 ( వుదయం ప్రతినిధి) బాసర మండల కేంద్రంలోని స్థానిక శ్రీ నాగభూషణ విద్యాలయం లో సోమవారం రోజు ముందస్తు ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే బాబురావు మట్టితో తయారు చేసిన శివలింగానికి అర్చకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపి వేడుకలు ప్రారంభించారు. సుమారు ఒక గంట పాటు పూజను నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యాలయ ఉపాధ్యాయులు రవికుమార్ విద్యార్థులందరికీ ఉగాది పండుగ విశిష్టతను వివరించడం జరిగింది. బోర్డ్ పైన నవగ్రహాల పేర్లతో మొదలుకొని తెలుగు నెలలు, ఋతువులు,27 నక్షత్రాల పేర్ల వరకు అన్నిటి గురించి విద్యార్థులకు వివరించారు. తదనంతరం విద్యార్థులకు ప్రసాద వితరణ తో పాటు ఉగాది రోజున మనం ప్రత్యేకంగా తయారు చేసుకునే ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఆ తరువాత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను మరియు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే బాబురావు, వైస్ ప్రిన్సిపల్ సులోచన, వేద పండితులు చంద్రశేఖర్ మరియు రవికుమార్, ఉపాధ్యాయులు కిషన్, గోపాల్, నర్సింగరావు, రాజేశ్వర్, రాజేందర్,మహేష్, మహేందర్, నరేష్, కే నరేష్, శరత్, సాయినాథ్,సందీప్, ఎస్ సందీప్, సంతోష్, నవీన్, ఎం నవీన్, శ్రీనివాస్ , అర్చన, సంతోషం, రజిత, విమలత, మౌనిక, కీర్తి, వింధ్య, రాధిక, సంగీత, కవిత,కావేరి,దివ్య,గంగాలక్ష్మి,నస్రీన్,అర్చన మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 14 న భీమ్ యాత్ర ను విజయవంతం చేద్దాం

### - భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం - బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): భువనగిరి మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామం,రామచంద్రపురం, చందుపట్ల మరియు కూనూర్ గ్రామలలో ఈ నెల 14 న నిర్వహించబోయి భీమ్ యాత్రను విజయవంతం చెయ్యాలనీ మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టరును బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7 నుండి 14 వ తేదీ వరకు అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే మహనీయుల జయంతి కార్యక్రమలను విజయవంతం చేసి ప్రతి ఒక్కరికి అంబేద్కర్ జీవిత చరిత్ర తెలుసుకోవాలి ప్రతి ఒక్కరి ఇంట్లో భారత రాజ్యాంగం పుస్తకం ఉండాలి చదవాలని కోరారు కేంద్రంలో రాజ్యాంగని మార్చాలని ఒకపక్క ప్రయత్నం, అందులో భాగంగా ప్రభుత్వ వ్యవస్థలు నిర్వీర్యం చేస్తూ ప్రవేట్ ప్రోత్సాహం కాబట్టి మనం ఐక్యమత్యంతో ముందుకు పోయి



రాజ్యాంగాన్ని పరిరక్షణ చేసుకోవాల్సిన బాధ్యత మన యువత మీద ఉన్నది ఈ నెల 14న జరుగుతున్న భీమ్ యాత్ర లో ప్రతి ఒక్కరు పాల్గొని మన శక్తి ప్రదర్శన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. %బాహ ర్% మైనార్టీ మనమంతా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పాశం శివానంద్ ఎంపీటీసీ,సిలివేరు మధు, ఇటికల దేవేందర్, ఇరుపాక నరసింహ, బర్రె నరేష్, సిలివేరు యేసు, సిరిపంగా చందు, ఎదమపెంటయ్య, బుగ్గ దేవేందర్, సిలువేరు నర్సింగరావు, జంగయ్య బాలరాజ్, బిక్షపతి, శ్రీను, సాయిలు జమ్మయ్య, బిక్షపతి, బాలరాజ్, అశోక్, సంజీవ, రంజిత్, రాము, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడండి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పనుల పరిశీలన

కరీంనగర్ జిల్లా,ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ పట్టణంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని ఉజ్వల పార్కు సమీపంలో మంచినీటి పంపింగ్ వ్యవస్థ, కొత్తగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులను తాగునీటికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కరీంనగర్లో తాగునీటి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా.. ఎప్పుడెప్పుడు నీటిని సరఫరా చేస్తున్నారు.. ఎంత పరిమాణంలో ఇస్తున్నారు.. అని కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్లో తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు అధికారు లు అదనంగా ఒక మోటార్ ను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఇందుకోసం కొత్తగా ఒక ట్రాన్స్ఫార్మర్ ను సైతం ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి ఆటంకం లేకుండా తాగునీటిని సరఫరా చేయాలని మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. కరీంనగర్లో తాగునీటికి కొద్ది నెలల వరకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. ఎల్ఎండీ రిజర్వాయర్లో ప్రస్తుతం ఎన్ని టీఎంసీల నీరు ఉందని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ ఈఈ బీ మహేందర్, డీఈ లచ్చిరెడ్డి, ఏఈ గట్టు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# భార్య రూ. 150 ఇవ్వలేదని భర్త బలవన్మరణం

మేడ్చల్, ,ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): భార్యను రూ. 150 అడిగితే ఇవ్వలేదని మనస్తాపానికి గురైన భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

శామీర్ పేట్ పోలీసుల కథనం ప్రకారం. ఒడిశాకు చెందిన దీంటు సాహూ(24), బిష్టు సాహక్ దంపతులు బతుకుదెరువుకు శామీర్ పేట్ మండలం మజీద్పూర్ కు వలస వచ్చారు. తనకు డబ్బు ఇవ్వాలని భార్యతో గొడవ పడగా ఆమె నిరాకరించింది. మనస్తాపానికి గురై అతడు ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని భార్య చీరతో ఫ్యాన్ కు ఉరేసుకున్నాడు.

# కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర

రాయపర్తి ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర సొసైటీ సీఈఓ సోమిరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర, ఊకల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని సొసైటీ సీఈఓ సోమిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి సొసైటీ సీఈవో సోమిరెడ్డి మాట్లాడుతూ రైతులు ఇసుక, మట్టి, తాలు లేకుండా నాణ్యత గల ధాన్యాన్ని తీసుకొని వచ్చి



నిర్వాహకులకు సహకరించాలని సూచించారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా సహకార సంఘం ఆదేశానుసారం మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కుందూరు రామచంద్ర రెడ్డి, రాజిరెడ్డి, రాజు, బొమ్మర శ్రీను, మంద కుమార్ పాపిడికాయాల ఎల్లయ్య, సొసైటీ కంప్యూటర్ ఆపరేటర్ అయిత మల్లేష్, సిబ్బంది రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు భారతీయ సంస్కృతికి ప్రతీకలు

**పాఠశాల ప్రిన్సిపాల్ జారికోటే బాబురావు**

**శ్రీ నాగభూషణ విద్యాలయంలో ముందస్తు ఉగాది వేడుకలు**







ముధోల్, ఏప్రిల్8 (వుదయం ప్రతినిధి) పండుగలు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని శ్రీ నాగభూషణ విద్యాలయం పాఠశాల ప్రిన్సిపాల్ బాబూరావు జారికోటే అన్నారు. బాసరలోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయ వస్త్రాలను ధరించి, ఉగాది పండుగ విశిష్టతను తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ బాబు రావు, ఉపాధ్యాయులు సైతం తెలుగుదనము ఉట్టిపడేలా పంచెకట్టులతో, ఉపాధ్యాయునిలు చీరకట్టులతో ఉత్సవాల్లో పాల్గొన్నారు. వేదిక అలంకరణలు తెలుగు సంవత్సరాది ఉగాది శోభను తలపింపజేశాయి. పాఠశాలను మామిడి, వేప ఆకులతో అలంకరించి పండుగ వాతావరణం నెలకొంది. ప్రిన్సిపాల్ బాబు రావు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలుగు పండుగలలో ఉగాది పండుగ మొదటిదని, తెలుగు సంవత్సరం మొదలయ్యేది ఈ ఉగాది పండుగ రోజు నుండే అని పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రహాలు, రోజులు, తిథులు, పక్ష్యాలు, తెలుగు నెలలు, ఋతువులు, షడ్రుచులు, నక్షత్రాలు తదితర అంశాలతో వివరాలు పాఠశాల నోటీస్ బోర్డులో ప్రదర్శించారు.

పాఠశాలలో షడ్రుచులు గల ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు సాంప్రదాయ నృత్య పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన పేట పోలీసులు అభినందించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్




నారాయణపేట జిల్లా ఏప్రిల్ 08( వుదయం ప్రతినిధి) నారాయణ పేట లోని ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల గల మేకల మండి దగ్గర జరిగిన హత్య కేసును నారాయణపేట పోలీసులు నాలుగు రోజులలో చేదించి నిందితుని పట్టుకున్నట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.గుర్తుతెలియని వ్యక్తి ని ఎవరో చంపి కాలపెట్టారని తెలియగా అట్టి శవాన్ని చూడడానికి వచ్చిన ఫిర్యాదుదారు దానిని తన తమ్ముడైన దాసరి మారుతి శవంగా గుర్తించి అట్టి తన తమ్ముడిని చంపిన వ్యక్తులపై తగుచర్య తీసుకోమని నారాయణపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. నారాయణపేట డిఎస్పి లింగయ్య ఆధ్వర్యంలో నారాయణపేట సీఐ కె శివశంకర్ వారి సిబ్బందితో విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. విచారణలో దాసరి మారుతిని ఉప్పరి నర్సింహులు అలియాస్ నజీర్ అనే వ్యక్తి చంపినట్లు విచారణలో తేలింది .నిందితునికి తల్లిదండ్రులు తోబుట్టువులు ఎవరూ లేరని, చిన్నతనంలోనే తండ్రి మరణించగా గత కొద్దికాలం తల్లి కూడా మరణించినట్లు ఆయన తెలిపారు. ఇతను జల్సాలకు అలవాటు పడి, దొంగతనాలు చేసి జైలుకు కూడా వెళ్లి వచ్చినట్లు ఆయన తెలిపారు.ఇతనిపై నారాయనపేట పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ కూడా ఉంది అన్నారు. నేరస్థుడు మృతుడు ఈనెల తేదీ 4 సాయంత్రం 11 గంటల తర్వాత తాగిన దగ్గర అయిన గొడవలో మృతుడు నిందితుని వద్దన ఉన్న కొంత పైకము మద్యమును గుంజుకొనుటకు ప్రయత్నించగా ఇద్దరి మధ్య గొడవ జరిగినట్లు నిందితుడు తెలిపాడు. గొడవతో కోపద్రికుడైన నిందితుడు మృతుడు అయిన దాసరి మారుతిని ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల ఉన్న మేకల మండి దగ్గరికి తీసుకెళ్లి రాయితో బలంగా తలపై కొట్టి చంపినట్లు పోలీసుల విచారణలో తేలింది. నింధితుడు నజీర్ చొక్కా పై రక్తపు మరకలు ఎక్కువగా పడటంతో దానిని అక్కడే మృతదేహం పై పడవేసి తన దగ్గర అగ్గిపెట్టెతో నిప్పంటిచ్చినట్లు తెలిపారు.

ఆ తర్వాత కేవలం ప్యాంటు తోనే తన ఇంటికి వెళ్లిపోయినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుని పట్టుకున్నాక అతని ఇంటి వద్ద నుండి హత్య చేసిన రోజు అతను వేసుకున్న రక్తపు మరకలు కలిగిన ప్యాంట్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇట్టి కేసు ను చేదించడం లో కృషి చేసిన సిబ్బందిని ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించారు.

# హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో.. ఈనెల 26, 27 తేదీలలో రెన్యూఎక్స్ ఎక్స్‌పో

హైదరాబాద్,ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి): హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో.. ఈనెల 26, 27 తేదీలలో రెన్యూఎక్స్ ఎక్స్‌పో – 150 పైగా ఎగ్జిబిటర్ల రాక – 180 పైగా బ్రాండ్ల ప్రదర్శన హైదరాబాద్, ఏప్రిల్ 8, 2024: భారత్‌లో ప్రముఖ బీ2బీ ఎగ్జిబిషన్స్ ఆర్గనైజర్ ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27వ తేదీలలో అతిపెద్ద ఎక్స్‌పో 'రెన్యూఎక్స్ 2024' హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో నిర్వహించనున్నట్లు ఇన్‌ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ (భారత్) యోగేష్ ముద్రాస్ తెలిపారు. దక్షిణాదిలో పునరుత్పాదక ఇంధనం ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ కోసం ఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నామని, ఇది ఎనిమిదో ఎడిషన్ అని పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పో ఆర్కిటెక్ట్‌లు, రియల్ ఎస్టేట్ డెవలపర్‌లు, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులు, ఫెసిలిటీ మేనేజర్‌లు, ఎనర్జీ కన్సల్టెంట్‌లు, ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్‌లు, ఈపీసీలు, డిస్ట్రిబ్యూటర్లు, డీలర్‌లు, సిస్టమ్ ఇన్‌స్టాలర్‌లు, ఇంటిగ్రేటర్లు, రెగ్యులేటరీ బాడీలు, మునిసిపాలిటీలు, స్థానిక అధికారులు తదితర విభిన్న ప్రేక్షకులను ఆకర్షిస్తుందని తెలిపారు. 'రెన్యూఎక్స్ 2024' వివిధ అవకాశాలు, వ్యాపార సంబంధాలకు ఒక గేట్‌వే అన్నారు. గత ఏడాది ఈవెంట్ సక్సెస్ ను బట్టి.. ఈ ఏడాది 5500 మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. 150 పైగా దేశ, విదేశీ ఎగ్జిబిటర్‌లు వస్తారన్నారు. చైనీస్ కంపెనీలు తమ ఇండియా ఆపరేషన్ టీమ్ ద్వారా హాజరవుతాయన్నారు. ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్, వారీ ఎనర్జీస్, గోల్డి సోలార్, విక్రమ్ సోలార్, గౌతమ్ సోలార్, స్వెలెక్ట్ ఎనర్జీ, ఎమ్మెవీ సోలార్, జింకో సోలార్, రేజోన్ సోలార్, ఎస్ఎంఏ సోలార్, గ్రూ ఎనర్జీ, క్రెడెన్స్ సోలార్, పహల్ సోలార్, వంటి అగ్రశ్రేణి సంస్థలు కలవన్నారు. ఇవ్వో సోలార్, ఐకాన్ సోలార్, ఎంపీఎల్ గ్రూప్, లూమినస్ పవర్ టెక్నాలజీస్, మైక్రోటెక్ , లివ్‌గార్డ్ సోలార్, డియె ఇన్వర్టర్, వాలెయో ప్రొడక్ట్స్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్, పాలీక్యాబ్, ఇంపల్స్ గ్రీన్ ఎనర్జీ ఇంకా చాలా ఉన్నాయన్నారు. ఫోటోవోల్టాయిక్ మాడ్యూల్స్, హైబ్రిడ్ సిస్టమ్స్, ఇన్వర్టర్లు, ఛార్జ్ కంట్రోలర్లు, బ్యాటరీలు, సోలార్ వాటర్ హీటర్లు, కూలింగ్ సిస్టమ్‌లు, సోలార్ పంపులు, టెస్టింగ్, మానిటరింగ్ సిస్టమ్‌లు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్‌లు, విండ్–సోలార్ హైబ్రిడ్ తదితర ఉత్పత్తులు, సేవలతో 180 బ్రాండ్ల విస్తృత శ్రేణి ప్రదర్శన ఉంటుందన్నారు. పవర్ సిస్టమ్ ఇంటిగ్రేటర్లు, ఈవీ, ఛార్జింగ్ ఇన్‌ఫ్రా, అసెంబ్లర్‌లు, ఈపీసీ ప్లేయర్‌లు కూడా ఉన్నాయన్నారు. ఈ దశాబ్దం చివరి నాటికి 45 శాతం కంటే తక్కువ కార్బన్ తీవ్రతను తగ్గించడం, 2070 నాటికి సున్నా కార్బన్ ఉద్గారాలను సాధించడం కోసం భారతదేశం నిబద్ధతతో ఉందన్నారు. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణంలో కార్బన్ రహిత వృద్ధి ఆవశ్యకత ఎంతైనా అవసరమన్నారు.

# తెలంగాణలో సామాజిక న్యాయం ఏది రాహుల్ జీ .!

**బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ , అధ్యక్షులు**



హైదరాబాద్ ఏప్రిల్ 8: దేశ మహిళలను రైతులను యువతను కార్మికులను ఆర్థికంగా ప్రోత్సహించడానికి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఈ వర్గాలకు పెద్దపీట వేయడాన్ని సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ తెలిపారు. ఇదే తరుణంలో రాష్ట్రంలో బీసీలకు కొనసాగుతున్న సామాజిక రాజకీయ అన్యాయాన్ని ట్విట్టర్ వేదికగా దాసు సురేష్ ఉటంకించారు..77 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో నేటికి న్యాయ,మీడియా వ్యవస్థ,వ్యాపార పారిశ్రామిక రంగాలలో 50% పైనున్న బీసీలు కనీసం 10% వాటానైనా అందుకోలేక పోవడానికి కారణం ఎవరని ప్రశ్నించారు..కులగణన ద్వారా దేశపు ఎక్సురే అవసరమేననీ అయితే తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే ద్వారా ఈ ప్రక్రియ ఇక్కడ పూర్తయినప్పటికీ అందుకు తదనుగుణంగా రేవంత్ సర్కారు నిర్ణయాలు చేపట్టకుండా బీసీ ఎస్సీ అదివాసీ మైనార్టీ వర్గాలను విస్మరించడం దేనికి నిదర్శనమన్నారు.ఉదయపూర్ డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా ప్రతి పార్లమెంటు నియోజకవర్గం లో రెండు అసెంబ్లీ సీట్లను బీసీలకు కేటాయిస్తామన్న కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదన తెలంగాణలో ఎందుకు అమలుకు నోచుకోలేదో తెలపాలన్నారు . కాంగ్రెస్ పార్టీలో బీసీల నాయకత్వం కరువైనట్టుగా ఇతర పార్టీ నాయకులను అరువు తెచ్చుకొని వారికి పార్లమెంటు ఎన్నికలలో సీట్లు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీలోని బీసీలను అవమానించడమే అన్నారు.ఇతర ప్రధాన పార్టీలు కనీసం ఐదారు స్థానాలు బీసీలకు కేటాయిస్తుండగా కాంగ్రెస్ మాత్రం 3 టికెట్లకే బీసీలను పరిమితం చేయడం బీసీలను అవమానించడమేనన్నారు..తెలంగాణ ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని అందుకు తదనుగుణంగా రాష్ట్రాన్ని ప్రసాదించిన కాంగ్రెస్ పార్టీకి, సోనియాగాంధీకి తెలంగాణ ప్రాంతపు ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలియజేశారు అయితే కాళేశ్వరం ప్రాజెక్టులో అగ్రవర్ణాలకు చెందిన అవినీతి తిమింగలాలను వదిలేసి టాస్క్ ఫోర్సు ఏసీబీ పేరుతో పేద బలహీన వర్గాలకు చెందిన ఉద్యోగులపై చర్యలకు ఒడిగట్టడం, వారిని అరెస్టు చేయడం ఏ విధంగా సహేతుకమని ప్రశ్నించారు.

. ముఖ్యమంత్రి కార్యాలయం మొత్తం అగ్రవర్ణాలతో నిండి కేవలం ఒకే ఒక్క బీసీ ఎస్సీ అధికారికి మాత్రమే అవకాశం ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.. ముఖ్యమైన కార్పొరేషన్ పదవులన్నీ అగ్రవర్ణాలకు కేటాయిస్తున్న రేవంత్ సర్కార్ తెలంగాణలో సామాజిక న్యాయాన్ని ఎలా అమలు చేస్తుందో తెలుపాలన్నారు.. ఈ అంశాలపై సంపూర్ణ వివరణ ఇచ్చిన తర్వాతనే తెలంగాణలో కాంగ్రెస్ బీసీల ఓట్లు అభ్యర్థించాలని డిమాండ్ చేసారు..

# క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచి జరగాలి.

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి**

**పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**శీనన్న చేతుల మీదుగా ధూప దీప నివేదన అర్చక సంఘ పంచాంగం ఆవిష్కరణ**

**అర్చకుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ**



ఖమ్మం ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): తెలుగువారి కొత్త ఏడాది అయిన శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచి జరగాలని, రాష్ట్రంతో పాటు దేశం మంచి దిశగా పయనించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మంలోని ఎస్సార్ కన్వెన్షన్ లో జిల్లా ధూప, దీప నివేదన అర్చక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ క్రోధి నామ సంవత్సర నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. శ్రీ క్రోధి ఏడాది రౌద్రావతారంలో ఉంటుందని పండితులు చెబుతున్నారని.. చల్లగా సాగాలని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నానని అన్నారు.

ఓసమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి.. హైదరాబాదులో అర్చకులతో సమావేశం నిర్వహించి ప్రధాన సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భగవంతుడికి, భక్తుడికి అనుసంధానకర్తగా ఉండే అర్చకులకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకుంటామని అభయం ఇచ్చారు. అందరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అర్చకులు మంత్రి పొంగులేటిని సత్కరించారు.

లిఈ కార్యక్రమంలో..:లి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, ధూప, దీప నివేదన అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, కార్యదర్శి అన్నావజ్ఝుల ప్రసాద శర్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నం బొట్ల ఫణి కుమార శర్మ, కురుమేటి రామకృష్ణ శాస్త్రి, ఇంగువ సంగమేశ్వర శర్మ, నందుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని అవమానించిన సీఎంపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 08( వుదయం ప్రతినిధి) కేంద్ర మంత్రి,బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి నీ వ్యక్తిగతంగా అవమానించినందుకు రాష్ట్ర సిఎం.రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు.సిఎం.రేవంత్ రెడ్డి దురహంకారంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నీ ఏమి చేశారని ఏ మొఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని వ్యక్తిగతంగా దూషించడం ఎన్నికల ప్రవర్తనకు వ్యతిరేకమని పేర్కొన్నారు

.వెంటనే సిఎం రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరారు.ఫిర్యాదు చేసిన వారిలో బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,న్యాయవాదులు మదన్,నర్సింహులు ఉన్నారు.

# పాము కాటుతో మహిళ మృతి



తిరుపతి జిల్లా, చంద్రగిరి, యర్రవారిపాళెం, ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి): మండలంలోని నెరబైలు గ్రామపంచాయతీ బీసీ కాలనీకి చెందిన కాంత (45) అనే మతిస్థిమితం లేని మహిళ సోమవారం పాముకాటుతో మృతి చెందినట్లు డాక్టర్ కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటిదగ్గర చెట్టు కింద ఎండిన ఆకులు శుభ్రం చేస్తుండగా ఏదో కరిసినట్లు అనిపించిందని ఇంటిలోనే ఉండి సొంత వైద్యం చేసుకున్నది.ఈమె కుటుంబ సభ్యులు ఇంటిలో ఎవరు లేకపోవడంతో పరిస్థితి విషమించడం జరిగింది.స్థానికుల సహాయంతో హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ప్రాథమిక హాస్పిటల్ కి తీసుకురావడంతో వైద్య సిబ్బంది చికిత్స అందించారు.పరిస్థితి మరింత విషమించడంతో 108 ద్వారా తిరుపతికి తరలించే లోపు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# బిజెపి ముఖ్య నేతలను మర్యాదపూర్వకంగా కలిసిన కోడిపెల్లి గోపాల్ రెడ్డి







కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ని కిసాన్ మోర్చా కార్యదర్శి జాతీయ పవర్ గ్రిడ్ డైరెక్టర్ రామ్ నరేష్ తివారిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి

# పర్యాటకులను ఆకట్టుకునేలా ఉజ్వల పార్కును తీర్చిదిద్దండి..

**నిర్వహణపై నిర్లక్ష్యం చేయకండి..**

**గార్డెన్, మొక్కల సంరక్షణపై దృష్టి సారించండి..**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ఉజ్వల పార్కు పరిశీలన**

కరీంనగర్ జిల్లా,ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): పర్యాటకులను ఆకట్టుకునేలా ఉజ్వల పార్కును తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యాటక శాఖ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని ఉజ్వల పార్కును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో కలియ తిరిగారు. ఉజ్వల పార్కు నిర్వహణ తీరు.. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహ్లాదం కోసం వచ్చే పర్యాటకుల కోసం పార్కును అందంగా తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచించారు. పార్కు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని రకాల మొక్కలు, గార్డెన్ సంరక్షణకు కృషి చేయాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యం చేయవద్దని, సెలవు రోజుల్లో పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారని, ఈ మేరకు సిబ్బంది చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆదరణ పెరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు మొక్కలు, ఫౌంటేన్ల వద్ద పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు. వాటర్ షూట్ ను పరిశీలించారు. పార్కులో ఉన్న జగన్నాథ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, పర్యాటక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): లోకసభ ఎన్నికలు సజావు నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఖమ్మం లోకసభ నియోజకవర్గ 7 సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ సహాయక కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ, ఓటర్ నమోదు, ఇవిఎం స్ట్రాంగ్ రూంల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు సబంధించి ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని ముందస్తు చర్యల్లో వేగం పెంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో విఐపి ఓటర్లను మార్క్ చేయాలని, విఐపి ఓటర్ నమోదు జాబితాలో లేనిచో వెంటనే నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా 18 - 19 సంవత్సరాల వయస్సు కలవారు 4 శాతానికి తక్కువ ఉంటే, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నమోదులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ లకు సంబంధించి సామాగ్రి, ఎలక్షన్ కమిషన్ నుండి నామినేషన్ ప్రింటెడ్ పత్రాలు మంగళవారం రానున్నాయని, ఇట్టి బ్లాంక్ నామినేషన్ పత్రాలు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, పోటీచేసే అభ్యర్థి, ప్రపోజర్ల ఓటుహక్కు ఉన్నది లేనిది చూడడం, నామినేషన్ పత్రాల పూరింపు, జతచేయు పత్రాలపై అవగాహన కల్పించడం చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లు, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, ఆబ్సెంటీ ఓటర్లు, 85 సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజేన్లు, దివ్యా%శీ%గులు, ఎస్సెన్షియల్ సర్వేసెస్ లో పనిచేసే వారికి ఫారం 12, 12ఏ లు తీసుకోవాలన్నారు. ఎన్ఐసి పోర్టల్ నుండి ఎవరు, ఎక్కడ పనుచేయుచున్నది నివేదిక తీసుకొని, దాని ప్రకారం చర్యలు చేపట్టారు. గత ఎన్నికలో హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిన వారికి తిరిగి కల్పించాలన్నారు. మే 3 నుండి హెూం ఓటింగ్ చేపట్టనున్నట్లు, దీనికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సెగ్మెంట్లలో ఇవిఎంల భద్రపర్చుటకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్లు భద్రపర్చడానికి మండల స్థాయిలో భద్రతతో కూడిన స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు.



సువిధ అనుమతులు నిర్ణీత కాలవ్యవధిలోగా జారీచేయాలన్నారు. ఈ సమీక్ష లో శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్ గోపాల్, సత్యనారాయణ, మీనన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతిరాలు భౌతిక దేహానికి పూలమాల వేసిన

**- మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి**



రాయపర్తి ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి ) :మండలం పోతిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు ఉడుగుల బిక్షపతి భార్య ఉడుగుల రామాతర అనారోగ్యంతో మరణించగా భౌతిక కాయానికి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి పరామర్శించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఈ రెడ్డీ నర్సింహా రెడ్డీ, ఉల్లెంగల నరసయ్య,మహేందర్, భస్కార్, ఎల్లయ్య , అశోక్,ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి): లోకసభ ఎన్నికల సజావు నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఖమ్మం లోకసభ నియోజకవర్గ 7 సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ సహాయక కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ, ఓటర్ నమోదు, ఇవిఎం స్ట్రాంగ్ రూంల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు సబంధించి ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని ముందస్తు చర్యల్లో వేగం పెంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో విఐపి ఓటర్లను మార్క్ చేయాలని, విఐపి ఓటర్ నమోదు జాబితాలో లేనిచో వెంటనే నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా 18 - 19 సంవత్సరాల వయస్సు కలవారు 4 శాతానికి తక్కువ ఉంటే, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నమోదులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ లకు సంబంధించి సామాగ్రి, ఎలక్షన్ కమిషన్ నుండి నామినేషన్ ప్రింటెడ్ పత్రాలు మంగళవారం రానున్నాయని, ఇట్టి బ్లాంక్ నామినేషన్ పత్రాలు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, పోటీచేసే అభ్యర్థి, ప్రపోజర్ల ఓటుహక్కు ఉన్నది లేనిది చూడడం, నామినేషన్ పత్రాల పూరింపు, జతచేయు పత్రాలపై అవగాహన కల్పించడం చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లు, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, ఆబ్సెంటీ ఓటర్లు, 85 సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజేన్లు, దివ్యా%శీ%గులు, ఎస్సెన్షియల్ సర్వేసెస్ లో పనిచేసే వారికి ఫారం 12, 12ఏ లు తీసుకోవాలన్నారు. ఎన్ఐసి పోర్టల్ నుండి ఎవరు, ఎక్కడ పనుచేయుచున్నది నివేదిక తీసుకొని, దాని ప్రకారం చర్యలు చేపట్టారు. గత ఎన్నికలో హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిన వారికి తిరిగి కల్పించాలన్నారు. మే 3 నుండి హెూం ఓటింగ్ చేపట్టనున్నట్లు, దీనికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సెగ్మెంట్లలో ఇవిఎంల భద్రపర్చుటకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్లు భద్రపర్చడానికి మండల స్థాయిలో భద్రతతో కూడిన స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. సువిధ అనుమతులు నిర్ణీత కాలవ్యవధిలోగా జారీచేయాలన్నారు. ఈ సమీక్ష లో శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్ గోపాల్, సత్యనారాయణ, మీనన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం హైవే పై ట్రాఫిక్ సమస్య పరిష్కారం ఎప్పుడు..?

**- రోడ్డు పక్కన పార్కింగ్ స్థలాలు కబ్జా..?**

**- రోడ్డుపై ప్రయాణించే వాహనదారుల ఇక్కట్లు..?**





బయ్యారం:(వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 8: బయ్యారం%--%మహబూబాబాద్ ప్రధాన రహదారి ప్రయాణం చేయాలంటే రోడ్డు పక్కన పుట్ పాత్ స్థలాలు ఆక్రమించి,చిరు వ్యాపారుల నుండి శాశ్వత నిర్మాణాలు ఏర్పరచుకొని వ్యాపారాలు చేస్తున్న షాపు యజమానులు రోజు వారి కిరాయిలు వసూళ్లు చేస్తూ రోడ్డు పై ప్రయాణించే వాహనాలు పార్కింగ్ చేయాలంటే రోడ్డుపై తమ వాహనాలు ఆపాల్సిన దుస్థితి నేకొంది. బయ్యారం మండల కేంద్రం ఎప్పుడు రద్దిగా ఉండే రోడ్డు ఇరువైపుల ఫుట్ పాత్ లేకుండా రోడ్డు అంచుల వరకు చిల్లర దుకాణాలు వ్యాపారం సాగిస్తున్నాయి.దూరప్రాంతాల నుండి వచ్చే పోయే వాహనాలు ఏదైన పని ఉండి వాహనం పార్కింగ్ చేద్దామన్నా అక్కడ ఖాళీ జాగా కనపడదు. మండలకేంద్రానికి చుట్టు పక్కల గ్రామాలవారు అనేక పనుల మీద వచ్చి వెళ్లడం పరిపాటిగా మారింది,టు వీలర్ ఇతర వాహనాలు రోడ్డు పైనే పార్కింగ్ చేయవల్సి వస్తుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు,ఎదురెదురుగా వచ్చే వాహనాలకు దారి ఇవ్వాలంటే వాహనచోదకులకు ప్రమాదకరంగా మారిందని తెలుస్తుంది.80ఫీట్ల రోడ్డు,20 ఫీట్లే దర్శనం, సైడ్ డ్రేనేజి దాటి రోడ్డు పక్కనే షాపులు, బయ్యారం మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటరు సమీపంలో 80 ఫీట్ల రోడ్డు ఉంది. రోడ్డు మద్య బాగం నుండి ఇరువైపుల 50 ఫీట్లు వదిలి సైడ్ డ్రైనేజి ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేశారు.సైడ్ డ్రైనేజి దాటి, ఇరువైపుల షాపుల వారు బిటి రోడ్డుకు 5 నుండి 6 ఫీట్ల సరిహద్దులో షాపులు కొనసాగిస్తున్నారు.కొంత మంది శాశ్వత నిర్మాణం ఉన్న షెట్టర్ యజమానులు తమ షాపు ముందు స్థలం మాదే అని చిల్లర వర్తకులకు రోజు వారి కిరాయిల పేరిట వారి వద్ద వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది,ఏదైనా అనుకోని సంఘటన ప్రమాదం జరిగితేనే అధికారులు స్పదిస్తారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబదిత అధికారులు స్పదించి హైవే రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని అనుమతి కోరుకుంటున్నారు, అనుమతి లేకుండా ఏర్పాటు చేసి తాత్కాలిక నిర్మాణాలు తొలగించాలని పలువురు వాహన దారులు స్థానికులు వేడుకుంటున్నారు.

# ఇ ఎం ఐ రుణాల పేరుతో యువకులను వేధిస్తున్న ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకోవాలి

**- పి వై ఎల్ డిమాండ్**

వైరా ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): జిల్లాలో ఈఎంఐ రుణాల పేరుతో మైక్రో ఫైనాన్స్, వాహనాలు, మొబైల్ ఫోన్లు, ఇన్స్ట్రుమెంట్స్, గృహాల లగ్జరీ గూడ్స్ వంటి వివిధ రకాల వస్తువులను రుణాలుగా ఇచ్చి నెలవారీ ఇన్స్టాల్మెంట్స్ ను అధిక వడ్డీలను వసూలు చేస్తున్న కఠిన చర్యలు తీసుకోవాలని అగస్త్యల ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్ )జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్, ఎన్ వి రాకేష్ డిమాండ్ చేశారు. సోమవారం వైరాలో విక్రమ్ భవనం లో ప్రగతిశీల యువజన సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్ సింగ్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం. సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలోఫైనాన్స్ సంస్థలు రుణాలు తీసుకున్న యువతను ప్రజలను మానసికంగా వేధించటం చేయటం వలన తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా అధికారులు ఈ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయి యువత బతకలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, వివిధ డిపార్ట్మెంట్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని వారు విమానం చేశారు. రాష్ట్రంలో దేశంలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మోడీ ప్రభుత్వం యువతకు సంవత్సరానికి రెండు కో ట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిందని ఇంకా ప్రజలను వాగ్దానాల పేరుతోటి మోసం చేసిందని, మనువాద మతోన్మాద విధానాల అనుసరించి అయోధ్యలో రాముడి గుడి నిర్మాణం చేసి మనువాద బావజాలాన్ని ప్రజలలో వ్యాపింపజేసి, ఓట్లలో గెలిచి మూడోసారి అధికారంలోకి రావాలని మోడీ కుట్రలు కుయుక్తులు పన్నడాన్ని ప్రజలు వ్యతిరేకించాలని వారు కోరారు. ఖమ్మం జిల్లాలో లింగ నిర్ధారణ చేసి భృణ హత్యలకు పాల్పడుతున్న ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎండాకాలంలో మంచి నీళ్ల కొరత ఏర్పాడి త్రాగడానికి నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం చొరవ తీసుకొని



మంచినీళ్లు సప్లై చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జే భరత్,కూసు మోహనరెడ్డి సహాయ కార్యదర్శి గండికోట లక్ష్మణ్, మంద సురేష్, జిల్లా నాయకులు మామిడాల వెంకటేష్తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలోని సదుపాయాల కోసం త్వరగా నివేదికలు తయారు చేయాలి

**- ఇన్చార్జి ఎంఈఓ రత్నమాల.**



ఖానాపురం ఏప్రిల్ 8 వుదయం ప్రతినిధి: మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలోని మౌలిక సదుపాయాల కోసం అమ్మ ఆదర్శ కమిటీలు వెంటనే నివేదికలు తయారుచేసి అందజేయాలని ఇన్చార్జి ఎంఈఓ రత్నమాల కమిటీలకు హెచ్ఎంలకు తెలిపారు. మండలంలోని చైతన్య మండల సమైక్య కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు ఆయా పాఠశాలల హెచ్ఎంలకు సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ఎంఈఓ పాల్గొని మాట్లాడుతూ త్వరగా అమ్మ ఆదర్శ పాఠశాలలకు కావలసిన సదుపాయాలను వెంటనే నివేదికలు తయారుచేసి అందజేయాలని ఇంచార్జ్ ఎంఈఓ కమిటీలకు హెచ్ఎంలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి చరణ్ సింగ్, ఏపీఎం సుధాకర్, ఏఈ శోభన్ అమ్మ ఆదర్శ కమిటీల వివో అధ్యక్షులు హెచ్ఎంలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం హైవే పై ట్రాఫిక్ సమస్య పరిష్కారం ఎప్పుడు..?

- రోడ్డు పక్కన పార్కింగ్ స్థలాలు కబ్జా..?
- రోడ్డుపై ప్రయాణించే వాహనదారుల ఇక్కట్లు..?





బయ్యారం:(వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 8: బయ్యారం– మహబూబాబాద్ ప్రధాన రహదారి ప్రయాణం చేయాలంటే రోడ్డు పక్కన పుట్ పాత్ స్థలాలు ఆక్రమించి,చిరు వ్యాపారుల నుండి శాశ్వత నిర్మాణాలు ఏర్పరచుకొని వ్యాపారాలు చేస్తున్న షాపు యజమానులు రోజు వారి కిరాయిలు వసూళ్లు చేస్తూ రోడ్డు పై ప్రయాణించే వాహనాలు పార్కింగ్ చేయాలంటే రోడ్డుపై తమ వాహనాలు ఆపాల్సిన దుస్థితి నేకొంది. బయ్యారం మండల కేంద్రం ఎప్పుడు రద్దిగా ఉండే రోడ్డు ఇరువైపుల పుట్ పాత్ లేకుండా రోడ్డు అంచుల వరకు చిల్లర దుకాణాలు వ్యాపారం సాగిస్తున్నాయి.దూరప్రాంతాల నుండి వచ్చే పోయే వాహనాలు ఏదైన పని ఉండి వాహనం పార్కింగ్ చేద్దామన్నా అక్కడ ఖాళీ జాగా కనపడదు. మండలకేంద్రానికి చుట్టు పక్కల గ్రామాలవారు అనేక పనుల మీద వచ్చి వెళ్లడం పరిపాటిగా మారింది,టు వీలర్ ఇతర వాహనాలు రోడ్డు పైనే పార్కింగ్ చేయవల్సి వస్తుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు,ఎదురెదురుగా వచ్చే వాహనాలకు దారి ఇవ్వాలంటే వాహనచోదకులకు ప్రమాదకరంగా మారిందని తెలుస్తుంది.80ఫీట్ల రోడ్డు,20 ఫీట్లే దర్శనం, సైడ్ డ్రేనేజి దాటి రోడ్డు పక్కనే షాపులు, బయ్యారం మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటరు సమీపంలో 80 ఫీట్ల రోడ్డు ఉంది. రోడ్డు మద్య బాగం నుండి ఇరువైపుల 50 ఫీట్లు వదిలి సైడ్ డ్రైనేజి ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేశారు.సైడ్ డ్రైనేజి దాటి, ఇరువైపుల షాపుల వారు బిటి రోడ్డుకు 5 నుండి 6 ఫీట్ల సరిహద్దులో షాపులు కొనసాగిస్తున్నారు.కొంత మంది శాశ్వత నిర్మాణం ఉన్న షెట్టర్ యజమానులు తమ షాపు ముందు స్థలం మాదే అని చిల్లర వర్తకులకు రోజు వారి కిరాయిల పేరిట వారి వద్ద వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది,ఏదైనా అనుకోని సంఘటన ప్రమాదం జరిగితేనే అధికారులు స్పదిస్తారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబదిత అధికారులు స్పదించి హైవే రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని అనుమతి కోరుకుంటున్నారు, అనుమతి లేకుండా ఏర్పాటు చేసి తాత్కాలిక నిర్మాణాలు తొలగించాలని పలువురు వాహన దారులు స్థానికులు వేడుకుంటున్నారు.

## పాఠశాల కమిటీలకు అవగాహన సదస్సు

**- మండల నోడల్ అధికారి సుజన్ తేజా**



రాయపర్తి, ఏప్రిల్ 8( వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో మండల సమైఖ్య కార్యాలయంలో మహిళా సంఘాల భాగస్వామ్యంతో నిర్వహించనున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో కమిటీల ఏర్పాటు వాటి విధులు, మహిళా సంఘం సభ్యులు నిర్వహించనున్న నిధుల పై మండల నోడల్ ఆఫీసర్ సుజన్ తేజ పలు అంశాలను వివరించారు.పాఠశాలలో మిగిలిపోయిన త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైఖ్య అధ్యక్షురాలు అమరావతి,ఏపీఎం కిరణ్ కుమార్, ఏ ఈ మురళి కృష్ణ, రాయపర్తి ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు గారె కృష్ణ మూర్తి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు, గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## చాణక్య హై స్కూల్లో ముందస్తుగా ఉగాది వేడుకలు

మానకొండూర్ 08(వుదయం ప్రతినిధి): మానకొండూరు మండల కేంద్రంలోని చాణక్య ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకలను ముందస్తుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు అందరూ కలిసి ఉగాది పచ్చడి తయారు చేశారు.

పాఠశాల కరస్పాండెంట్ ఆడెపు రవీందర్ ఉగాది పచ్చడి విశిష్టతను, ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా మత్స్య సహకార సంఘం ఓటర్ జాబితా సిద్ధం...

జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మత్స్య సహకార సంఘం ఓటర్ జాబితా తయారు చేసి ప్రకటించడమైనది జగిత్యాల జిల్లా మత్స్య శాఖ కార్యాలయం ఆఫీస్ బోర్డుపై ఉంచడమైనది.

ఓటర్ల జాబితాకు సంబంధించి ఎటువంటి అభ్యంతరాలు/ తప్పులు ఉన్నచో తగు ఆధారాలతో రెండు రోజుల (పని దినములలో) లోగా జిల్లా మత్స్యశాఖ కార్యాలయం నందు తెలియజేయగలరని కోరడమైనది

## పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపిడిఓ శ్రీనివాస్

బెల్లంపల్లి,ఏప్రిల్8 (వుదయం ప్రతినిధి): తాండూర్ మండల కేంద్రం లోని ఐబి దగ్గర నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను సోమవారం ఉదయం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దుకాణ, హెూటల్ యజమానులు డస్ట్ బిన్ లో చెత్త వేసికొని మీ వద్దకు వచ్చే పంచాయతీ ట్రక్టర్లో వేయాలని సూచించారు.

రోడ్డుపై చెత్త వేస్తే పంచాయతీ రాజ్ చట్టం జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ పంచాయతీ కార్యదర్శి తపాస్ తదితరులు ఉన్నారు.

# రంజాన్ పండుగ సందర్భంగా నిత్యవసర వస్తువులు పంపిణీ.



లక్షెట్టిపేట ఏప్రిల్ 8: (వుదయం విలేఖరి)రంజాన్ పండగను పురస్కరించుకొని శివ సాయి గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివ సాయి గణేష్ సేవా సమితి అధ్యక్షులు పాటిబండ్ల శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ శివ సాయి గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు సంబంధించిన సేవా కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద కుటుంబాలని ఎంపిక చేసుకొని వారికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ సాయి గణేష్ సేవ సమితి కమిటీ సభ్యులు జైన శ్రీనివాస్, ప్రభాకర్, సుమతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

### నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు వీరన్న




అలంపూర్ ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి)శ్రీ క్రోధి నామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు తెలుగు వీరన్న శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని, విజయాలు సిద్ధించాలని, సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ వర్ర వెంకట్ రెడ్డి



సాగర్ నియోజకవర్గం ఎప్రియల్ 8, (వుదయం ప్రతినిధి )హాలియా మున్సిపాలిటి స్థానిక 11వ వార్డు వీరయ్య నగర్ లో మురికి కాలువలో ఉన్న చెత్త చదారాలను వ్యర్థాలను ఎప్పటికప్పుడు వార్డ్ కౌన్సిలర్ ,జిల్లా కౌన్సిలర్ల ఫోరం చైర్మన్ వర్రా వెంకట్ రెడ్డి పర్య వేక్షిస్తు స్థానిక మునిసిపాలిటీ సిబ్బంది సహాయంతో తొలగింప చేసారు .

# ఒకవైపు ప్రభుత్వ ం స్వచ్ఛతకు ముందడుగు

### ఇక్కడ మాత్రం అధికారులు వెనకడుగు





కేతపల్లి ఏప్రిల్ 8 (వుదయం విలేకరి) ఒకవైపు ప్రభుత్వ స్వచ్ఛతకు ముందడుగులు వేస్తుంటే ఇక్కడ మాత్రం అధికారులు స్వచ్ఛతను వెనుకడుగు వేస్తున్న తీరు నల్లగొండ జిల్లా కేతపల్లి మండలం తుంగతుర్తి గ్రామంలో పరిస్థితి నెలకొంది వివరాల్లోకి వెళితే తుంగతుర్తి గ్రామంలో తుంగతుర్తి నుండి భీమారం వెళ్లే దారిలో ని శివారు ప్రాంతంలో దారికి ఒకవైపు ఉన్న వద్ద వాడి పాడేసిన నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ గ్లాసులు డిస్పోస్ ప్లేట్లు చెత్త చెదారం దర్శనమివ్వడంపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ కరువైందని ప్రజలు ఆరోపిస్తున్నారు నిరంతరం స్వచ్ఛతకు ముందడుగులు వేయాల్సిన అధికారులు ఇక్కడ మాత్రం ఆ చెత్త పై చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ప్రజల్లో పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి ఒకవైపు జిల్లా స్థాయి అధికారులు పారిశుద్ధపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో నిర్వహించాలని సూచిస్తుంటే ఇక్కడ మాత్రం సంబంధిత అధికారులు అవేవీ తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి అక్కడ నిలువ ఉన్న చెత్త చెదారంపై క్రింది స్థాయి అధికారులు తగు చర్యలు చేపట్టేలా ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టులను బెదిరించిన మాజీ సర్పంచ్ భర్త పి శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ ఎడిటర్స్ అసోసియేషన్ జిల్లా కలెక్టర్ కి వినతి



మేడ్చల్ మల్కాజ్గిరి ,ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): జర్నలిస్టులను బెదిరించిన మాజీ సర్పంచ్ భర్త పి శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎడిటర్స్ అసోసియేషన్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.కీసర మండలం చీర్యాల గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయం పంటలు పండించాల్సిన భూముల్లో అక్రమ నిర్మాణాలను మాజీ సర్పంచ్ భర్త పి శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. వివరణ కొరకై వెళ్లిన జర్నలిస్టులను చంపుతానని బెదిరించిన పి శ్రీనివాస్ పై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.వ్యవసాయ భూమిని రెసిడెన్షియల్, కమర్షియల్ భూములుగా కన్వర్ట్ చేయకుండా యదేచ్ఛగా అక్రమంగా కమర్షియల్ షెడ్ లను నిర్మిస్తున్నారు. దీని ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని గండి కొడుతున్నారు. దీనిపై వివరణ కోరిన జర్నలిస్టులను మాజీ సర్పంచ్ భర్త పి శ్రీనివాస్ పరుష పదజాలంతో దూషించి, చంపుతానని బెదిరించడాన్ని తెలంగాణ ఎడిటర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నది. చీర్యాల గ్రామంలో దాదాపు రెండు ఎకరాల వ్యవసాయ భూములో పెద్ద పెద్ద రెండు షెడ్లను నిర్మిస్తున్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ షెడ్ల నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవని వీటి నిర్మాణ ఆపమని నోటీసు జారీ చేసినప్పటికీ, నేనెవరి మాట వినను అంటూ నిర్మాణాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఇదంతా చీర్యాల గ్రామ మాజీ సర్పంచ్ భర్త పి శ్రీనివాస్ దగ్గరుండి నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు. కావున జిల్లా కలెక్టర్ ఈ విషయాలపై విచారణ జరిపించి, అక్రమ కట్టడాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎడిటర్స్ అసోసియేషన్ నాయకులు జి హరిప్రసాద్, ఐ సత్యనారాయణ, భూపేంద్ర, డి అరుణ్ కుమార్, రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# 10 ఏళ్ల పాలనలో 20 ఏళ్లు వెనక్కి.

- సర్వం దోచి మకాం మార్చిన ఎమ్మెల్యే.
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి.
- ఏపీ ప్రజలకు టీడీపీ విజన్ - 2024
- టీడీపీ,జనసేన, బిజెపి సమన్వయ ఆత్మీయ సమావేశంలో "పులివర్తి నాని" ఫైర్



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి): రెండు సార్లు ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి గెలిచాం.. ఈసారి ఓటర్లలో చైతన్యం వచ్చిందని భావించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి.. చంద్రగిరిని వదిలి ఒంగోలుకు మకాం మార్చారని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విమర్శించారు. సోమవారం చంద్రగిరిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి సమన్వయ కమిటీ ఆత్మీయ సమావేశం పులివర్తి నాని ఆధ్వర్యంలో జరిగింది. చిన్నగొట్టిగల్లు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంగావాండ్ల పల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ క్రిష్ణరెడ్డి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ మన నియోజకవర్గాన్ని దోపిడీ దారులు పాలిస్తున్నారు. 10 ఏళ్ల పాలనలో చంద్రగిరి 20 ఏళ్లు వెనక్కి పోయింది. కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది. యువ తరాలకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. ఆదాయం రావడం లేదు, ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎన్డీయేతో పొత్తు అని పులివర్తి నాని అన్నారు. జనసేన, బిజెపి నాయకులు విలువైన సందేశాలను అందించారు. ఈ కూటమి విజయం సాధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పులివర్తి నాని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చెందింది కేవలం ఒక్క ఎమ్మెల్యే కుటుంబ మాత్రమేనని స్పష్టం చేశారు. సహజ సంపదను దోచి, మఠం భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేసి రూ 5వేల కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే అవినీతి పై శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో సత్యప్రమాణానికి టీడిపి సీనియర్ నేత కుమార రాజా రెడ్డి పిలుపునిస్తే ఎమ్మెల్యే మొఖం చాటేశారన్నారు. దీన్ని బట్టి ఆయన అవినీతి బాగోతం అర్థమైందన్నారు. సీనియర్లు ను గౌరవిస్తూ కొత్త వారిని ప్రోత్సహిస్తూ సమన్వయంతో ముందుకు సాగుతామని పిలుపునిచ్చారు.

**ఏపీ ప్రజలకు టీడీపీ విజన్ - 2024**

చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీకి సంపద సృష్టించడం తెలుసు అని పులివర్తి నాని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిస్తాము. యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాము. స్కూల్ కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ. 4 వేల పింఛను, ఉచిత ఇసుక పాలసీ టీడీపీ ప్రభుత్వం అందజేస్తుందని పులివర్తి నాని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం, అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లో గంజాయి, జె బ్రాండ్ మద్యాన్ని నిషేధానికి టీడీపీ కట్టుబడి ఉందని పులివర్తి నాని స్పష్టం చేశారు.

# నియోజకవర్గ మాదిగ కుల బాంధవుల ఆత్మీయ సన్మానం

- దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు
- దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్





ధర్మపురి ఏప్రిల్ 08(వుదయం విలేకరి):దళితుల అభ్యున్నతికి ప్రభుత్వంచర్యలు చేపడుతుందని,దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాంమని ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్స్ లో నియోజకవర్గ మాదిగ కుల బాందవుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నా రు.ఈ సందర్భంగా విప్ ను దళితు లు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశా రు.ఈ సందర్భంగా విప్ మాట్లాడు తూ నియోజకవర్గ మాదిగ కుల బాందవుల ఆద్వర్యంలో తనకి సన్మానం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. దళిత సోదరులకు అన్ని విధాలా అండగా ఉంటానని,ఈ ప్రాంత సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వయంగా కలిసి వారికి వివరించడం జరిగిందని,తను జెడ్పీ చైర్మనగా ఉన్న సమయంలో ప్రతి ఒక్క దళిత సర్పంచ్ లను వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.15 సంవత్సరాలు తన గెలుపుకు కృషి చేసిన ప్రతి దళిత సోదర సోదీమణులకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రాంత సమస్యల పరిష్కారం విషయంలో అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని,నియోజక వర్గ దళిత సోదరుల అభ్యున్నతి విషయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని, దళితుల అభ్యున్నతి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుం దని,తనని ఒక ఎమ్మెల్యే గా బావించవద్దని,ఎవరికి ఎటువంటి సమస్య ఉన్న తనని నేరుగా కలిసి తమ సమస్యలు వివరించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడుసంఘనబట్లదినేష్,అరికిల్లసతీష్,చిలుముల. లక్ష్మణ్,పారపెల్లి.రాజమల్లయ్య, దీకొండ మహేందర్, మొకేనాపెల్లి సతీష్,ముల్కల శ్రీనివాస్,చందోలి శ్రీనివాస్,చెవులమద్ది రమేష్,చెన్న. కుమార స్వామి,నక్క.రాజు, గడ్డం.రమేష్, చెవులమద్ది వినోద్,చిర్ర లక్ష్మణ్,రాయిల్ల రవికుమార్,బొల్లారపు పోచన్న, పలు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవతో బూరుగుపల్లిలో రేషన్ షాపులో సరుకుల పంపిణీ



యాదాద్రి భువనగిరి / రాజాపేట, ,ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో ప్రజలకు రేషన్ షాప్ ద్వారా నిత్యావసరాల సరుకుల పంపిణీ సోమవారం నుంచి నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవతో సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పారుపల్లి నుండి రేషన్ షాప్ ద్వారా ఇత్యావసర సరుకులు తెచ్చుకుంటున్న బోరుపల్లి గ్రామస్తుల సౌలభ్యం కోసం బోరుపల్లి గ్రామంలోనే సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దీంతో బూర్గుపల్లి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు గ్రామ ప్రజల పక్షాన రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు.





కరీంనగర్, ఏప్రిల్08(వుదయం ప్రతినిధి):కరీంనగర్ కమిషనరేట్ కేంద్రం లోని జాన్ విల్సన్ మెమోరియల్ హాలు నందు ఆటో డ్రైవర్లకు సోమవారం నాడు ట్రాఫిక్ పోలీసులు మరియు స్థానిక ఇన్స్పెక్టర్ల సమన్వయంతో వారు పాటించవలసిన నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా టౌన్ ఏసీపీ నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ తమ వృత్తిని నిర్వర్తించాలన్నారు. ప్రతి ఆటో నెంబర్ తో పాటుగా, పోలీసులు జారీ చేయు టాప్ నంబర్లు విధిగా కలిగి ఉండాలన్నారు. లేనివారిపై చర్యలు తప్పవన్నారు. ఆటో యజమానులు వారి ఆటోని నేర చరిత గల వారికి డ్రైవర్ గా కిరాయిలకు ఇవ్వకూడదన్నారు. ఎవరైనా ఉల్లంఘించి పట్టుపడితే డ్రైవర్ తో పాటు యజమానులపై సైతం కేసులు నవోదు చేస్తామన్నారు. ప్రయాణికుల భద్రతే ముఖ్యమన్నారు. ఇటీవల జరిగిన రెండు నేరాల్లో ఆటో డ్రైవర్లు బాధ్యులుగా ఉన్నారన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అంతే కాకుండా ఎక్కువ రద్దీ వుండే ప్రదేశాల్లో ప్రయాణికులకు, ఇతర వాహనదారులకు మరియు ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా రోడ్డుపై విచ్చలవిడిగా ఆటో లను నిలుపుతున్నారని వెంటనే వాటిని కట్టడి చేసేలా చర్యలు చేపట్టామని, నిర్దిష్ట ఆటో స్టాండుల్లో మాత్రమే ఆటోలను నిలుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ఖరీముల్లాఖాన్ , రమేష్ , వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సరిలాల్ ఇతర అధికారులు , ఆటో డ్రైవర్లు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్అండ్ బి కాంట్రాక్టర్ కమాలొద్దిన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు.




కరీంనగర్, ఏప్రిల్08(వుదయం ప్రతినిధి) :నగరంలోని షాలిమార్ ఫంక్షన్ ప్యాలెస్ లో ప్రముఖ రియల్ కన్స్ట్రక్షన్ కంపెనీ అధినేత ఆర్ అండ్ బి స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ మహమ్మద్ కమాలుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వేములవాడ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ చలిమేడ లక్ష్మీనరసింహారావు, బిఆర్ఎస్ నేత తన్నీరు శరత్ రావు ఆర్ అండ్ బి కాంట్రాక్టర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సురేందర్ లు హాజరయ్యారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశం ఒక గొప్ప సెక్యులర్ భావాలు కలిగి ఉన్న దేశమని, ఇంత గొప్ప రాజ్యాంగం లో బతగడం గర్వంగా ఉందన్నారు. అన్నీ వర్గాల ప్రజ లు సుఖసంతోషాలతో ఉండాలని పేర్కొ న్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అన్నీ రకాలుగా తీర్చిదిద్దడం జరి గిందని అన్నారు. రాబోయే వర్షాకాలంలో బాగా వర్షాలు కురిసి ప్రజలంతా సుభి క్షంగా ఉండాలన్నారు. ఈ కరీంనగర్ నగరాన్ని ఎలాంటి వైషమ్యాలు, అలజడి లేకుండా చూసే బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందన్నారు. రియల్ కన్స్ట్రక్షన్ కంపెనీ అధినేత ప్రముఖ ఆర్ అండ్ బి స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ మహమ్మద్ కమాలుద్దీన్ గత 16 సంవత్సరాలుగా రంజాన్ మాసంలో హిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నంగా, మతసామరస్యానికి ప్రతిరూపంగా గంగా జమున తెహ జీబ్ ను పెంపొందించే విధంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు ఈ కార్యక్రమానికి తరలి రావడంతో మతసామరస్యం వెల్లివిరిసింది. ఇఫ్తార్ విందుకు హాజరైన ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్యం అని కొనియాడారు. ఇలాంటి ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్, హాఫిజ్ వసిముద్దీన్, హాఫిజ్ రిజ్వాన్, కరీంనగర్ జిల్లా ఈద్గా ఖబరసాన్ మస్జిద్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు ముజాహిద్ హుస్సేన్, మాజీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి



గద్వాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): జిల్లాలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓ లతో నీటి సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని విధాలుగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని జనవాసాలకు ప్రతిరోజు త్రాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు ప్రణాళికలు రూపొందించు కోవాలని సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో బోరు మోటర్లు, ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయి అధికారులు అందరూ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సంప్రదిస్తూ నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఉన్నట్లు పత్రికలలో వార్తలు వస్తే అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నీటి లభ్యత, తాగునీటి డిమాండ్, సప్లై తదితర వివరాలను మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ ఉండొద్దని, ప్రభుత్వ బోర్లు, చేతి పంపులు అన్ని మరమ్మతులు చేయించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకులపై సరైన మూతలు ఉండే విధంగా నీటి కాలుష్యం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని బోర్లు మరమ్మతులు చేయించారు వాటి ప్రస్తుత స్థితిగతులు ఎంటి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, మిషన్ భగీరథ బల్క్ వాటర్ సప్లై కు ఎలాంటి సమస్య లేదని, జిల్లాలోని 4 మున్సిపాలిటీలు, 255 గ్రామ పంచాయతీలకు అవసరం మేరకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయి నుండి గ్రామ స్థాయి, మున్సిపాలిటీలలో ఎంపీఓ లు, ఏఈ లు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ కార్యదర్శులు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందిస్తూ జిపి నిధులతో బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్, మిషన్ భగీరథ ఎస్.ఈ జగన్ మోహన్, ఇంట్రా, గ్రిడ్ ఈఈ లు శ్రీధర్ రెడ్డి, భీమేశ్వరరావు, డిఆర్డిఓ నర్సింగరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ డిఈ లు, ఏఈ లు, ఎంపిఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీ లకు గ్యారెంటీ లేదు..?

**- ఇచ్చిన ఆరు గ్యారంటీలకే దిక్కు లేదు. మరో ఐదు గ్యారంటీలు అంట..**
**- పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డికె. అరుణమ్మ**





గద్వాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయం (డికె. బంగ్లా) లో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం సోమవారం అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె. అరుణమ్మ హాజరైనారు. బిజెపి జాతీయ నాయకురాలు అరుణమ్మ మాట్లాడుతూ... ప్రతి బూతులలో అత్యధికంగా బిజెపి పార్టీకి ఓటు వేసే బాధ్యత మీ అందరిపై ఉన్నదని అన్నారు. రోజు కొంత సమయం కేటాయించి ప్రజలకు సంక్షేమ పథకాలు, నరేంద్ర మోడీ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఆరు గ్యారెంటీలు అని చెప్పి మోసం చేశారు. ఇప్పుడు మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఐదు గ్యారెంటీలు అని మోసం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండి బిజెపి గెలుపుకు కష్ట పడలని అన్నారు. 17 పార్లమెంటు సీట్లు గెలిస్తేనే ఆరు గ్యారెంటిలు అమలు చేస్తారంట,17 సీట్లు గెలిచేది లేదు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేది లేదు 6 గ్యారంటీలు అమలు చేసేది లేదని అన్నారు. దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం వికసిత భారత్ లక్ష్యంగా ముందుకెళ్తున్న నరేంద్ర మోడీ ని మనమందరం ఆశీర్వదించాలని అన్నారు. కరోనా కష్ట సమయంలో దేశ ప్రజలకు వ్యాక్సిన్ ఉచితంగా ఇచ్చి , రేషన్ బియ్యం ఇచ్చి ఆదుకున్నది నరేంద్ర మోడీ అని తెలిపారు. కాంగ్రెస్ అసమర్థ పాలనలో కరువు, నీరు, కరెంటు కష్టాలు మొదలైనయని అన్నారు. గద్వాల నియోజకవర్గంలో పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించే బాధ్యత మీ అందరిపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జడ్పీ చైర్ పర్సన్ లోక్ నాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడులు అయ్యంగారి ప్రభాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి, ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దాసు, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమి ఇసాక్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు భీమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తై బజార్ రుసుము చెల్లించి రసీదు పొందండి...

**- మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి**









కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) 2002 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తై బజార్ వేలం నిర్వహించడం జరిగింది. తై బాజర్ గుత్తేదారునకు కాయగూరలు అమ్మే వారు చిరు వ్యాపారులు రోజువారిగా రసీదులు పొందుతూ చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా తేదీ 7 4 2024 లో గుత్తేదారులతో మున్సిపల్ అధికారులతో వాగ్వివాదం నకు దిగి తై బజారుసును చెల్లించమని రైతులకు కాయగూరలు అమ్మే వారికి కనీస అవసరాలు అయినా మరుగుదొడ్లు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు అందుకు తక్షణమే మున్సిపల్ కమిషనర్ బి తిరుపతి మార్కెట్ ను సందర్శించి కూరగాయల అమ్మే వారితో మాట్లాడి అక్కడే ఉన్న మహిళా మరుగుదొడ్లు శుభ్రపరచి వాడుకలోకి తెచ్చారు మార్కెట్ ప్రాంతంలో ఉన్న ఓ ఎస్ ఆర్ వాటర్ ట్యాంక్ ను శుభ్రపరచి తాగునీటి సౌకర్యం కల్పించారు కావున రైతులు కూరగాయలు అమ్మేవారు చిరు వ్యాపారస్తులకు కావలసిన ఏర్పాట్లు చేసినందున రేపటి నుండి పై బాజా రుసుమును కచ్చితంగా చెల్లించి రసీదు పొందాలని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి కోరారు

# మున్సిపాలిటీలో త్రాగునీరు సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు



రామకృష్ణాపూర్ / ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): కమీషనర్.. ..డైరెక్టర్...పురపాలన శాఖ ఆదేశాల మేరకు క్యాతనపల్లి పట్టణ పరిధిలో త్రాగు నీటి సరఫరాలో ఏవైనా ఇబ్బందులు.. సమస్యలు.. లీకేజీలు.. ఉంటే క్యాతనపల్లి మున్సిపాలిటీ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటం జరిగిందని మున్సిపల్ కమీషనర్ మురళి కృష్ణ ఒక ప్రకటనలో పేర్కన్నారు.నీటి సరఫరాలో ఏవైనా ఇబ్బందులు ఉంటే పట్టణ ప్రజలు ఈ.వసంత్ ఇంచార్జ్ సానిటరి ఇన్స్పెక్టర్, 8309960731, ఈ.రాజశేఖర్, (ఓఎస్) వర్క్ ఇన్స్పెక్టర్, 8074138866,బంటు నారాయణ, (ఓఎస్) వాటర్ సప్లయ్ సూపర్ వైజర్ 9391640311 ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

# సిఐ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్



చింతలమానేపల్లి, ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి) కౌటల సిఐ సాదిక్ పాషా అధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది, సి ఆర్ పి ఎఫ్, టి ఎస్ ఎస్ పి 40 మందితో లంబాడి హెట్టీ , గుప్పు గూడెం గ్రామములో కార్డెన్ సెర్చ్ కార్యక్రమము నిర్వహించారు. గుప్పుగూడెం ల వద్ద గుడుంబా స్థానాలపై దాడులు చేయగా... 1. లవుద్య తిరుపతి 2. దరవత్ జగ్యానాయక్, లంబాడి హెట్టి 3. అజ్మీర శివరాం,4. లవుద్య బాలు,5.భూక్యా తిరుపతి గుప్పు గూడెం ల వద్ద గుడంబా దొరకగా పై 5 గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.గ్రామస్తులతో సి ఐ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల నందు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు వివరించారు.

# ఆదివాసీల రాజ్యాధికారం కోసం మరో పోరాటం

**- జాతీయ ఆదివాసీ సంఘాలు,**
**- రాజకీయ జేఏసీ పిలుపు.**



బయ్యారం:వుదయం ప్రతినిధి.ఏప్రిల్ 8: బయ్యారం మండలం చర్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ఆదివాసీ సంఘాల రాజకీయ జేఏసీ సభలో చందా లింగయ్య దొర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ తెగలకు ఆదిలాబాద్ మహబూబాబాద్ రెండు పార్లమెంటు స్థానాలు ఉండగా మహబూబాద్ పార్లమెంటు స్థానంలో అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి లు అన్నీ కూడా అత్యల్ప సంఖ్యాకులైన లంబాడీలకు మాత్రమే నాలుగు దఫాలుగా టికెట్లు ఇవ్వడం జరుగుతుంది. దీని కారణంగా అత్యధిక సంఖ్యకులైన ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతోంది,2019 పార్లమెంటు ఎన్నికల్లో అవసర దశలో ప్రాణాలు కోల్పోయే స్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, ఆదివాసీలకు దగా చేస్తున్న టిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్కు అత్యధిక స్థానాలు ఆదివాసీలే కల్పించారు మా ఏజెన్సీ ప్రాంతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీకి ప్రాణం పోయడం జరిగింది అయినా కాంగ్రెస్ పార్టీ ఆదివాసీలకు తీరని ద్రోహం చేస్తుంది పార్లమెంటు స్థానాన్ని ఆదివాసీలకు ఇవ్వకుండా లంబాడీలకు ఇచ్చి అన్యాయం చేస్తుంది.మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి ఇందులో ఇల్లందు ములుగు పినపాక భద్రాచలం నర్సంపేట నియోజకవర్గాల్లో ఆదివాసి ఓట్లు నాలుగు లక్షల 50 వేలు ఉండగా కేవలం మహబూబాబాద్ డోర్నకల్ రెండు నియోజకవర్గాల్లో మూడు లక్షల 20వేల మంది లంబాడి ఓటర్లు మాత్రమే ఉన్నారు. అయినా ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్ టీఆర్ఎస్ బిజెపి లు లంబాడీలకు మాత్రమే టికెట్లు ఇచ్చి ఆదివాసీలను మోసం చేస్తున్నారు.అందుకే ఆదివాసీ సంఘాలను, నాయకులను ఐక్యం చేసి మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఆదివాసీ సంఘాల అభ్యర్థిని నిలబెట్టి గెలిచి తీరుతామని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అన్నారు. ఇందులో భాగంగా రెండు నెలలుగా అన్ని ఆదివాసీ సంఘాలు, నాయకులను ఐక్యం చేయడానికి సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఐక్య ఆదివాసీ అభ్యర్థిని గెలిపించుకునీ రాజకీయ పార్టీలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. లంబాడీలకు బుద్ధి చెప్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు పునేం శ్రీనివాస్, తుడుందెబ్బ జాతీయ అధ్యక్షులు రమణల లక్ష్మయ్య, అద్వైజేర్ పొడుగు శ్రీనాథ్, బూరక యాదగిరి, తాటి స్వామి, వజ్జ నర్సింహారావు, మోకాళ్ళ భాస్కర్, దారం రాజేష్ తదతరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పై టోల్ ఫ్రీ నెంబర్ లో సంప్రదించగలరు




కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) ప్రస్తుత వేసవికాలంలో దృష్టిలో ఉంచుకుని ప్రజలందరికీ తాగునీరు సరఫరాలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ల ఆదేశాలు జారీ చేశారు అట్టి ఆదేశాల క్రమంగా పురపాలక సంఘం కార్యాలయంలో కంట్రోల్లో ఏర్పాటు చేయడం జరిగింది టోల్ ఫ్రీ 18004254346 హెల్ప్ లైన్ నెంబర్లు 0872529961 జిల్లా ద్వారా ఉదయం 6:00 నుండి సాయంత్రం 6 గంటలకు పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా లో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫిర్యాదు చేసినచో మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మీ యొక్క త్రాగునీటి సమస్యను పరిష్కరించగలరు

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అయినా ఎంపీపీ రాజారెడ్డి



గద్వాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ ఎంపీపీ రాజారెడ్డి మాట్లాడుతూ శనివారం రోజు హైదరాబాదు తుక్కుగూడలో జరిగిన సభ జనజాతర సభ కాదు హామీల పాతర అబద్ధాల జాతర సభ అని అన్నారు. రాహుల్ గాంధీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీల పేరిట గారడి చేశారు. పార్లమెంట్ ఎలక్షన్లలో న్యాయ్ పేరిట నయా నాటకానికి తెరతీశారా ? తెలంగాణకు తీరని అన్యాయం చేసి ఇప్పుడొచ్చి న్యాయ్ అంటే నమ్మేదెవరు ?? నమ్మి ఓటేసిన నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలను నాలుగు నెలలుగా నయవంచన చేస్తోంది. కాంగ్రెస్ అసత్యాలతో అధికారంలోకి వచ్చి అన్నదాతలను ఆత్మహత్యల పాల్జేస్తోంది. నేతన్నల బలవన్మరణాలకు కారణమవుతోంది. గ్యారెంటీలకు పాతరేసి అసత్యాలతో జాతర చేస్తోంది. తెలంగాణ ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించారు. అధికారంలోకి వచ్చాక నరకం చూపిస్తున్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనలో సాగునీరు లేక అన్నదాతలు పంట నష్టపోతున్నారు. రుణమాఫీ లేక రైతులు అప్పుల పాలవుతున్నారు. తాగునీటికి తెలంగాణ ప్రజలు తండ్లాడుతున్నారు. మీ మోసాలపై మహిళలు మండిపడుతున్నారు. రాహుల్ మా అన్నదాతల ఆర్తనాదాలు వినిపించడం లేదా? లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినా స్పందించరా? 200కిపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నా ఆదుకోరా ? చేనేతరంగం సంక్షోభంలో కూరుకుపోయినా కనికరించరా ? డిసెంబర్ 9న చేస్తానన్న రుణమాఫీపై సర్కారును నిలదీయరా ? 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఇంకా వెనకబడి ఉన్నారంటే కారణమే కాంగ్రెస్ కులగణన పేరిట మీ కొత్త పల్లవికి ఓట్లు రాలవు. చేతి గుర్తుకు ఓటేస్తే చేతులెత్తేయడం ఖాయమని తెలంగాణ సమాజానికి అర్థమైపోయింది. సకల రంగాలను సంక్షోభంలోకి నెట్టిన భస్మాసుర హస్తాన్ని నెత్తిన పెట్టుకుంటే నిండా మునగడం ఖాయమని తేలిపోయింది. అందుకే వందరోజుల్లోనే హామీలను బొందపెట్టిన కాంగ్రెస్ కు వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజల చేతిలో గుణపాఠం ఖాయం అన్నారు.

# హైదరాబాదులో ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

గద్వాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): సోమవారం రోజు హైదరాబాదులో ప్రియతమ నేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని గద్వాల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చంతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కర్ణాటక కాంగ్రెస్ నాయకులు బోస్ రవి, గద్వాల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్ గట్టు కృష్ణమూర్తి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న హనుమాన్ జయంతి వేడుకలను సాంప్రదాయ బద్దంగా నిర్వహించాలి...

**- చిన్న హనుమాన్ జయంతికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి...**
**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**






జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) ఈ నెల 22 నుండి 24 వరకు కొండగట్టు హనుమాన్ దేవాలయంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా సంప్రదాయబద్దంగా అన్ని ఏర్పాట్లతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు దేవాలయ ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కు 7 స్థలాల్లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని పార్కింగ్ ప్రాంతాల్లో త్రాగునీరు శానిటేషన్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు భక్తుల సౌకర్యార్థం లడ్డు పులిహోర ప్రసాదాల విక్రయములకు 14 కౌంటర్లు కేశఖండన ప్రత్యేక దర్శనం టికెట్ల కౌంటర్లకు 12 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయా కౌంటర్లలో 3 షిఫ్టులలో సిబ్బందిని కేటాయిస్తున్నట్లు తెలిపారు దీక్ష స్వాముల మాల విరమణ చేయుటకు కోనేరు వద్ద గల హాల్ నందు 3 షిఫ్టులలో అర్చకులను ఏర్పాటు చేసి మాల విరమణ చేయుటకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు నూతన కోనేరులోని నీటినీ ఎప్పటికప్పుడు పంపిణి చేసి శుభ్రపరచడం జరుగుతుందని 120 షవర్ బాత్ లు మహిళలు పురుషులకు ప్రత్యేకంగా డ్రెస్సింగ్ రూం లు ఏర్పాటు చేయడం జరుగుతుందని కేశ ఖండనం చేసుకొనుటకు వీలుగా 1500 మంది నాయీ బ్రాహ్మణులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు తలనీలాలు ఇచ్చే ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా క్యూ పద్దతిని పాటించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాలలో 76 శాశ్వత మరుగుదొడ్లు 58 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు దీక్ష స్వాములు కూర్చునేందుకు ప్రత్యేక పందిళ్ళు బారికేడ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు ఆలయ ప్రాంగణం రోడ్లు ధర్మశాలాలు చుట్టూ పక్కల పారిశుద్ధ్య పనులు నిరంతరం నిర్వహించడానికి అవసరమైన సిబ్బందిని ప్రత్యేక గౌన్లు వేసుకొని విధులు నిర్వహించుటకు ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు ఆలయ సమీపాలు చుట్టూ పక్కల ప్రాంతాలలో 28 చలి వెంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు వివిధ ప్రాంతాల నుండి కాలి నడకన వచ్చే భక్తులకు రేడియం స్టిక్కర్లను అందించాలని ముఖ్యంగా రాత్రి వేళల్లో కాలి నడకన వచ్చే భక్తులకు స్టిక్కర్లు అందించడం ద్వారా వాహన ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు కాలి నడకన వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు ఆయా గ్రామాలలో చలి వెంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు స్వామి వారి ఆలయం ప్రత్యేకంగా విద్యుదీపాలంకరణ చేయడం జరుగుతుందని ఎప్పటికప్పుడు అనౌన్స్ మెంట్ ద్వారా భక్తులకు మరింత సేవలు అందించాలని సూచించారు దేవాలయం వివిధ ధార్మిక స్వచ్చంధ సంస్థల ద్వారా అన్నదాన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని స్వచ్చంధ సంస్థలకు జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు దేవాలయం లోపల బయట 64 సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా 5 ఆరోగ్య కేంద్రాలను దేవాలయం లోపల బయట ఏర్పాటు చేయడం జరుగుతుందని వేసవి కాలం దృష్ట్యా అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు దేవస్థానం తరపున పార్కింగ్ స్థలాల నుండి దేవాలయం వరకు భక్తుల సౌకర్యార్థం రెండు బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని విద్యుత్ సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతులు తదితర ఏర్పాట్లు చేపట్టాలన్నారు మిషన్ భగీరథ ద్వారా అవసరమైన నీటి సరఫరా కొండపైకి వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు దేవాలయ అవసరాల నిమిత్తం నీటి వసతి కల్పించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు రెండు అంబులెన్సు లను సిద్ధంగా ఉంచాలని రెడ్ క్రాస్ సహకారం తీసుకోవాలని సూచించారు అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ అత్యవసర సమయాల్లో అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలన్నారు కరీంనగర్ వేములవాడ వరంగల్ మంచిర్యాల సిరిసిల్ల హుజురాబాద్ కోరుట్ల మెట్ పల్లి జగిత్యాల డిపోల నుండి భక్తుల సౌకర్యార్థం కొండగట్టుకు బస్సుల సౌకర్యం కల్పించాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు భక్తులకు మంచి సౌకర్యాలు కల్పిస్తూ స్వామి వారి దర్శనం కలిగించే విధంగా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు జిల్లా యంత్రంగం ఆధ్వర్యంలో అధికారులను జాతర సమయంలో పంపించడం జరుగుతుందని తెలిపారు లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి అధికారులు తమ విధులను నిర్వహించాలని సూచించారు ఈసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర అదనపు ఎస్పి వినోద్ కుమార్ డిఎస్పి రఘు చందర్ కొండగట్టు ఆలయ ఈఓ చంద్రశేఖర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# లలిత కళా సమితి ఆధ్వర్యంలో ఉగాది రంగస్థల నాట్య ప్రదర్శన...

**- జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి లలిత కళా సమితి ఆధ్వర్యంలో ఉగాది రంగస్థల నాట్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్ రేగుంట మాజీ ఎంపీటీసీ సదానంద చారి పూదరి రాములు గౌడ్ కరిపెల్లి అజయ్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవలో ఆర్యవైశ్యులకు సాటి రారు మరెవరు

**– మల్లికార్జున సత్రం చైర్మన్ , కార్యవర్గాన్ని అభినందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



వెల్దండ ఏప్రిల్ 8 (వు ద యం ప్రతినిధి): శ్రీశైల పుణ్యక్షేత్రంలో నిర్మించిన మల్లికార్జున అన్న సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ , నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మరియు కార్యవర్గాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభినందించారు సోమవారం శ్రీశైల మల్లికార్జున దర్శనం అనంతరం సత్రంలో బస చేసిన ఆయన మాట్లాడుతూ శ్రీశైల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు కల్పిస్తున్న వసతులు, గౌరవ మర్యాదలు ప్రత్యక్షంగా చూసి అభినందించారు సామాజిక సేవలో ఆర్యవైశ్యులకు మరి ఎవరు సాటి లేరు రారని అన్నారు యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సైతం ఆర్యవైశ్య సత్రం నిర్మిస్తే స్థలాన్ని కేటాయించనున్నట్లు పేర్కొన్నారు అనంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,, ఎమ్మెల్యే ముఖ్య అనుచరులు సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి సంజీవ యాదవ్,, జక్కుల చిన్న జంగయ్య యాదవ్ , కిషోర్ రెడ్డి అంజన్న, మాధవులు, శ్రీధర్, నరసింహ, మల్లేష్, మహేందర్, రాజు, లను సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, డైరెక్టర్ బచ్చు రామకృష్ణ లు శాల్వానతో ఘనంగా సన్మానించారు జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి రవికుమార్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ పిఆర్ఓ మిరియాల రాజయ్య సత్రం డైరెక్టర్ శ్రీరాములు, ఉప్పు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ తిమ్మప్ప స్వామి ఆలయంలో అమావాస్య పూజలు



గద్వాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ భక్తులను అలరిస్తున్నది. ఉదయం దేవాలయంలో వాల్మీకి పూజారులు అర్చకులు పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు రాయచూరు జిల్లా గదారం గ్రామ వాస్తవ్యులు అయిన గట్టు ఈరన్న దంపతులు అన్నదాన కార్యక్రమానీ ఏర్పాటు చేశారు. అలాగే రాత్రి శాంతినగర్ శివ శివాని టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది.

## నందిన్నే చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీల్లో ఏలాంటి రశీదులు లేని 2,21,000/- రూపాయలు సీజ



గద్వాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న తనిఖీలలో భాగంగా కెటి దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని నందిన్నే చెక్ పోస్టు దగ్గర వాహన తనిఖీల్లో ఏలాంటి రశీదు లేని 2,21000/- రూపాయలను సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. కర్ణాటక సరిహద్దు నందిన్నే చెక్ పోస్టు దగ్గర వాహనాలను తనిఖీ చేయగ ఒక వాహనంలో ఏలాంటి రశీదు లేని 1,48,000/- రూపాయలు, మరోక వాహనం లో 73,000/- రూపాయలను మొత్తం 2,21,000/- రూపాయలు గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు : జిల్లా ఎస్పీ



గద్వాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ను సోమవారం జిల్లా ఎస్పీ రితిరాజ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 7 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించి బాధితుల సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులలో అస్తి పంపకాలు చేయనందున కొడుకులు భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు అని ఒక పిర్యాదు, పొలం బాటకు సంబందించి ఒక పిర్యాదు, అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అనీ ఒక పిర్యాదు, ప్రేమ పెళ్లి చేసుకున్న తమకు పోలీస్ భద్రతా కావాలని ఒక పిర్యాదు, భార్య భర్తల మధ్య గొడవకు సంబందించి ఒక పిర్యాదు మరియు ఇతర అంశాలకు సంబంధించిన సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను ఎస్పీ పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత ఎస్సై లను, సీ.ఐ లను జిల్లా ఎస్పీ ఆదేశించారు. కుటుంబ తగాదాలకు సంబందించి వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించాలని, సివిల్ వివాదాలను కోర్టులలో పరిష్కరించుకునేల బాధితులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ పాలక మండలి ఎన్నిక



అలంపూర్ ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): అయిజ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సోమవారం కొత్త చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు నూతన పాలక మండలిలో ఆలయ కమిటీ చైర్మన్ గా కార్పెంటర్ రవి ఆచారి ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా తాటికుంట వీరేష్ ఆచారి, కారంపొడి బ్రహ్మయ్య చారి, కారంపూడి పాలెంకయ్య చారి, రామలింగయ్య చారి, కాళిదాశాచారి, విఠలాపురం కృష్ణయ్య చారి, విఠలాపురం లక్ష్మయ్య చారి ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షులుగా... తాటికుంట నరసింహ చారి, అవంచా శేఖర్ (గోల్డ్ షాప్), ప్రధాన కార్యదర్శిగా కొట్టం కాలేజ్ సిద్ధార్థ చారి, ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులుగా సిందనూరు రామయ్య చారి, కార్పెంటర్ బ్రహ్మయ్య చారి, కార్పెంటర్ తిరుమలేశాచారి, కార్పెంటర్ వీరన్న చారి, రెక్సిన్ మధు, టీచర్ సత్యం, ఆర్టిస్ట్ భీమేషాచారి, మిట్టదొడ్డి వీరేశ ఆచారి, తాటికుంట కమ్మరి రాజు ఆచారి, జడిదొడ్డి వీరేశ ఆచారి, పరదేపురం వీరయ్య చారి, కోత మిషన్ రఘు ఆచారి, శంకరయ్య చారి ఎన్నుకున్నారు. ఈ సభ్యులు అందరూ ఈ ఉగాది నుండి వచ్చే ఉగాది వరకు చైర్మన్, కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతారని ఆలయ కమిటీ నిర్ణయించడం జరిగింది.

## శ్రీశైల మల్లికార్జున సేవలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



వెల్దండ ఏప్రిల్ 8(వు ద యం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున సేవలో నిమగ్నమయ్యారు ఈ సందర్భంగా మల్లికార్జున అన్న సత్రం చైర్మన్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ లతో కలిసి స్వామివారిని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు ఆలయ పండితులు వేదమంత్రాలతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు ఎమ్మెల్యే ముఖ్య అనుచరులు సంజీవరెడ్డి, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ యాదవ్, జక్కుల చిన్న జంగయ్య యాదవ్, అంజన్న, మాధవులు, శ్రీధర్, మహేందర్ ,రాజు, జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి రవికుమార్, బలుసు శ్రీరాములు, ఉప్పు ఆంజనేయులు, మిరియాల రాజయ్య, కిషోర్ రెడ్డి , శశి పాల్ రెడ్డి వైయస్ రెడ్డి, పడకంటి వెంకటేష్, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## చిన్నారులపై ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులు

యాదాద్రి భువనగిరి / గుండాల ఏప్రిల్ 08 వుదయం ప్రతినిధి : గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అండెం మాధవరెడ్డి కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నాడు ప్రతిరోజు విద్యార్థి విద్యార్థులతో కలిసి మెలిసి బాలికలతో అతివినయంగా ప్రవర్తిస్తూ అడపాదడపా పిల్లలకు డబ్బులు అందిస్తూ రకరకాలుగా శరీర భాగాలను చూస్తూ ఇటీవల ఒంటి పూట బడి నడుస్తుండగా సోమవారం ఉదయం పాఠశాల నుండి బాలికలు ఆలస్యంగా ఇంటికి రావడంతో తల్లిదండ్రులు పిల్లలను మీకు ఎందుకు లేట్ అయింది అని ఆరా తీయగా పాఠశాలలో జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై యాకన్న తెలిపిన వివరణ ప్రకారం గుండాల ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిలను ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ బాలికల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడిని విచారిస్తున్నామని తెలిపారు.

## డ్రంకెన్ డ్రైవ్ లో ఇరువురు అరెస్ట్, రెండు రోజుల జైలు శిక్ష

వరంగల్, ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి): వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో నిత్యం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే. శ్రీధర్ తెలిపారు. నిందితుల వివరాలు గూగులోతు సోమయ్య, ఎల్గుర్ రంగంపేట్, సంగెం మండలం, వరంగల్ జిల్లా 4వ తేదీన ఉదయం11.50 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి హెడ్ పోస్ట్ ఆఫీస్ దారిలో వెళ్ళుచుండగా డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేయగా మద్యం సేవించినట్లు తెలిసింది. ఓర్సు ఎల్లస్వామి, కాశిబుగ్గ, వరంగల్ 3వ తేదీన మధ్యాహ్నం 12.33 గంటలకు పోచంమైదాన్ నుండి కాశిబుగ్గ సెంటర్ దగ్గర టెస్ట్ చేయగా ఇతను మద్యం సేవించి ఉన్నాడని నిర్ధారించడమైనది. వీరి ఇరువురిని సోమవారం రోజున కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయగా రెండవ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం వారిని మహబూబాబాద్ సబ్ జైలు కు తరలించినట్ల వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే. శ్రీధర్ తెలిపారు.

## విద్యార్థులు నైపుణ్యతను పెంపొందించుకోవాలి!

**– ప్రొఫెసర్ లింబాద్రి!!**



హనుమకొండ, ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి): విద్యార్థులు మారుతున్న సమాజానికి అనుగుణంగా నైపుణ్యతను పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చైర్మన్ ఆచార్య లింబాద్రి అన్నారు. సోమవారం వడ్డేపల్లిలోని మహిళా పింగిలి కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న సాంకేతిక విద్య నైపుణ్యం ప్రపంచ దేశాలను పోటీ తత్వంలో నిలబెడుతుందని ఇందుకు అనుగుణంగా విద్యార్థులు సన్నద్ధం కావాలన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా మన విద్యా వ్యవస్థలో కూడా అనేక సమూల మార్పులు తీసుకురానున్నామని, ఇప్పటికే ఉపాధి కల్పన పెంపొందించే విధంగా కోర్సులను డిజైన్ చేస్తున్నామని, విదేశాలలోని విశ్వవిద్యాలయాల తో ఎం ఓ యు కుదుర్చుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ విశ్వవిద్యాలయాలలో, అనేక ఆధునికమైన ఉపాధి కల్పన కోర్సులను ప్రవేశ పెట్టుటకు నిపుణులైన అధ్యాపకులతో చర్చిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమకు ఏ ఏ రంగాలలో ప్రావీణ్యత ఉందో ఆ రంగాలలో రాణించాలని దానికి తగిన శ్రమను అలవాటు చేసుకోవాలని తెలియజేశారు . పింగిలి కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రజిత వ్రాసిన "మార్కెటింగ్ మేనేజ్మెంట్" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇంటర్,డిగ్రీ, పీజీ కామర్స్ విద్యార్థులందరికీ ఈ పుస్తకం ఉపయోగపడుతుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బత్తిని చంద్రమౌళి మాట్లాడుతూ పింగళి కళాశాల విద్యార్థులు నైపుణ్యతను పెంపొందించుకునే దిశగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వివిధ కార్యక్రమాలలో పాల్గొని అనేక బహుమతులు గెలుచుకున్నట్లు ఆయన తెలిపారు. గత సంవత్సర కాలంగా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాల నివేదికను ప్రిన్సిపల్ ఈ సందర్భంగా ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమానికి అతిథిగా శ్రీధర్ అవుట్ రీచ్ ఆఫీసర్ హన్మకొండ జిల్లా సెంట్రల్ గవర్నమెంట్ మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న స్థాయికి చేరుకోవాలంటే ,ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని జీవితంలో సింప్లి సిటీని అలవర్చుకొని క్రమశిక్షణగా ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేగజైన్ ని ముఖ్యఅతిథి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. అంతేకాకుండా ఇందులో విద్యార్థినిల మొదటి నుండి 5వ సెమిస్టర్ వరకు మెరిట్ విద్యార్థులను సర్టిఫికెట్ తో మరియు సోషల్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్ మరియు కామర్స్ విభాగాల నుండి అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. తరువాత విద్యార్థినిలు కల్చరల్ ఈవెంట్స్ లలో భాగంగా గ్రూప్ డాన్స్, గ్రూప్ సాంగ్స్ మరియు వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ బి రామకృష్ణ, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ జి రేణుక, శ్రీమతి బి శిరీష, ఎన్ఎస్ఎస్ పిఓస్, ఎన్సిసి ఫిజికల్ డైరెక్టర్ లైబ్రేరియన్ ,ఇతర అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

**– జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**



గద్వాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవరం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా ఇసుక నిర్వహణ, టాస్క్ ఫోర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ , జిల్లా ఎస్పీ రితి రాజ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ, జిల్లాలో ఉన్న ఇసుక రీచ్లకు సంబంధించిన సమస్యల గురించి చర్చించారు. పోలీస్, రెవెన్యు , మైనింగ్ అధికారులు సమన్వయము చేసుకొని ఇసుక సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణా కు కమిటీ ఏర్పాటు చేయాలని, మండలాల వారిగా సి.సి కెమెరాల వివరాలను అడిగి తెల్సుకున్నారు. సి.సి కెమోరాల నిఘాతో వాహనాల తణిఖీ జరగాలని జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై కూడా నిఘా పెంచాలన్నారు. ఆయా మండలాల పరిధిలో ఎక్కడ ఇసుక అక్రమ రవాణా జరిగినా తహసిల్దారులు, ఎస్. ఐ లు వెంటనే స్పందించి అరికట్టాలని సూచించారు. మండలాల తహసిల్దార్ లతో ఇసుక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు పోలీస్, రెవెన్యు ఇసుక వాహనాలను తనిఖీ చేసి అక్రమంగా తరలించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. తహసిల్దార్ పరిధిలో పట్టుకున్న వాహనాలకు తప్పని సరిగా జరిమానా విధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రామచందర్, అడిషనల్ ఎస్పీ శేఖర్, డి.ఎస్.పిసత్యనారాయణ, మైనింగ్ ఎ.డి. బి.వి రమణ , డి.జి.డబ్లు.ఓ మోహన్, డి.ఐ.ఓ ఇరిగేషన్ శ్రీనివాస్, డి.ఐ.ఓ గద్వాల్ వెంకటేశ్వర్ రావు , తహసిల్దార్ మంజుల, హరిక్రిష్ణ , సి.ఐ లు, ఎస్.ఐ. లు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు.

**– వైసీపీ నుంచి 50 కుటుంబాలు చేరిక**
**– మీ కష్టసుఖాలలో అండగా ఉంటా .**
**– టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**



తిరుపతి జిల్లా,చంద్రగిరి, ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి): మండలం, గంగుడుపల్లి పంచాయితీ, శ్రీనివాసమంగాపురం నుంచి 50 వైసీపీ కుటుంబాలు పార్టీని వీడారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే మాయలో పడి పులివర్తి నానిని గత ఎన్నికల్లో గెలిపించుకోలేకపోవడం మన దురదృష్టమని పార్టీలో చేరిన వారన్నారు. మమ్మల్ని గత ఐదేళ్లుగా అవమానిస్తున్నారని మన భవిష్యత్తు మన ముందే ఉందని పులివర్తి నానిని చూపిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. అతి పెద్ద నియోజకవర్గం చంద్రగిరిలో ఫోన్ చేస్తే రూపాయి లంచం లేకుండా పనులు జరిగే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఐక్యమత్యంతో పులివర్తి నానిని గెలిపించుకుంటేనే చంద్రగిరి దశ దిశ మారుతుందని స్పష్టం చేశారు. మరో ఆలోచన లేకుండా సైకిల్ గుర్తుకు ఓటు వేయడమే కాకుండా ప్రజలను చైతన్య పరిచి వారి చేత ఓట్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. నాపై నమ్మకంతో, నా సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్న వారి కష్టసుఖాల్లో అండగా ఉంటానని పులివర్తి నాని భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యువ నేత వైయస్ రెడ్డి



వెల్దండ ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను సోమవారం మండల కేంద్రానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నేత శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని కోరారు

## తాము నేర్చుకుంటూ వయోజనులకు చదువు నేర్పడం అభినందనీయం

**– జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి**

బెల్లంపల్లి, ఏప్రిల్8 (వుదయం ప్రతినిధి): వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుశిక్షణ కేంద్రంలో తాము నేర్చుకుంటూ నిరక్షరాస్యులకు చదువు నేర్పించడం అభినందనీయమని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి అన్నారు. సోమవారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో సఖి, లయన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న అక్షరాస్యత, కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ కుట్టుశిక్షణ కేంద్రంలో తాము కుట్టు శిక్షణ పొందుతూ నిరక్షరాస్యులు అయిన వయోజనులకు చదువు నేర్పించడం చాలా సంతోషంగా ఉందని, చదువు నేర్పుతూ స్వయం ఉపాధి పొందేందుకు దోహదపడుతుందని అన్నారు. గ్రామాల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచడంతో పాటు తాము నేర్చుకున్న కుట్టుశిక్షణ నైపుణ్యంతో స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. కుట్టుశిక్షణలో నైపుణ్యం పొందితే ప్రభుత్వ పరంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారు చేసే పని లభిస్తుందని, కుట్టుశిక్షణ పట్టుదలతో నేర్చుకొని నైపుణ్యం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సఖి లయన్స్ క్లబ్ అధ్యక్షులు బండ శాంకరి, కార్యక్రమ సహాయకులు, ఉపాధ్యాయురాలు శారద, డి.ఆర్.పి. లు కొండు జనార్ధన్, కె. అశోక్ రావు, శిక్షకురాలు లిఖిత తదితరులు పాల్గొన్నారు

## 18వ డివిజన్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ కుర్ర, శాలిని శ్రీకాంత్ గౌడ్



మేడిపల్లి వుదయం ప్రతినిధి ఏప్రిల్ 08: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు, ముఖ్యంగా 18వ డివిజన్ ప్రజలకు సోమవారం కార్పొరేటర్ కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగు నూతన సవంత్సరాది ఉగాది పండుగను డివిజన్ ప్రజలు ఘనంగా జరుపుకోవాలని,డివిజన్ ప్రజలు ఎల్లపుడు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం



ముధోల్:08ఏప్రిల్(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సంబంధించి అమ్మా ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో రాములు నాయక్, మండల విద్యాధికారి మైసాజీ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయులు, మహిళల సంఘాల అధ్యక్షులకు సమావేశాన్ని ఏర్పాటు చేసి పాఠశాలలోని మరమ్మతు పనులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల తరగతి గదుల్లో కిటికీలు, కరెంటు, తాగునీటి వంటి పలు అంశాలకు సంబంధించి కమిటీ ఆధ్వర్యంలో రూ.25వేల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉందన్నారు.25వేల బడ్జెట్ దాటితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వెల్లడించారు. ప్రస్తుతం పాఠశాలల్లో నెలకొన్న అత్యవసర సౌకర్యాలను గుర్తించి జాబితా సిబ్బంది చేయాలని సూచించారు. జాబితా మేరకు ఖాతాల్లో నిధులు జమ కాగానే పనులు చేపట్టుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, మహిళ సంఘాల అధ్యక్షులు, తదితరులున్నారు.

## జిల్లా ప్రజలకు క్రోధి నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలిపిన

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 8: వుదయం జిల్లా ప్రతినిధి: ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గారు శ్రీ క్రోధి నామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ నాడు పులుపు, తీపి, చేదు, వగరు, కారం, ఉప్పు షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అని, జీవితంలో వచ్చే కష్ట సుఖాలను షడ్రుచులు పచ్చడి తీసుకొని అందరూ మధురాను భూతిని అనుభవించాలని ఆత్మీయ అనుబంధం గుర్తు చేసే పండుగ ఉగాది అన్నారు. రాబోతున్న కొత్త సంవత్సరంలో మధురమైన క్షణాలను అందించాలని మనసారా కోరుకుంటూ అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి హామీ పథకం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ పంపిణి



తిరుమలగిరి సాగర్ ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి ) తిరుమలగిరి సాగర్ మండలంలోని చింతలపాలెం గ్రామంలో 6 కిలో మీటర్ల దూరంలో ఉన్న పెద్ద చెరువు దగ్గర మహాత్మా గాంధీ జాతియ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు పల్లె దావఖాన నుంచి %ూ=ూ% ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమం లో డాక్టర్ స్టెఫీ, ఏఎన్ఎం ప్రమీల ,ఆశా వర్కర్లు, గ్రామ ఫీల్డ్ ఆఫీసర్, గ్రామ పెద్దలు, ఉపాధిహామీ సీనియర్ మెట్లు,101ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ రక్తదాతగా డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి కి ఉగాది పురస్కారం



మెదక్, ( 2024 ఏప్రిల్ 08 వుదయం ప్రతినిధి ) : మూడు దశాబ్దాలుగా మెదక్ ఉమ్మడి జిల్లాలలో రక్త అవయవ దానాలపై విస్తృత ప్రచారం గావిస్తూ, 52 మార్లు స్వయంగా రక్తదానం చేసి లయన్స్ క్లబ్బుల ద్వారా రెడ్ క్రాస్ మెదక్ శాఖ ద్వారా జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ ఇప్పటివరకు 4,127 యూనిట్లను సేకరించినందులకు గాను రెడ్డి గర్జన జాతీయ మాసపత్రిక, సామాజిక సమస్త ఎడిటర్ గుర్రం పాపిరెడ్డి, అవార్డుల కమిటీ మెంబర్ల ద్వారా రామాయంపేట కు చెందిన రాజశేఖర్ రెడ్డి కి కోది నామ సంవత్సర ఉగాది పురస్కారానికి ఎంపిక చేసి ఆదివారం సాయంత్రం సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం తెలంగాణ స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ హైదరాబాదులో ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం లో ఉత్తమ రక్తదాతగా, రక్తదాన శిబిరంల నిర్వహణకు గాను ఎంపిక చేసి రెడ్డి గర్జన జాతీయ మాసపత్రిక ఎడిటర్ గుర్రం పాపిరెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 14 రంగాలలో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులను ప్రధానం చేశారు. సామాజిక సేవ, వైద్య, కళలు, విద్యారంగం, ఆరోగ్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగంలో సామాజిక సేవలు అందిస్తున్న ప్రముఖులను సన్మానించడం జరిగింది. కమిటీ సభ్యులు మెదక్ జిల్లా నుండి రాజశేఖర్ రెడ్డి గత మూడు దశాబ్దాలుగా లయన్స్ క్లబ్ ద్వారా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరములు, ఆరోగ్య శిబిరంలు, విద్యార్థులకు ప్రోత్సాఖాలు, వృద్ధులకు చేయూత వంటి వివిధ సేవా కార్యక్రమాల సేవలను గుర్తించి సామాజిక సేవా రంగంలో ఈ అవార్డును ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, రాజకీయ రంగంలో ప్రముఖులు, రెడ్డి సంఘాల నాయకులు మల్రెడ్డి రంగారెడ్డి, రాంరెడ్డి పాల్గొని కళాకారులను సన్మానించడం జరిగింది. ఉత్తమ సామాజిక సేవకుడిగా, రక్తదాతగా అవార్డును అందుకున్న లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డిని పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి, కోమటి రెడ్డి బుచ్చి రెడ్డి, రజని రెడ్డి, పలువురు విద్యావంతులు, సామాజిక సేవకులు అభినందించారు

# పొగాకు ఉత్పత్తులు,ప్రకటనల నియంత్రణ చట్టం, 2003 ను అమలుచేయండి

**- గవర్నర్ రాధాకృష్ణన్ ను కోరిన కౌన్సిల్ ఫర్ పబ్లిక్ హెల్త్ సంస్థ**



తెలంగాణ, ఆగష్టు 8:, – తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌తో కౌన్సిల్ ఫర్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ సురేష్ కుమార్ చెరాకుల సమావేశమైనారు. కౌన్సిల్ ఫర్ పబ్లిక్ హెల్త్ సంస్థ యొక్క లక్ష్యాలను వివరించారు. పొగాకు రహిత విద్యా సంస్థల (%ుశీఖీజు×%) మార్గదర్శకాలను అత్యవసరంగా అమలు చేయడం మరియు పొగాకు ఉత్పత్తులు మరియు ప్రకటనల నియంత్రణ (%జూూూ% చట్టం, 2003) అమలు కోసం ఆయన గవర్నర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా గవర్నర్ రాధాకృష్ణన్, ప్రజారోగ్యం కోసం తన అచంచలమైన అంకితభావంతో, పని చేస్తున్న సంస్థకు ప్రశంసలను అందజేయడమే కాకుండా తన హృదయపూర్వక మద్దతును ప్రకటించారు. విద్యా అమరికలలో శ్రేయస్సు మరియు చైతన్యానికి ప్రాధాన్యతనిచ్చే సంస్కృతిని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను గూర్చి గవర్నర్ నొక్కి చెప్పారు. డాక్టర్ సర్వప్రియ పాండే మరియు డాక్టర్ దుర్గా ప్రసాద్ ముద్రకోల యువత తమ ఆరోగ్యానికి సంబంధించి అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకునేలా నిర్ణయాత్మక చర్య తీసుకోవాలని కోరారు. ఈ కీలక సమావేశం ప్రజారోగ్యం మరియు మన యువత శ్రేయస్సు పట్ల సమిష్టి నిబద్ధతను స్పష్టం చేసింది.

# క్రోధీ నామ ఉగాది పండుగ...



జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) ఉగాది అంటేనే తెలుగు ప్రజల ప్రత్యేక పండుగ ఈ పండుగ నుంచే తెలుగు కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది ఈ ఉగాది పండుగను తెలుగు రాష్ట్రాల్లో ప్రతి సంవత్సరం మార్చి చివరి వారంలో లేదా ఏప్రిల్ మొదటి వారంలో వచ్చే చైత్ర శుద్ధ పాడ్యమి రోజున జరుపుకుంటారు ఈ ఏడాది ఎప్రిల్ 9 2024 మంగళవారం రేవతి ఉపరి అశ్వని నక్షత్రంలో శ్రీ క్రోధీ నామ సంవత్సరం ప్రారంభమవుతున్నది ఉగాది పండుగ పురాణాల ప్రకారం బ్రహ్మదేవుడు అనంతమైన విశ్వాన్ని ఉగాది రోజునే సృష్టించినట్లుగా ఈ రోజునే భూలోకం ప్రారంభించినట్లు పురాణాలు చెబుతున్నాయి ఈ పండుగను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలతో పాటు కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు కేరళ ఇతర రాష్ట్రాల్లో జరుపుకుంటారు

### క్రోధి నామ సంవత్సర విశిష్టత.....

క్రోధీ నామ సంవత్సరంలో ప్రజలు కోపంతో ఉంటారని శాస్త్రాలు చెబుతున్నాయి యుద్ధాలు జరిగే అవకాశం ఉంటుందని రాష్ట్రాల మధ్య సఖ్యత తక్కువగా ఉంటుందని పంచాంగ పండితులు సూచిస్తున్నారు ఆవేశంతో వ్యవహరించే ముందు కొంత ఆలోచన చేయడం మంచిదని కూడా చెబుతున్నారు ఉగాది రోజున సంతోషంగా ఉంటే ఈ ఏడాది మొత్తం సంతోషంగా ఉంటుందని పండితులు అంటున్నారు జగిత్యాల జిల్లాలో వారం రోజులుగా వస్త్ర దుకాణాల వద్ద పంచాంగాలు అమ్మే వస్తువుల దుకాణాల వద్ద కొనుగోలు దారులతో సందడిగా ఉంటున్నది మంగళవారం జరుపుకుంటున్న ఉగాది పండుగ రోజున స్థానిక సంస్థల కార్యాలయాల్లో పార్టీ ఆఫిసుల కార్యాలయాల్లో పంచాంగ శ్రవణం కోసం పండితులను ఆహ్వానిస్తున్నారు జిల్లా కేంద్రంలో వేణుగోపాల స్వామి ఆయ్యవారికి అత్యుత్తమ పంచాంగ శ్రవణ కర్తగా పేరుంది ఈ ఉగాది పండుగ రోజున హిందువులందరూ ఎంతో రుచికరమైన పిండి వంటలతో పాటు బూరెలు ఉగాది పచ్చడిని సేవిస్తారు ఈ ఉగాది పచ్చడి జీవితంలో కలిగే అన్ని అనుభవాలను సూచిస్తుంది పండుగ రోజున గడప గడపకు మామిడి తోరణాలు అలంకరిస్తారు

### ఉగాది పండుగ విశిష్టత...

**హరి ఆశోక్ కుమార్ న్యాయవాది జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షులు**

ఉగాది పండుగ సందర్భంగా పచ్చడి బూరెలు పంపిణీ చేస్తారు ఉగాది పచ్చడి జీవితంలో కలిగే అన్ని అనుభవాలను సూచిస్తుంది అలాగే తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ పెన్షనర్స్ సంఘాల ఆధ్వర్యంలోఉగాది పండుగ సందర్భంగా సంబరాలు నిర్వహించి విశిష్ట సేవలు అందించిన వారిని సన్మానిస్తాం

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి...

జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కోడిమ్యాల మండల కేంద్రంలో జిల్లా పోలీస్ కేంద్ర బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ వంటి కవాతును అడిషనల్ భీమ్ రావు జెండా ఊపి ప్రారంబించారు ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లెన్స్ ప్రకారం పోలీస్ అధికారులు సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారని తెలియజేశారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలకు భరోసా కల్పించడంలో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు అక్రమ మద్యం నగదు రవాణాకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు ఈ ఫ్లాగ్ మార్చ్ లో డిఎస్పీ రఘు చందర్ సిఐఎస్ఎఫ్ అధికారులు సిఐ రవి ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది సిఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు



## నీటిని పొదుపుగా వాడుకోవాలి...

జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) తేదీ 8 4 2024 సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి వేసవికాలంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడుతున్నందున ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు నిమిత్తం ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొనుచు గృహములు లేదా గృహేతరములు యందు పైప్ లైన్ లీకేజీలు ఉన్న వాటిని అరికట్టే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంటిని సర్వే చేయుటకు వార్డు అధికారులను ఆదేశించినైనది పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పిస్తూ డెంగ్యూ మలేరియా జ్వరాలు ప్రబలకుండా ఇంటి యజమానులు ఇంటి పరిసరాల పరిశుభ్రత పాటించుటకు సూచనలు జారీ చేశారు పట్టణ పరిధిలోని 250 గజాల పైబడిన ఖాళీ స్థలములలో గృహ నిర్మాణములు చేయుచున్నవారు తప్పనిసరి ఇంకుడు గుంతలను నిర్మించుటకు సూచిస్తూ అట్టి ఇంకుడు గుంతలు నిర్మించుకొని జియో ట్యాప్ చేసుకొని పింబాటనే కొత్త ఇంటి నెంబర్ మంజూరు చేయబడునని తెలియజేయునది ఇట్టి సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బి నరేష్ మున్సిపల్ కమిషనర్ పి అనిల్ బాబు డివై ఈ ఆర్ యాదగిరి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు

## దొంతపూర్ ప్రాధమిక పాఠశాలలో

**- 5 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు**





ధర్మపురి ఏప్రిల్ 08(వుదయం విలేకరి): మండలంలోని దొంతపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా మండల విద్యాధి కారి బత్తుల భూమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లా డుతూ మండలంలో అత్యధిక విద్యార్థులు ఉన్న దానిలో ప్రాథమిక పాఠశాల దొంతపూర్ మొదటి స్థానంలో ఉందని అలాగే పాఠశాల లోని విద్యార్థులు ఎంత స్థాయికి వెళ్లిన తమ గురువుల్ని గుర్తుపెట్టుకుని, గురువులను తల ఎత్తుకునే విధంగా విద్యార్థులు అన్ని స్థాయిలో ప్రథమ స్థానం లో ఉండాలని తెలిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు భట్టూరి రాజేశం మాట్లాడుతూ పిల్లలకు మంచి పునాది ఇవ్వడంలో కృషి చేశామని వారు గొప్ప స్థాయికి ఎదిగి తమ పేరుని నిలబెట్టాలని వారి ఆశాభావం వ్యక్తపరిచారు . అనంతరం విద్యార్థుల నృత్యా లతో, గీతాలలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం గజెల్లి సునీత,బండారి సతీశ్,చుంచుకాల సింధుజ, దుబ్బాసి అనిత సి ఆర్ పి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి ఊరుకొండ ఎస్సై వీరబాబు

**- ఇఫ్తార్ లో ఉరుకొండ ఎస్ఐ వీరబాబు తమ సొంత ఖర్చులతో**

**- ఉపవాస దీక్ష ఉన్న ముస్లిం సోదరులకు పండ్ల పంపిణీ**





ఊరుకొండ న్యూస్ ఏప్రిల్ 8 వుదయం ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేటలోని మసీద్ లో కోరుకొండ ఎస్సై వీరబాబు ఇఫ్తార్ లో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో తమ వంతు సహాయంగా ఇఫ్తార్ లో పండ్లు పంపిణీ చేయడం జరిగిందని హిందూ ముస్లింల మధ్య సోదర భావాన్ని పెంపొందిస్తాయని 30 రోజుల పాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ లో పండ్లతో ఉపవాస దీక్ష విరమించుకుంటారని. ఈ పండుగలు ఎంతో పవిత్రంగా ఉంటారని ఈ పండుగ హిందూ ముస్లిం సోదరుల మధ్య స్నేహభావం పెంపొందిస్తుందని త్వరలో రాబోయే రంజాన్ పండగనాడు ముస్లిం సోదరులందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అడ్వాన్స్ గా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ బారి. రషీద్. సాజిద్. మైనుద్దీన్. మసూద్. జాంగిర్. హజర్. బాసిద్.రసూల్. మహమూద్. చాంద్ పాషా ఊరుకొండ పేట ముస్లిం యువకులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా

## డబ్బుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాను



నేషనల్ క్రష్మిక మందన తాజాగా ఓ ఇంటర్వ్యూ లో పాల్గొంది. అందులో భాగంగా తన చిన్న వయస్సులో ఎదుర్కొన్న సమస్యల గురించి అనేక విషయాలను చెప్పుకొచ్చింది.తాజాగా రష్మిక మాట్లాడుతూ ... నేను చిన్న వయస్సులో ఉన్నప్పుడు మా కుటుంబం అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంది నేను చిన్న తనంలో ఉన్నప్పుడు కనీసం మాకు సొంత ఇల్లు కూడా లేదు. అదే ఇంట్లో ఉండే వాళ్లం. మేము దాదాపుగా రెండు నెలలకు ఒక సారి ఇల్లు మారే వాళ్ళం. కొన్ని సందర్భాలలో ఇంటి రెంట్ కూడా కట్టలేక పోయిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి.అలా కొంత కాలం కనుక ఇంటి రెంట్ కట్టకపోతే వారు మమ్మల్ని బయటికి కూడా గెంటేసేవారు. అలా ఒక సందర్భంలో మేము అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్న కారణంగా కొంత కాలం ఇంటి రెంట్ చెల్లించలేదు. దానితో ఆ ఇంటి ఓనర్ మమల్ని బయటికి గెంటేశాడు. అలా నేను చిన్న వయస్సులో ఉన్నప్పుడు మా కుటుంబం అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంది. అందుకే నేను ఇప్పుడు డబ్బుకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తాను అని ఈ బ్యూటీ చెప్పుకొచ్చింది. ఇకపోతే ప్రస్తుతం ఈ నటి తెలుగు సినీ పరిశ్రమలో టాప్ హీరోయిన్ లలో ఒకరిగా కెరియర్ ను కొనసాగించడం మాత్రమే కాకుండా వరుసగా తమిళ , హిందీ సినిమాలలో కూడా అవకాశాలను దక్కించుకుంటుంది. ప్రస్తుతం ఈమె చేతిలో అనేక క్రేజీ సినిమాలు ఉన్నాయి. ఈమె "పుష్ప పార్ట్ 1" మూవీ తో ఇండియా వ్యాప్తంగా ఫుల్ క్రేజ్ ను సంపాదించుకుంది. ప్రస్తుతం ఈ మూవీ కి కొనసాగింపుగా రూపొందుతున్న "పుష్ప పార్ట్ 2" లో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ ని ఆగస్టు 15 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.



## ఊరమాస్‌గా 'పుష్ప 2' టీజర్

### అమ్మవారి గెటప్‌లో అల్లు అర్జున్ ఊచకోత

నేడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు. ఈ సందర్భంగా సినీ ప్రముఖులతో పాటు పలువురు సెలబ్రిటీలు బన్నికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే అల్లు అర్జున్ నటిస్తున్న పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్ ఈ సినిమాకు లెక్కల మాస్టార్ సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నామరోసారి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ సినిమా నుంచి నేడు బన్ని బర్త్ డే కానుకగా టీజర్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఇక ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన సమయం రానే వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. గంగమ్మ తల్లి జాతరలో అమ్మవారి గెటప్ లో అల్లు అర్జున్ ఫైట్ సీన్‌తో ఫుల్ యాక్షన్ ప్యాక్ట్‌డ్‌గా సాగింది ఈ టీజర్. ఇక నెట్టింట రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతున్నా టీజర్‌ను మీరు చూసేయండి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ తెరకెక్కిస్తున్న సీక్వెల్ ప్రాజెక్టులో కన్నడ భామ రష్మిక మందన్నామరోసారి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. శ్రీవల్లిగా డీగ్లామరైజ్‌డ్ రోల్‌లో కనిపించనుంది . పార్టు 2లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## 'డియర్‌ఎక్స్' అంటూ వస్తున్న నిత్యా మీనన్




మలయాళ బ్యూటీ నిత్యామీనన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తొలి సినిమా 'అలా మొదలైంది' తోనే తిరుగులేని పాపులారిటీ తెచ్చుకున్న ఈ భామ ఆ తర్వాత 'ఇష్క్', 'గుండెజారి గల్లంతయ్యిందే', 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్లతో అనతికాలంలోనే అగ్ర కథానాయికగా పేరు సంపాదించుకుంది. రీసెంట్‌గా 'భీమ్లానాయక్', 'తిరు' సినిమాలతో మళ్లీ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చేసింది. అయితే నేడు నిత్యామీనన్ పుట్టినరోజు. ఈ సందర్భంగా నిత్యాకు సోషల్ మీడియా వేదికగా ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. ఇదిలావుంటే నిత్యా పుట్టినరోజు సందర్భంగా తాను నటిస్తున్న కొత్త ప్రాజెక్ట్ నుంచి మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. నిత్యామీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డియర్‌ఎక్స్ ఈ సినిమా కోలీవుడ్ దర్శకురాలు కామిని దర్శకత్వం వహిస్తుండగా.. బాస్క్ టైమ్ థియేటర్, పోస్టర్ మీడియా నెట్‌వర్క్ బ్యానర్‌లపై %దీ+చీ%, ఆదిత్య అజయ్ సింగ్, రామ్కి సంయక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీ నుంచి నిత్యా పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్‌లో పెళ్లి కూతురు గెటప్‌లో నిత్యా కనిపిస్తూ ఒకవైపు డ్రింక్.. మరోవైపు ఫోన్ పట్టుకుని ఉంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రానున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతుంది. వినయ్ రాయ్, నవదీప్, ప్రతీక్ బబ్బర్, దీపక్ పరంబోల్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## మంచు విష్ణు 'కన్నప్ప'లో బాలీవుడ్ నటుడు?



టాలీవుడ్ నటుడు మంచు విష్ణు హీరోగా వస్తున్న తాజా చిత్రం 'కన్నప్ప' మోహన్ బాబు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. రీసెంట్‌గా మహాశివరాత్రి కానుకగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ కూడా వదిలారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో విష్ణు జలపాతం నుంచి ఎంట్రీ ఇస్తూ.. బాణంను ఎక్కుపెట్టినట్లు కనిపిస్తున్నాడు. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్ అవుతుండగా.. తాజాగా మూవీకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో ఇప్పటికే మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా మరో అగ్రహీరో ఈ సినిమాలో నటించబోతున్నాడు. బాలీవుడ్ స్టార్ నటుడు అక్షయ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మేకర్స్ నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవల న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం ఇండియాకు తిరిగొచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఏప్రిల్‌లో మొదలయ్యే తాజా షెడ్యూల్‌లో ప్రభాస్ జాయిన్ కాబోతున్నట్లు తెలిసింది.

## ప్రభాస్‌తో రీమేక్ అన్నారు.. కానీ రిజెక్ట్ చేశా!



డార్లింగ్ ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి' బిజీలో ఉన్నాడు. మే9న రిలీజ్ అనుకున్నారు గానీ వాయిదా పడొచ్చు. మరోవైపు ప్రభాస్ తర్వాత చేయబోయే మూవీస్ విషయంలో డైరెక్టర్స్ ఫుల్ స్పీడులో ఉన్నారు. సందీప్ రెడ్డి వంగా ఇప్పుడు ప్రభాస్ తో చేయబోయే మూవీ గురించి క్రేజీ అప్డేట్ ఇచ్చాడు. 'సలార్'తో సెన్సేషన్ క్రియేట్ చేసిన ప్రభాస్.. సందీప్ రెడ్డి వంగా తీయబోయే 'స్పిరిట్'లో యాంగ్రీ పోలీస్ గా కనిపించబోతున్నాడు. అయితే ఈ మూవీ 'యానిమల్' కంటే తీయాల్సింది కానీ ఆలస్యమైందని డైరెక్టర్ సందీప్ చెప్పుకొచ్చాడు. తొలుత హాలీవుడ్ రీమేక్ ప్లాన్ ఒకటి తన దగ్గరకొచ్చిందని, కానీ 'స్పిరిట్' కథ ప్రభాస్ కి నచ్చడంతో ఈ ప్రాజెక్ట్ ఫైనల్ అయిందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో సందీప్ బయటపెట్టాడు. ప్రభాస్ 'స్పిరిట్' మూవీ షూటింగ్ ఈ ఏడాది డిసెంబరులో మొదలవుతుందని సందీప్ రెడ్డి వంగా చెప్పాడు. అలానే తనకు, ప్రభాస్ కి ఉన్న మార్కెట్ దృష్ట్యా.. అలానే టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేస్తే.. తొలిరోజే ఈ మూవీ సులభంగా రూ.150 కోట్ల మార్క్ అందుకుంటుందని ధీమా వ్యక్తం చేశాడు. అలానే స్టోరీ రైటింగ్ దాదాపు 60 శాతం పూర్తయిందని చెప్పాడు. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఈ మాటలు విని తెగ ఎగ్జైట్ అయిపోతున్నారు.

# ఆరు నెలల మారణహోమం.. వేల మరణాలు..




ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ఈరోజుతో ఆరు నెలల కాలం పూర్తైంది. గతేడాది అక్టోబర్ 7వ తేదీన ఒక్కసారిగా ఇజ్రాయెల్‌పైకి వేలాది రాకెట్లు దూసుకొచ్చిన ఘటన ఒక్కసారిగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ దాడికి ఇజ్రాయెల్ ప్రతీ దాడులు చేస్తూ.. హమాస్ నిర్మూలనే లక్ష్యంగా గాజాపై యుద్ధాన్ని కొనసాగిస్తోంది. ఈ యుద్ధం కారణంగా గాజాలో దాదాపు 33వేల మంది ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంతో పాలస్తీనీయుల వెతలు.. యావత్ ప్రపంచాన్ని ఆందోళనలకు గురి చేస్తున్నాయి. గాజా ప్రజలు ప్రాణాలు అర చేతిలో పట్టుకుని కాలం వెల్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలో నెతన్యాహుకు వ్యతిరేకంగా వేల సంఖ్యలో ఇజ్రాయెల్ ప్రజలు నిరసనలకు పిలుపునిచ్చారు. నెతన్యాహు తీరును తీవ్రంగా ఖండిస్తూ ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఇజ్రాయెల్- హమాస్ యుద్ధానికి నేటితో ఆరు నెలలు పూర్తయింది. 'ఆపరేషన్ అల్-అక్సా స్ట్రామ్' పేరిట గతేడాది అక్టోబర్ 7వ తేదీ తెల్లవారుజామున మెరుపుదాడికి పాల్పడిన హమాస్ మిలిటెంట్లు.. దాదాపు 1200 మందిని బలిగొన్నారు. 250 మందికిపైగా బందీలుగా చేసుకుని, గాజాకు తీసుకెళ్లారు. ఈ పరిణామంతో ఉలిక్కిపడిన ఇజ్రాయెల్.. ప్రతి దాడులను మొదలుపెట్టింది. హమాస్ అంతంతోపాటు బందీల విడుదలే లక్ష్యంగా దాడులను ప్రారంభించింది. ఇజ్రాయెల్ ప్రతి దాడుల కారణంగా ఇప్పటివరకు 109 మంది బందీలు సురక్షితంగా విడుదలయ్యారు. ముగ్గురిని సైన్యం నేరుగా కాపాడింది. 36 మంది వరకు బందీలు చనిపోయి ఉండొచ్చని ఇజ్రాయెల్ భావిస్తోంది. ఆ దేశ వైమానిక దాడుల్లో చాలామంది ప్రాణాలు కోల్పోయారని హమాస్ చెబుతోంది. తమవారిని విడిపించాల్సిందిగా ప్రధాని నెతన్యాహుపై బాధితుల కుటుంబీకులు, పౌరుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు.. దాదాపు 500 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న హమాస్ సొరంగాల్లో చాలావరకు ధ్వంసం చేశామని, 13 వేల మంది ఉగ్రవాదులను హతమార్చామని ఇజ్రాయెల్ చెబుతోంది.

**గాజాలో విపత్కర పరిస్థితులు..**

ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్ దాడుల కారనంగా గాజాలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. సామాన్య పౌరులకు కూడా రక్షణ లేకుండా పోయింది. విపత్కర పరిస్థితుల్లో ఇప్పటివరకు 33 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది. మృతుల్లో 70 శాతం మంది మహిళలు, చిన్నారులేనని పేర్కొంది. ఐరాస వివరాల ప్రకారం.. దాదాపు 17 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. స్థానికంగా 56 శాతానికిపైగా భవనాలు ధ్వంసమయ్యాయి. యుద్ధం కారణంగా ఆహారం, ఇంధనం, ఔషధాలు, మంచినీరు, నిత్యావసర సామగ్రి కొరతతో పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం పరిస్థితులు మరింత దిగజారాయి. ప్రతిఒక్కరూ ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్నారని, ఉత్తర ప్రాంతంలో 2 లక్షల మంది విపత్కర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు ఐరాస ఆహార సంస్థ ఆందోళన వ్యక్తంచేసింది.

**అమెరికా అసంతృప్తి..**

గాజాపై దాడులను ఇజ్రాయెల్ వెంటనే ఆపాలని అనేక దేశాలు కోరుతున్నాయి. గాజాలో కాల్పుల విరమణ పాటించాలని ఐరాస భద్రత మండలి, మానవహక్కుల మండలిలు తీర్మానం రూపంలో గొంతెత్తాయి. నవంబరులో ఓసారి కాల్పుల విరమణ సాధ్యమైనప్పటికీ.. మరోసారి ఈ అంశం చర్చల దశలోనే నిలిచిపోయింది. మరోవైపు, హమాస్‌ను అంతం చేసేవరకు యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని నెతన్యాహు స్పష్టం చేస్తున్నారు. ద్విదేశ పరిష్కారాన్ని వ్యతిరేకిస్తోన్న ఆయన తీరుపై మిత్రదేశం అమెరికా సైతం పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇటీవల కాల్పుల విరమణ విషయంలో జో బైడెన్.. నెతన్యాహును హెచ్చరించారు కూడా. పౌరుల రక్షణ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని వార్నింగ్ ఇచ్చారు.

**నేడు మరో రౌండ్ చర్చలు..**

కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం ఆదివారం జరగనున్న మరో రౌండ్ చర్చలకు హమాస్ బృందం కైరో వెళ్తోంది. గతేడాది అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు.. దక్షిణ ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించి 1200 మందిని హత్య చేసి 250 మందిని బందీలుగా పట్టుకున్న సంగతి తెలిసిందే. ఇందులో 109 మంది విడుదలయ్యారు. మిగిలిన వారిని విడిపించేందుకు చర్చలు జరుగుతున్నాయి. హమాస్ చెరలోనే 36 మంది వరకు బందీలు ప్రాణాలు కోల్పోయారు. ఇక, ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ చెందిన కమాండర్లు, కీలక నేతలు కూడా చనిపోయిన విషయం తెలిసిందే.

# సోరెన్ కేసులో మరో ట్విస్ట్..

# సాక్ష్యాలుగా టీవీ, ఫ్రిడ్జ్

**రాంచీ :** జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ మనీ ల్యాండరింగ్ కేసులో టీవీ, రిఫ్రిజిరేటర్‌లు కీలకం కానున్నట్లు తెలుస్తోంది. రూ.31 కోట్ల కంటే ఎక్కువ విలువైన 8.86 ఎకరాల భూమిని అక్రమంగా సంపాదించారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన వాదనను సమర్థించేందుకు కీలకమైన సాక్ష్యాలలో రిఫ్రిజిరేటర్, స్మార్ట్ టీవీ ఇన్‌వాయిస్‌లను స్వీకరించింది. ఈడీ రాంచీకి చెందిన ఇద్దరు డీలర్ల నుండి ఈ రశీదులను పొందింది. సోరెన్‌తో పాటు మరో నలుగురిపై దాఖలు చేసిన ఛార్జ్ షీట్‌లో వాటిని జత చేసింది.

**సంతోష్ ముండా పేరుమీద**

ఈడీ వర్గాల సమాచారం మేరకు..హేమంత్ సోరెన్ ఈడీ సేకరించిన టీవీ, రిఫ్రిజిరేటర్‌లను తన కుటుంబసభ్యుడు సంతోష్ ముండా పేరుమీద తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు ఈ సంతోష్ ముండానే సోరెన్ కొనుగోలు చేసిన 8.86 ఎకరాల ల్యాండ్ వ్యవహారాలను గత 14 నుంచి 16 ఏళ్ల నుంచి చూసుకుంటున్నట్లు ఈడీ గుర్తించింది.

**సోరెన్‌కు ఈడీ సమన్లు.. రంగంలోకి పహాన్**

మనీ ల్యాండరింగ్ కేసులో అరెస్టైన మాజీ సీఎం హేమంత్ సోరెన్ ఆ 8.86 ఎకరాల ల్యాండ్‌కు తనకు సంబంధం లేదని ఈడీ అధికారులతో వాదించారు. అందుకు కౌంటర్‌గా ఈడీ అధికారులు సంతోష్ ముండా నుంచి స్టేట్మెంట్ తీసుకున్నారు. అంతేకాదు, మనీ ల్యాండరింగ్ కేసులో ఈడీ తొలిసారి గతేడాది ఆగస్టులో హేమంత్ సోరెన్‌కు సమన్లు జారీ చేసింది.



ఆ సమన్లు జారీ చేసిన వెంటనే రాజ్‌కుమార్ పహాన్ అనే వ్యక్తి ఆ 8.86 ఎకరాల భూమి తనతోపాటు మరికొందరి ఆధీనం లో ఉందని, ఇతర యజమానుల పేరిట ఉన్న మ్యుటేషన్ రద్దు చేయాలని రాంచీ డిప్యూటీ కమిషనర్‌కు లేఖ రాశారు. తద్వారా తన ఆస్తిని కాపాడుకోవచ్చని ఆ లేఖలో పేర్కొన్నారు.

**ఖండించిన ఈడీ**

రాజ్‌కుమార్ పహాన్ లేఖను ఈడీ ఖండించింది. సోరెన్ తన ఆస్తుల్ని సంరక్షించుకునేందుకు బినామీల పేరిట రాశారని ఆరోపిస్తోంది. సోరెన్ ఆదేశానుసారం సంతోష్ ముండాకు ఆస్తి సంరక్షకుని బాధ్యతను అప్పగించారని ఈడీ చెబుతోంది. కేసులో మరొక నిందితుడు హిలారియాస్ కచాప్ అక్కడ విద్యుత్ మీటర్‌ను అమర్చారని వెల్లడించింది. ఇక సోరెన్ సంతోష్ ముండా పేరుమీద ఫిబ్రవరి 2017లో రిఫ్రిజిరేటర్ కొనుగోలు చేయగా, నవంబర్ 2022లో అతని కుమార్తె పేరు మీద స్మార్ట్ టీవీని రాంచీలో భూమి ఉన్న చిరునామాలో కొనుగోలు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు.

**ఆధారాల్ని తారుమారు చేసే ప్రయత్నం**

సంతోష్ ముండాతో పాటు, రాజ్‌కుమార్ పహాన్‌లు హేమంత్ సోరెన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారని, తద్వారా ఆస్తి పహాన్ అతని కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉన్నట్లు చూపించి సోరెన్‌ను రక్షించేలా సాక్ష్యాలు తారుమారు చేయడం, అతని ఆస్తులు బయట పడకుండా దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందంటూ ఈడీ చెబుతోంది.

**జ్యుడీషియల్ కస్టడీలో హేమంత్ సోరెన్**

కాగా, సీఎం పదవికి రాజీనామా చేసిన కొద్దిసేపటికే హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం సోరెన్ రాంచీలోని హొత్వార్‌లోని బిర్సా ముండా జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. రాజ్‌కుమార్ పహాన్ లేఖను ఈడీ ఖండించింది. సోరెన్ తన ఆస్తుల్ని సంరక్షించుకునేందుకు బినామీల పేరిట రాశారని ఆరోపిస్తోంది. సోరెన్.. సంతోష్ పేరుమీద ఫిబ్రవరి 2017లో రిఫ్రిజిరేటర్ కొనుగోలు చేశారు. 2022 నవంబర్‌లో ఆయన కుమార్తె పేరు మీద స్మార్ట్ టీవీని రాంచీలో భూమి ఉన్న చిరునామాలో కొనుగోలు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. సంతోష్‌తో పాటు, రాజ్‌కుమార్ సోరెన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారని ఈడీ ఆరోపిస్తోంది. ఇదే కేసులో సోరెన్ ను ఈడీ జనవరి 31న అదుపులోకి తీసుకుంది.

# జమ్మూకశ్మీర్ భారత్‌లో భాగం కాదా?

**నవడా:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను రద్దు చేయడంపై మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తప్పుపట్టారు. బీహార్‌లోని నవడాలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, జమ్మూకశ్మీర్ భారత్‌లో భాగం కాదా అని ప్రశ్నించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన ఒక రాజకీయ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడుతూ, ఇక్కడ ప్రజల వద్ద జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రధాని ప్రస్తావించడంలో ఔచిత్యం ఏమిటని ప్రశ్నించారు. ఆయన తన ప్రసంగంలో 370వ అధికరణను పొరపాటున 371వ అధికరణగా పేర్కొనడం కూడా ఆసక్తికర చర్చకు దారితీసింది. ఖర్గే చేసిన వ్యాఖ్యలను ప్రధాని బీజేపీ ఎన్నికల ప్రచార సభలో తప్పుపట్టారు. "జమ్మూకశ్మీర్ అంశం ప్రస్తావనకు తగదని ఆయన (ఖర్గే) అనుకుంటారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి పదవి అంటే చిన్న పదవేమీ కాదు. రాజస్థాన్ వచ్చి 370వ అధికరణను ప్రస్తావించాల్సిన అవసరం ఏముందని ఆయన అనడం సిగ్గుచేటైన వ్యవహారం. జమ్మూకశ్మీర్ భారత్‌లో భాగం కాదా?" అని మోదీ నిలదీశారు.

**కాంగ్రెస్ జాగ్రత్తగా వినాలి..**

కాంగ్రెస్ పార్టీ జాగ్రత్తగా వినాలని, బీహార్‌కు చెందిన ఎందరో యువకులు, సాహసికులు తమ మాతృభూమి కోసం,



జమ్మూకశ్మీర్‌ను రక్షించేందుకు ప్రాణాలు పోగొట్టుకుని అమరులయ్యారని, రాజస్థాన్‌లోనూ ఎంతోమంతి ఆత్మబలిదానాలు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు కొందరు దేశంలోని ఒక ప్రాంతానికి మరో ప్రాంతానికి సంబంధం ఏమిటని అడుగుతున్నారని, ఇది టుక్డే-టిక్డే గ్యాంగ్ భాషకాకపోతే మరేమిటిని ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తులను క్షమించవచ్చా? అని సభికులను ఉద్దేశించి మోదీ ప్రశ్నించగా, పలువురి "లేదు" అంటూ సమాధానం ఇచ్చారు. నవడాలో బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి సీపీ ఠాకూర్ తనయుడు వివేక్ ఠాకూర్ పోటీ చేస్తున్నారు. ఏప్రిల్ 19న మొదట విడత పోలింగ్‌లో భాగంగా నవడా, గయ, ఔరంగాబాద్, జముయి లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికలు జరుగనున్నాయి.

## లండన్ ఎయిర్‌పోర్టులో ప్రమాదం.. రెండు విమానాల ఢీ..



**లండన్:** అప్పుడప్పుడు అనుకోకుండా జరిగే చిన్న చిన్న పొరపాట్లు పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయి. శనివారం లండన్‌లోని హీత్రూ విమానాశ్రయంలో వర్జిన్ అట్లాంటిక్ బోయింగ్ 787 విమానం.. బ్రిటిష్ ఎయిర్‌వేస్ ఎయిర్‌బస్ %లా%350 విమానాన్ని అనుకోకుండా ఢీ కొట్టిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బ్రిటన్‌లో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాల్లో ఒకటైన హీత్రూలో ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన ఒక వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. అయితే ఈ ప్రమాదంలో ప్రయాణీకులకు ఎలాంటి గాయాలు కాలేదని ఏవియేషన్ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే బృందం అప్రమత్తమైంది. ఘటనా స్థలానికి ఫైర్ ఇంజిన్లు కూడా చేరుకున్నాయి. ఇంజినీరింగ్ బృందాలు విమానాలను పర్యవేక్షిస్తున్నాయి. ప్రస్తుతం ఆ వాటిని సర్వీసు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ప్రభావం కస్టమర్ల మీద పడకుండా ఉండటానికి ప్రత్యామ్నాయ విమానం అందించినట్లు బ్రిటిష్ ఎయిర్‌వేస్ ఒక ప్రకటనలో తెలిపింది.

## 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' తప్పనిసరి



**కోలాయత్:** "ఒకే దేశం-ఒకే ఎన్నిక" పేరుతో లోక్‌సభ నుంచి స్థానిక సంస్థల వరకూ ఎన్నికలన్నీ ఒకేసారి జరిపేందుకు కేంద్రం కొద్దికాలంగా కసరత్తు చేస్తోంది. ఆదివారంనాడు లోక్‌సభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. దేశ వనరులు, సమయం ఆదా కావాలంటే 'ఒకే దేశం ఒకే ఎన్నిక' తప్పనిసరి అని అన్నారు. ఈ ఆలోచనను కాంగ్రెస్ పార్టీ మాత్రమే వ్యతిరేకిస్తోందని తెలిపారు. రాజస్థాన్‌లోని బికనేర్ జిల్లా కోలాయత్‌లో జరిగిన విజయ్ సంకల్ప్ సభలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "ఒకే దేశం, ఒకేసారి ఎన్నికలు" అనివార్యమని, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాయకత్వంలో ఒక కమిటీని కేంద్రం ఏర్పాటు చేసిందని, కమిటీ సైతం తమ నివేదకను రాష్ట్రపతికి సమర్పించిందని తెలిపారు. దేశ ప్రజలంతా దీనిని మద్దతు చెబుతారని తాను నమ్ముతునట్టు చెప్పారు. కేవలం కాంగ్రెస్ పార్టీనే ఈ ఆలోచనను వ్యతిరేకిస్తోందని, ప్రతి విషయాన్ని వ్యతిరేకించడమే ఆ పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు. ఒకే దేశంలో ఒకే ఎన్నికలతో దేశ వనరులు, సమయం కూడా ఆదా అవుతాయని చెప్పారు.

**బీజేపీ వచ్చాకే..**

రాజస్థాన్‌లోని గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై రాజ్‌నాథ్ విమర్శలు గుప్పిస్తూ, వారి హయాంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండేవి కావని, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడిందని చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత భారతదేశ ప్రతిష్ట ప్రపంచదేశాల్లో ఇనుమడించిందని అన్నారు. గతంలో అంతర్జాతీయ వేదికలపై దేశ వాణిని పట్టించుకునే వారే కాదని, ఈరోజు ఎక్కడ మాట్లాడినా భారత్ ఏమి చెబుతోందనని యావత్ ప్రపంచం చెవులు అప్పగించి మరీ ఆసక్తిగా వింటోందని అన్నారు. భారత్‌ను పేద దేశంగా, నిరుద్యోగిత కలిగిన దేశంగా చెప్పుకునే వారని, 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రపంచంలోనే 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం ఎదిగిందని, ప్రస్తుతం 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని తెలిపారు. 2027 నాటికి భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక సంస్థగా ఎదుగుతుందని ఆర్థిక సంస్థల సర్వేలు, సమీక్షలు విస్పష్టంగా చెబుతున్నాయని అన్నారు. రాజస్థాన్‌లో రెండు విడతలుగా ఏప్రిల్ 19, ఏప్రిల్ 26న లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. ఏప్రిల్ 18న 12 లోక్‌సభ స్థానాలకు, 19న తక్కిన 13 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. జూన్ 4న దేశవ్యాప్తంగా 543 లోక్‌సభ స్థానాల ఫలితాలు వెలువడతాయి.

## మా దేశ ఎన్నికల్లో భారత్ వేలుపెట్టింది.. కెనడా ఆరోపణ



కెనడాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారత్, పాక్ జోక్యం చేసుకున్నాయంటూ ఆ దేశ స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఆరోపించింది. చైనా జోక్యంపై నిజానిజాలు నిగ్గుతేల్చేందుకు ఏర్పాటు చేసిన స్వతంత్ర కమిషన్.. భారత్ పేరును కూడా దర్యాప్తులో చేర్చింది. దీంతో ఇండియా, కెనడాల మధ్య ఇప్పటికే దిగజారిన దౌత్య సంబంధాలు మరింత అధ్వానంగా మారనున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కెనడా చేసిన ఆరోపణలు నిరాధారమంటూ భారత విదేశాంగ శాఖ కొట్టిపారేసింది.

**అసలేం జరిగిందంటే..**

కెనడాలో 2021 లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో చైనా జోక్యం చేసుకుందని, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసిందని అక్కడి ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీంతో ప్రధాని జస్టిన్ ట్రూడో ఓ విచారణ కమిషన్ ను ఏర్పాటు చేశారు. కెనెడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ (సీఎస్ఐఎస్) ఆధ్వర్యంలో స్వతంత్ర కమిషన్ ఈ విషయంపై దర్యాప్తు ప్రారంభించింది. కెనడా ఎన్నికల్లో చైనా నిజంగానే జోక్యం చేసుకుందా.. ఏమేరకు ప్రభావం చూపించిందనే విషయంపై గత కొంతకాలంగా దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఈ కమిషన్ తన దర్యాప్తులో భారత్, పాకిస్థాన్ పేర్లను కూడా చేర్చడం వివాదాస్పదంగా మారింది. తమ దేశ ఎన్నికల్లో భారత్ పాక్ లు కూడా వేలు పెట్టాయని ఆరోపించింది. చైనా, రష్యాల పేర్లనూ ప్రస్తావిస్తూ.. ఈ విషయంపైనా దర్యాప్తు జరపనున్నట్లు పేర్కొంది. అయితే, ఈ ఆరోపణలను భారత్ సహా ఆయా దేశాలన్నీ తిప్పికొట్టాయి. నిరాధార ఆరోపణలు చేస్తోందంటూ సీఎస్ఐఎస్ పై మండిపడ్డాయి.

**దౌత్య సంబంధాలపై ప్రభావం..**

గతంలో నిజ్జర్ హత్యకు సంబంధించి భారత్, కెనడాల మధ్య వివాదం నెలకొంది. తమ పౌరుడి హత్యలో భారత్ పాత్ర ఉందంటూ ట్రూడో అప్పట్లో సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై విచారణకు సహకరించాలంటూ భారత్ ను కోరినా స్పందించలేదని, ఆధారాలు సమర్పించినా తమ విజ్ఞప్తిని లెక్కచేయలేదని విమర్శించారు. ఈ ఆరోపణలను కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తోసిపుచ్చారు. కెనడా నుంచి తమకు ఎలాంటి ఆధారాలు కానీ, విజ్ఞప్తులు కానీ అందలేదని తేల్చిచెప్పారు. తగిన ఆధారాలు పంపిస్తే విచారణకు తప్పకుండా సహకరిస్తామని చెప్పారు. ఈ విషయంపై వివాదం ముదిరి ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది.

## బ్యాండ్ ఎయిడ్‌తో క్యాన్సర్.. అధ్యయనంలో షాకింగ్ విషయాలు

శరీరంపై ఏవైనా గాయాలు అయినప్పుడు వెంటనే గుర్తొచ్చేది 'బ్యాండ్ ఎయిడ్'. ఏ చిన్న గాయమైనా వెంటనే దానిని పైన అతికించేస్తారు. అయితే, ఇలా చేయడం ఏమంత మంచిది కాదని, ఇది క్యాన్సర్ కారకమంటూ తాజా అధ్యయనం ఒకటి షాకింగ్ విషయాలు వెల్లడించింది. పీఎఫ్ఏఎస్‌గా పిలిచే పాలీ ఫ్లూరో ఆల్కైల్ సబ్‌స్టాన్సెస్‌ను బ్యాండ్ ఎయిడ్‌లో గుర్తించినట్టు కన్జుమర్ వాచ్‌డాగ్ 'మమవేషన్' పేర్కొంది. వాతావరణంలో కరగని పీఎఫ్ఏఎస్ వంటి రసాయనాలతో ఆరోగ్య సమస్యలు పొంచి ఉన్నట్టు తెలిపింది. ఈ రసాయనాలు కలిగిన బ్యాండేజీలను గాయాలపై అతికించినప్పుడు అవి మెల్లగా శరీరంలో చేరి కరిగిపోకుండా ఏళ్లపాటు అలానే ఉంటాయని తెలిపింది. తద్వారా ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయని వివరించింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.